


Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 260 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ బుధవారం15-10-2025 పేజీలు : 12 వెల : 2/-



## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375


## ఫోన్ ట్యాపింగ్ కేసులో కదలనున్న డొంక



**-ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు**

**-ప్రభాకర్ రావు ఐ క్లౌడ్ పాస్వర్డ్ చెప్పాలని ఆదేశం**

**-నవంబర్ 18కి తదుపరి విచారణ వాయిదా**

న్యూఢిల్లీ తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్ర రాజకీయ దుమారం రేపిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఈ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు అయిన ప్రభాకర్ రావు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు అడిగిన సమాచారం ఇవ్వాల్సిందేనని సుప్రీం కోర్టు మంగళవారం (అక్టోబర్ 14న) ఆదేశించింది. ఈ మేరకు ప్రభాకర్ రావు తన యాపిల్ ఐ క్లౌడ్ పాస్ వర్డ్ రీసెట్ చేయాలని, ఆ సమాచారాన్ని దర్యాప్తు అధికారులకు


మిగతా 2లో


## పల్లె పండగ 2.0తో గ్రామాల రూపురేఖలు మార్చేయాలి



**-డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

అమరావతి ఆంధ్రప్రదేశ్ గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమానికి పటిష్ఠమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తొలి దశలో సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, రెండో దశ కార్యక్రమాలు అంతకుమించి విజయవంతమయ్యేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పల్లె పండగ మొదటి దశ స్ఫూర్తిని కొనసాగిస్తూ, రెండో దశ ప్రణాళికలు రాష్ట్రంలోని పల్లెసీమల రూపురేఖలను సమూలంగా మార్చే విధంగా ఉండాలి" అని దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధే


మిగతా 2లో


## బీసీ రిజర్వేషన్లపై

# స్పెషల్ లీవ్ పిటిషన్

## సుప్రీంను ఆశ్రయించిన తెలంగాణ ప్రభుత్వం


హైదరాబాద్ తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అంశం మళ్లీ సుప్రీంకోర్టుకు చేరింది. రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై రాష్ట్ర హైకోర్టు ఈ నెల 9న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం తెలిసిందే. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ, తెలంగాణ ప్రభుత్వం సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది.

**రాజ్యాంగంలో అలా ఎక్కడా ప్రస్తావన లేదు..**

తెలంగాణ ప్రభుత్వం పిటిషన్లో పేర్కొన్న ప్రకారం, రిజర్వేషన్లను 50 శాతం పరిమితికి లోబడి ఉండాలని రాజ్యాంగంలో ఎలాంటి నిబంధనలు లేవని స్పష్టం చేసింది. 50 శాతం పరిమితి అనేది కేవలం సుప్రీంకోర్టు మార్గదర్శకంగా మాత్రమే పేర్కొన్న విషయాన్ని స్పష్టం చేసింది. అయితే కొన్ని ప్రత్యేక సందర్భాల్లో రిజర్వేషన్లు అంతకుమించి ఇవ్వొచ్చని సుప్రీంకోర్టు 'ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా', 'జనహిత్ అభియాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసుల్లో స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం తమ పిటిషన్లో పేర్కొంది.

**ట్రిపుల్ టెస్ట్ ప్రక్రియను పాటించామన్న తెలంగాణ ప్రభుత్వం..**


తెలంగాణ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అమలు కోసం అవసరమైన ట్రిపుల్ టెస్ట్ ప్రక్రియను కూడా పాటించినట్లు తెలిపింది. గతంలో మహారాష్ట్రలో జరిగిన వికాస్ కిషన్‌రావ్ గవ్లీ కేసులో సుప్రీంకోర్టు ఈ విధానాన్ని స్పష్టంగా వివరించిందని పిటిషన్లో ప్రస్తావించారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే ముందు తెలంగాణ ప్రభుత్వం సమగ్ర, శాస్త్రీయ అధ్యయనం జరిపిందని తెలిపింది. 2024%-%25లో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల ఆధారిత సర్వే ప్రకారం రాష్ట్రంలో 56.33 శాతం బీసీ జనాభా ఉంది. దాని ఆధారంగా రిజర్వేషన్లను 42% గా నిర్ణయించినట్లు వివరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 342-ఎ(3) కింద రాష్ట్రాలకు ఉన్న అధికారాల ప్రకారం కసరత్తు చేసి నిర్ణయం తీసుకున్నాం. ఇలాంటి అధ్యయనాన్ని సుప్రీంకోర్టు 'రాహుల్ రమేశ్ వాఘ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర' కేసులో సమర్థించిందని తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది. సమగ్ర సర్వే ఆధారంగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి సర్వే డేటాను విశ్లేషించామని తెలిపింది. ఆ కమిషన్ చేసిన సిఫార్సుల తరువాతే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల కల్పనకు ఆమోదం




తెలిపినట్లు సుప్రీంకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు -2025ను మార్చి 17, 18 తేదీల్లో శాసనసభ, శాసనమండలిలో ఏకగ్రీవంగా ఆమోదించిన తరువాతే తెలంగాణ గవర్నర్ ఆమోదానికి పంపినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

**హైకోర్టు తీర్పుపై సుప్రీం ఏమంటుందో..**

రిజర్వేషన్లు 50 శాతాం పరిమితి అనేది రాజ్యాంగ ప్రకారం కాదని, కేవలం సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం అని తెలిపింది. పరిస్థితుల ఆధారంగా రిజర్వేషన్ల పరిమితి పెంపునకు అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో సడలింపు ఇవ్వాలి. కనుక దీన్ని ప్రత్యేక కేసుగా భావించాలని, జనహిత్ అభియాన్ కేసు తీర్పులో ఈ అంశాన్ని పేర్కొన్నారు. అది దృష్టిలో ఉంచుకుని జీవో9 జారీ చేసినట్లు సుప్రీంకోర్టుకు తెలంగాణ సర్కార్ తెలిపింది. కనుక హైకోర్టు స్టే ఎత్తివేసి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుకునేలా అనుమతి ఇవ్వాలని పిటిషన్లో కోరింది.




## ఢిల్లీకి వింటర్ ముప్పు

### దేశ రాజధానిలో

### మొదలైన ఆంక్షలు

న్యూఢిల్లీ శీతాకాలం వస్తుందంటే ఢిల్లీవాసులు భయపడిపోయే పరిస్థితి. వాయుకాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకుని, గాలి విషంగా మారిపోతుంది. కాలుష్య నియంత్రణకు ఎన్ని చర్యలు తీసుకున్నా తీవ్రత మాత్రం తగ్గదు. త్వరలోనే శీతాకాలం మొదలు కానుండగా ఢిల్లీలో ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. కాలుష్య నియంత్రణ కమిటీ ఎయిర్‌క్వాలిటీ మేనేజ్‌మెంట్ జీఆర్‌ఏపీ 1 ఆంక్షలను మంగళవారం ప్రకటించింది. ప్రస్తుతం ఢిల్లీలో గాలి నాణ్యత సూచీ 211గా నమోదుకావడంతో ఆంక్షలను అమలు చేయాలని నిర్ణయించారు. జీఆర్‌ఏపీ సబ్-కమిటీ సమీక్ష సమావేశంలో కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు నుంచి వచ్చిన రియల్-టైమ్ డేటా, భారత వాతావరణ విభాగం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటీరియాలజీ (ఐఐటీఎం) అంచనాలను విశ్లేషించారు. 'వాయు నాణ్యత సూచీ (ఏ క్యూఐ) ప్రస్తుతం 'అత్యంత దారుణమైన' స్థాయికి చేరింది. వాతావరణం స్థిరంగా ఉండటంతో రాబోయే రోజుల్లో ఈ స్థాయి కొనసాగుతుందని అంచనాలు సూచిస్తున్నాయి' అని కమిటీ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ సీజన్‌లో ఆంక్షలు అధికారికంగా మొదలవడం ఇదే మొదటి సారి. జీఆర్‌ఏపీ స్టేజ్-1లో (వాయు నాణ్యత సూచీ 201-300 మధ్య) ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లోని ఉత్తర్ ప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, పంజాబ్ జిల్లాల్లో అధికార యంత్రాంగం, కాలుష్య నియంత్రణ బోర్డులు, మున్సిపాల్టీలు


మిగతా 2లో


## ఏపీ-తెలంగాణ మధ్య మళ్లీ పంచాయతీ

**పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రానికి రేవంత్ సర్కార్ లేఖ**

హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య మరోసారి నీళ్ల పంచాయితీ తెరపైకి వచ్చింది. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై ముందు నుంచీ తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం తెలుపుతోంది. ఈ ప్రాజెక్టును కట్టకుండా ఏపీ ప్రభుత్వాన్ని


మిగతా 2లో


## విశాఖలో గూగుల్ డేటా సెంటర్



**- ప్రధాని మోదీ, లోకేశ్‌లకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు**

**-రానున్న ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెట్టనున్న గూగుల్**


**-ప్రతి కుటుంబానికి ఏఐని చేరువ చేయడమే లక్ష్యమన్న ముఖ్యమంత్రి**

**-మోదీ, చంద్రబాబు లాంటి దార్శనిక నేతల వల్లే ప్రాజెక్టు సాకారమైందన్న నిర్మలా**


2లో


## జూబ్లీహిల్స్ ఓటర్ లిస్టులో 20,000 ఫేక్ ఓట్లు

**-కాంగ్రెస్ ఓట్ చోరీ చేసిందని కేటీఆర్ ఆరోపణలు**





2లో


## బీఆర్ఎస్, కాంగ్రెస్ లలో ఎవరిని గెలిపిస్తారు.?

**-కిషన్ రెడ్డి లక్ష్యంగా రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు**




2లో




## తెలంగాణ జిల్లాల్లో కవిత యాత్ర

**-కేసీఆర్ కాకుండా జయశంకర్ ఫోటోతో పోస్టర్లు**

## బీహార్ లో బీజేపీ తొలి జాబితా విడుదల

**-డీసీఎంల సీట్లు ఖరారు**



# ఢిల్లీకి వింటర్ ముప్పు

అమలకు చర్యలు చేపట్టాల్సి ఉంటుంది.నిర్మాణ ప్రాంతాల్లో దుమ్ము నియంత్రణ: నిర్మాణ కార్యకలాపాలపై కఠినమైన నిషేధంబీ దుమ్ము, ధూళి ఎగరకుండా తప్పనిసరిగా నీళ్లను చల్లడం.పారిశ్రామిక, వాహన వ్యర్థాల నియంత్రణ: కాలుష్య కారక పరిశ్రమల తనిఖీలను పెంచడం, ప్రజా రవాణా కోసం సీఎన్జీ వాహనాలను మెరుగుపరచడం.వ్యర్థాల నిర్వహణ: చెత్తను తగులబెట్టే కార్యకలాపాలన్నింటినీ వెంటనే నిలిపివేయడం, బయో-మెడికల్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు కఠినంగా అమలు చేయడం.రహదారులు, విద్యుత్ రంగం: కార్బన ఉద్గారాలను వెలువరించే భారీ వాహనాల తనిఖీలు, ఢిల్లీకి 10 కిలోమీటర్ల లోపల ఉన్న విద్యుత్ ప్లాంట్లు 100 శాతం పైప్‌లైన్ ద్వారా సహజ వాయువుకు మారడం.గాలి నాణ్యత సూచీ అత్యంత ప్రమాదకర స్థాయికి చేరకుండా నిరోధించేలా చర్యలను తీవ్రతరం చేయాలని, కఠినమైన నిఘా నిర్వహించాలని అన్ని ఏజెన్సీలను ఆదేశించింది. ప్రజా రవాణాను ఉపయోగించడం, కాలుష్యం తీవ్రంగా ఉన్న సమయాల్లో బహిరంగ ప్రదేశాల్లో పనులు నిలిపివేయడం, హెల్ప్‌లైన్ (1800-180-1708) ద్వారా ఉల్లంఘనలను నివేదించడం సహా జీఆర్‌ఏపీ తొలిదశను ప్రజలు కచ్చితంగా పాటించాలని స్పష్టం చేసింది. ఈ నిర్ణయాన్ని పర్యావరణ నిపుణులు స్వాగతించారు కానీ, నియంత్రణకు నిర్మాణాత్మక సంస్కరణలు అవసరమని హెచ్చరించారు. 'జీఆర్‌ఏపీ ఒక కట్టుదిట్టమైన చర్యబీ పంట వ్యర్థాల దహనం సహా అంతర్రాష్ట్ర సమన్వయాన్ని నేరుగా ఎదుర్కోకుండా అనివార్యమైన కాలుష్యాన్ని వాయిదా వేస్తున్నాం' అని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అనుమిత రాయ్‌చౌదరి అన్నారు.

# విశాఖలో గూగుల్ డేటా సెంటర్

న్యూఢిల్లీ / అమరావతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక, సాంకేతిక రంగాల అభివృద్ధిలో మరో కీలక మైలురాయి పడనుంది. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ తన డేటా సెంటర్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి రావడం పట్ల సీఎం చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ హర్షం వ్యక్తం చేశారు. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమష్టి కృషికి నిదర్శనమని వారు అభివర్ణించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రానున్న ఐదేళ్లలో రాష్ట్రంలో గూగుల్ సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం సంతోషకరమని తెలిపారు. ఈ భారీ ప్రాజెక్టును విశాఖకు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కృషిని కూడా ఆయన అభినందించారు. తాను ఎప్పటినుంచో టెక్నాలజీతో అనుసంధానమై ఉన్నానని, హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణం నుంచి ఐటీ రంగాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్నానని గుర్తుచేశారు. "ప్రతి కుటుంబానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ని చేరువ చేయడంతో పాటు, 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్' విధానం ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడమే మా లక్ష్యం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ విశాఖలో గూగుల్ డేటా సెంటర్‌తో పాటు సీ కేబుల్ ల్యాండింగ్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తుండటం ఒక గొప్ప పరిణామమని అన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు వంటి దార్శనికత ఉన్న నేతల వల్లే ఇలాంటి ప్రాజెక్టులు సాధ్యమవుతాయని ఆమె ప్రశంసించారు. "కేంద్రంలో, ఏపీలో ప్రగతిశీల విధానాలు, నిర్ణయాల్లో వేగం ఉండటం వల్లే ఇది సాధ్యమైంది. ఇప్పటికే ఏపీలో అనేక సేవలు డిజిటల్ రూపంలో ప్రజలకు అందుతున్నాయి, కాబట్టి ఈ డేటా సెంటర్‌కు ఏపీ సరైన ప్రదేశం" అని ఆమె అభిప్రాయపడ్డారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడానికి రాష్ట్రాల మధ్య ఇలాంటి ఆరోగ్యకరమైన పోటీ ఎంతో అవసరమని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కదలనున్న డొంక

ఇవ్వాలని జస్టిస్ నాగరత్న, జస్టిస్ ఆర్ మహదేవన్ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో ఆ సమాచారాన్ని తీసుకోవాలని సిట్‌కు సుప్రీం సూచించింది. అయితే క్లౌడ్‌లోని సమాచారం డిలీట్ చేయడానికి ప్రయత్నించినట్లు తేలితే.. తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ఈ కేసు తదుపరి విచారణను సుప్రీం కోర్టు నవంబర్ 18కి వాయిదా వేసింది. ప్రభాకర్ రావు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు విచారణ జరిపింది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కూడా మధ్యంతర అప్లికేషన్ దాఖలు చేసింది. ప్రభాకర్ రావుకు అరెస్ట్ నుంచి ఇచ్చిన మధ్యంతర రక్షణను రద్దు చేయాలని కోరింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.

**ఆ విషయాలు తెలిస్తే కోర్టు షాక్ అవుద్ది..**

వాదనల సందర్భంగా దర్యాప్తునకు ప్రభాకర్ రావు సహకరించడం లేదని కోర్టుకు నివేదించారు మెహతా. ప్రభాకర్ రావు గురించి కొన్ని విషయాలు చెబితే కోర్టు కుడా షాక్‌కు గురవుతుందని తెలిపారు. ఈ మేరకు వివరాలు కోర్టుకు సమర్పించారు. ఈ క్రమంలోనే ప్రభాకర్ రావు తన ఐ క్లౌడ్‌లోని ఉన్న సమాచారాన్ని డిలీట్ చేశారని కోర్టు ప్రొటెక్టివ్ ఆర్డర్ ఉన్నా ఇలా చేశాడని సొలిసిటర్ జనరల్ ఆరోపించారు. అయితే సిట్ విచారణలో గతంలో ప్రభాకర్‌రావు సంచలన విషయాలు అంగీకరించిన విషయం తెలిసిందే.

**ప్రభాకర్ రావు పాస్‌వర్డ్ మరిచిపోయారు..**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిదింతుడిగా ఉన్న ప్రభాకర్ రావు తరపున సీనియర్ అడ్వొకేట్ దామ శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు కొట్టిపారేశారు. ప్రభాకర్ రావు దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తున్నారని తెలిపారు. ఆయన్ను 11 సార్లు విచారణకు పిలిచారని, 18 గంటలు విచారించారని తెలిపారు. అదంతా వీడియో రికార్డింగ్ అయిందని పేర్కొన్నారు. ఆ వీడియో చూస్తే ఆయన దర్యాప్తునకు సహకరించారో లేదో తేలిపోతుందని వాదించారు. ఇక, తన పాత ఐ క్లౌడ్ అకౌంట్ పాస్‌వర్డ్‌ను ప్రభాకర్ రావు మరిచిపోయారని కోర్టుకు తెలిపారు శేషాద్రి నాయుడు. అయితే ప్రభాకర్ రావు పాస్‌వర్డ్ చెప్పిన తర్వాత.. ఐ క్లౌడ్ సమాచారాన్ని పోలీసులు తెలుసుకుంటే ఈ కేసులో డొంక కదిలే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా 2023 ఎన్నికల సమయంలో ఒక్క రోజే 600 మంది ఫోన్లు ట్యాప్, ఈ లిస్ట్‌లో కాంగ్రెస్ కీలక నేతలు ఉన్నారని అప్పట్లో వచ్చిన వార్తలు సంచలనం సృష్టించాయి.

# బీఆర్ఎస్, కాంగ్రెస్ లలో ఎవరిని గెలిపిస్తారు.?

హైదరాబాద్ ప్రస్తుతం తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రాజకీయంగా కాకరేపుతోంది. మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో జూబ్లీహిల్స్ బైపోల్స్ రాగా సిట్టింగ్ టికెట్‌ను బీఆర్ఎస్ పార్టీ మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతకు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ యువ నేత నవీన్ యాదవ్‌కు అవకాశం కల్పించింది. అయితే బీజేపీ మాత్రం ఇంకా తమ అభ్యర్థిని ఫైనల్ చేయలేదు. ఇప్పటికే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నామినేషన్ల పర్వం మొదలైనా కమలం పార్టీ మాత్రం అభ్యర్థిని ప్రకటించకపోవడంతో ఆ పార్టీ వర్గాల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలోనే గోషామహల్ ఎమ్మెల్యే, బీజేపీ బహిష్కృత నేత రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలకు తెరతీశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాషాయపార్టీ పెద్దలపై తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యంగా బీజేపీ సీనియర్ నేత, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డిని టార్గెట్‌గా చేస్తూ రాజాసింగ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ మీరు ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతారని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలతోపాటు మొత్తం తెలంగాణ సమాజం మిమ్మల్ని అడుగుతున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారా లేక కాంగ్రెస్‌ని గెలిపిస్తారా అనే ప్రశ్నలు ప్రజల నుంచి సోషల్ మీడియా వేదికగా వస్తున్నాయని రాజాసింగ్, కిషన్ రెడ్డిని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వస్తుందని తెలిపిన రాజాసింగ్ దానికి ఎంపీగా కిషన్ రెడ్డి ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే కిషన్ రెడ్డి గౌరవం ప్రమాదంలో ఉందని ఈ ఎన్నికల్లో బీజేపీ భారీ ఓట్ల తేడాతో ఓడిపోతే కేంద్ర పెద్దల ముందు మీ ముఖాన్ని ఎలా చూపిస్తారని కొద్దిగా ఆలోచించారా అంటూ ఘాటుగానే కిషన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు.

ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గం, ప్రతీ అసెంబ్లీ సెగ్మెంట్, ప్రతి డివిజన్‌లో వేలు పెట్టే అలవాటు మీకు ఉందని, కానీ ఈసారి జూబ్లీహిల్స్‌లో చాలామంది వేలు పెడుతున్నారని మండిపడ్డారు. తన జిల్లాను సర్వనాశనం చేసి తనను బీజేపీ పార్టీ నుంచి బయటికి పంపించారని ఒక రోజు మీరు కూడా అలాంటి పరిస్థితి ఎదుర్కొవచ్చని కిషన్ రెడ్డిని రాజాసింగ్ హెచ్చరించారు. ఇక ఇప్పటికే తమ పార్టీ తరఫున జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఎవరు పోటీ చేస్తారు అనేది ప్రకటించడంలో ఆలస్యం చేస్తున్న బీజేపీకి రాజాసింగ్ ఎపిసోడ్ మరింత ఇరుకున పడేలా చేస్తోంది.

# ఏపీ-తెలంగాణ మధ్య మళ్లీ పంచాయతీ

నిలువరించాలని ఇప్పటికే పదే పదే కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ విజ్ఞప్తి చేస్తోంది. అయినప్పటికీ వెనక్కి తగ్గని ఏపీ సర్కార్ బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి ముందడుగు వేస్తూనే ఉంది. ఈ క్రమంలోనే తాజాగా పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సంబంధించి డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) రూపొందించాలంటూ చంద్రబాబు సర్కార్ టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడం మరోసారి రెండు రాష్ట్రాల మధ్య పంచాయితీకి కారణం అయింది. ఈ నేపథ్యంలోనే పోలవరం- బనకచర్ల లింకు ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ప్రభుత్వాన్ని నిలువరించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా తాజాగా లేఖ రాశారు. బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ విషయంలో గతంలోనే తెలంగాణ ఫిర్యాదు చేసినట్లు ఆ లేఖలో రాహుల్ బొజ్జా గుర్తు చేశారు. ఈ ప్రాజెక్ట్ డీపీఆర్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా టెండర్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయాన్ని అందులో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం కలిగించే విధంగా నిబంధనలు, ఆంధ్రప్రదేశ్ విభజన చట్టానికి వ్యతిరేకంగా ఈ బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపట్టకుండా చూడాలని కేంద్రాన్ని కోరారు. ఈ విషయంలో ఇప్పటికే కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ, గోదావరి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డులకు తెలంగాణ సర్కార్ లేఖ రాయగా తాజాగా కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి కూడా లేఖ రాయడంతో ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పోలవరం - బనకచర్ల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిలువరించాలని విజ్ఞప్తి చేశారు. టెండర్లు, భూ సేకరణ విషయంలో చంద్రబాబు సర్కార్ ముందుకెళ్లకుండా చూడాలని కోరారు. తాజాగా ఈ టెండర్‌ను రద్దు చేయాలని సీడబ్ల్యూసీకి లేఖ రాసింది. బనకచర్ల టెండర్, సర్వే నిలిపివేయాలని విజ్ఞప్తి చేసింది. ఎలాంటి పరిస్థితుల్లోనూ పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టును కేంద్రం ఆమోదించవద్దని కోరింది. పోలవరం డీపీఆర్‌కు విరుద్ధంగా ఈ బనకచర్ల టెండర్ ఉందని తెలంగాణ సర్కార్ ఆరోపించింది. మరోవైపు.. ఈ పోలవరం - బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ఈ బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తాము అంగీకరించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టును అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు.

ఈ బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను స్వయంగా కలిసి లిఖితపూర్వకంగా తెలంగాణ తరపున అభ్యంతరాలను వివరించినట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ.. తాము అల్మట్టి ఎత్తు పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని గుర్తు చేశారు. తెలంగాణకు కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాపై తాము ట్రైబ్యునల్ ఎదుట సమర్థంగా వాదనలు వినిపించామని ఈ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడేది లేదని ఉత్తమ్ వివరించారు.

# హరియాణా ఐపీఎస్ మృతి కేసులో బిగ్ ట్విస్ట్

హరియాణా సీనియర్ ఐపీఎస్ పూరన్ సింగ్ ఆత్మహత్య కేసులో మరో మలుపు తిరిగింది. పూరన్‌సింగ్ కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారి ఆత్మహత్య చేసుకున్నారు. విచారణ బృందంలోని ఏఎస్ఐ సందీప్ తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ప్రస్తుతం రోహ్‌తక్ సైబర్ సెల్‌లో పనిచేస్తున్న ఏఎస్ఐ, పూరన్‌సింగ్ ఆత్మహత్య కేసు విచారణ బృందంలో ఉన్నారు. అయితే, పూరన్‌ను లక్ష్యంగా చేసుకుని ఆ అధికారి తన సూసైడ్ నోట్‌లో ఆరోపణలు చేసినట్లు జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి.పూరన్ ఓ అవినీతి అధికారి అంటూ మూడు పేజీల సూసైడ్ నోట్ రాయడంతో పాటు సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పూరన్ ఓ అవినీతి అధికారి అంటూ సూసైడ్ లేఖలో సందీప్ ఆరోపించారు. అవినీతి కేసులో శిక్ష పడుతుందన్న భయంతోనే పూరన్ ఆత్మహత్య చేసుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. నిజాలు వెలుగులోకి రావడం కోసం తన జీవితాన్ని త్యాగం చేస్తున్నట్లు సందీప్ లేఖలో రాశారు. రోహ్‌తక్-పానీపట్ రోడ్డులోని పంట పొలాల్లోని ఓ గది దగ్గర సందీప్ కుమార్ మృతదేహం అనుమానాస్పదంగా లభ్యమైంది. సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు, ఆత్మహత్యకు ముందు తీసుకున్న సెల్ఫీ వీడియోను పరిశీలిస్తున్నట్లు చెప్పారు."సందీప్ చాలా నిజాయితీ, నిబద్ధతో పనిచేసే వ్యక్తి. ఆయన మృతదేహం పంట



పొలాల్లోని ఓ గదిలో లభ్యమైంది. ఫోరెన్సిక్ టీమ్‌ను ఘటనా స్థలానికి పిలిచాం. దీనిపై దర్యాప్తు చేపట్టాం. ప్రస్తుతం ఆయన సైబర్ సెల్‌లో పని చేస్తున్నారు."కాగా, అంతకుముందు ఆత్మహత్య చేసుకున్న హరియాణా అధికారి పూరన్‌కుమార్ కుటుంబ సభ్యులకు వెంటనే న్యాయం చేయాలని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. చండీగఢ్ వెళ్లిన ఆయన, పూరన్‌కుమార్ భార్య, తల్లి, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వ ఉద్యోగం చేసే ఉన్నతాధికారే వివక్షకు గురికావడం దాన్ని తట్టుకోలేక ప్రాణాలు తీసుకుంటున్నారంటే దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని రాహుల్‌గాంధీ అన్నారు. పూరన్‌కుమార్ కుటుంబసభ్యులకు హామీ ఇచ్చిన మేరకు ఆయన ఆత్మహత్యకు బాధ్యులైన అధికారులపై తక్షణమే చర్యలు చేపట్టాలని రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు.2001 బ్యాచ్ హరియాణా క్యాడర్‌కు చెందిన పూరన్ కుమార్ ఇటీవల చండీగఢ్‌లోని తన నివాసంలో రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుల వివక్ష, వేధింపులు, అవమానాలతోనే బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు ఆయన సూసైడ్ నోట్‌లో చెప్పారు. ఇందులో ఎనిమిది మంది అధికారుల పేర్లను చేర్చారు. ఈ కేసుకు సంబంధించి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం సెలవుపై పంపింది. అర్ధరాత్రి డీజీపీకి ఫోన్ చేసి సెలవుపై వెళ్లాలని ఆదేశించినట్లు ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఆయన స్థానంలో ఐపీఎస్ ఓం ప్రకాశ్ సింగ్‌కు హరియాణా డీజీపీగా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాను బదిలీ చేసింది. ఈ కేసు దర్యాప్తునకు చండీగఢ్ పోలీసులు ఆరుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసింది ప్రభుత్వం.

## పల్లె పండగ 2.0తో గ్రామాల రూపురేఖలు మార్చేయాలి

లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, ఓఎస్డీ వెంకటకృష్ణ, ఇంజనీరింగ్ చీఫ్ బాలు నాయక్ సహా పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. పల్లె పండగ 2.0 అమలుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు.

## జూబ్లీహిల్స్ ఓటర్ లిస్టులో 20,000 ఫేక్ ఓట్లు

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ లిస్టులో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం చేసి ఫేక్ ఓటర్లను నమోదు చేసిందని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు (కేటీఆర్) సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ప్రజెంటేషన్‌లో కేటీఆర్ ఓటర్ లిస్టులోని అవకతవకలను పవర్‌పాయింట్ స్లైడ్‌లు, డాక్యుమెంట్లతో సహా వివరించారు. జూబ్లీహిల్స్‌లో సుమారు 20,000 డూప్లికేట్ మరియు ఫేక్ ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. ఇందులో 15,000 ఓట్లు చిరునామాలు లేకుండా నమోదు అయ్యాయి. సుమారు 400 పోలింగ్ బూత్‌లలో ప్రతి బూత్‌కు 50 ఫేక్ ఓట్లు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసి, లోయర్ లెవల్ అధికారులతో కలిసి ఫేక్ ఓట్లు యాడ్ చేసిందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు జూబ్లీహిల్స్‌లోకి వచ్చి, ప్రభుత్వ వనరులను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు.

రాహుల్ గాంధీ జాతీయ స్థాయిలో చేసిన ఓట్ చోరీ ఆరోపణలు స్థానిక స్థాయిలో ప్రతిబింబిస్తోందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఒకే వ్యక్తికి 2-3 ఓటర్ ఐడీలు ఉన్నాయి. పేర్లలో స్పెల్లింగ్ మార్పులతో మల్టిపుల్ ఎంట్రీలు. ఒకే ఇంటి చిరునామాపై 150-200 ఓట్లు నమోదు. ఒక చిన్న ఇంట్లో 100కి పైగా ఓట్లు ఉన్నాయన్నారు. 12,000 అన్‌వాలిడ్ ఓట్లు డిలీట్ అయినప్పటికీ, మళ్లీ 20వేల ఓట్లు పెరిగినట్లుగా చూపిస్తున్నారని అన్ని ఓట్లు ఎక్కడ నుంచి వచ్చాయని కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్ ఎలక్షన్ కమిషన్‌కు అప్పీల్ చేసి, పూర్తి విచారణ చేపట్టాలని, అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని, కాంప్రమైజ్డ్ ఫీల్డ్ అధికారులను ట్రాన్స్‌ఫర్ చేయాలని కోరారు. "ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్స్ నిర్వహించాలి " అని డిమాండ్ చేశారు. అయితే ఈ ఆరోపణలను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. జూబ్లీహిల్స్‌లో కొత్త ఎన్‌రోల్‌మెంట్స్ జరగలేదు. ఆరోపించిన ఓటర్లు గత ఎలక్షన్ రోల్స్‌లోనే ఉన్నారు" అని డీఈఏ ప్రకటించింది. బీఆర్ఎస్ ఆరోపణలపై పూర్తి విచారణ జరుగుతుందని, కానీ ఫేక్ ఓట్లు లేవని స్పష్టం చేసింది.

## తెలంగాణ జిల్లాల్లో కవిత యాత్ర

హైదరాబాద్ తెలంగాణ రాజకీయాల్లో ఇటీవలి కాలంలో కల్వకుంట్ల కవిత పెను సంచలనంగా మారారు. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన కవిత ఆ పార్టీలోని కొందరు నేతలపై సంచలన ఆరోపణలు గుప్పించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తెలంగాణ అస్తిత్వం కోసం పోరాటం చేయనున్నట్లు ప్రకటించిన కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి పేరుతో రకరకాల కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా కల్వకుంట్ల కవిత భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా యాత్ర చేపట్టాలని కల్వకుంట్ల కవిత భావిస్తున్నారు. అక్టోబర్ చివరి వారంలో ప్రారంభించనున్న ఈ యాత్రలో భాగంగా తెలంగాణ మొత్తం 33 జిల్లాల మీదుగా కొనసాగేలా ప్రణాళికలు రూపొందించారు. అయితే తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఫొటో లేకుండానే ఈ యాత్రను నిర్వహించాలని కల్వకుంట్ల కవిత నిర్ణయించారు. ఇక ఈ యాత్రలో తన ఫోటోతోపాటు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ ఫొటోను యాత్ర పోస్టర్లలో డిజైన్ చేయాలని తెలంగాణ జాగృతి శ్రేణులకు కల్వకుంట్ల కవిత ఆదేశాలు జారీ చేశారు.

ప్రస్తుతం ఆమె బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటికి వచ్చి సొంతంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంపై, కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు, పోరాటం చేస్తున్న నేపథ్యంలోనే కేసీఆర్ ఫొటో ఉంటే తమ శ్రేణులకు తప్పుడు సంకేతాలు వెళ్తాయనే ఉద్దేశంతోనే కేసీఆర్ ఫొటో లేకుండా ఈ యాత్రను నిర్వహించాలని భావిస్తున్నారు. ఇక ఇప్పటికే తెలంగాణ మేధావులు, విద్యావంతులతో గత కొంతకాలంగా కల్వకుంట్ల కవిత వరుసగా భేటీ అవుతున్నారు. ఈ క్రమంలోనే యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను రేపు(బుధవారం) విడుదల చేయనున్నట్లు జాగృతి వర్గాలు వెల్లడించాయి. ఇక ఈ యాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం పోరాటాలు చేసి ఇప్పుడు ఎవరూ పట్టించుకోకుండా ఉండే వారిని కల్వకుంట్ల కవిత కలవనున్నారు. అంతేకాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విద్యావంతులు, సామాజిక వేత్తలతోనూ కవిత ముచ్చటించనున్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, బీసీ అభివృద్ధి ప్రధాన ఎజెండాగానే తెలంగాణ జాగృతి పనిచేస్తుందని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బీసీల హక్కుల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ప్రజల ముందు బట్టబయలు చేస్తామని తేల్చి చెప్పారు.

## బీహార్ లో బీజేపీ తొలి జాబితా విడుదల

పాట్నా వచ్చే నెలలో రెండు విడతలుగా జరగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటికే ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో మరోసారి అధికార పీఠంపై కన్నేసిన బీజేపీ మంగళవారం తమ అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. బీజేపీ ఈసారి ఎన్నికల్లో రెండు విడతలు కలిపి మొత్తం 101 సీట్లకు పోటీ చేస్తుండగా ఇందులో 71 మంది అభ్యర్థుల పేర్లను మంగళవారం విడుదల చేసింది. ఇందులో ఇద్దరు డిప్యూటీ సీఎంలు సహా పలువుర్ని సీనియర్లకు చోటు దక్కింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ ప్రకటించిన అభ్యర్థుల తొలి జాబితాలో ఇద్దరు డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా చోటు దక్కించుకున్నారు. సామ్రాట్ చౌదరి మరోసారి తారాపూర్ నుంచి బరిలోకి దిగుతున్నారు. విజయ్ సిన్హా లఖీసరాయ్ నుంచి పోటీ చేయనున్నారు. వీరితో పాటు పార్టీ సీనియర్ నేతలు రాం కృపాల్ యాదవ్ (దానాపూర్), ప్రేమ్ కుమార్ (గయ), మాజీ డిప్యూటీ సీఎం తార్కిషోర్ ప్రసాద్ (కతిహార్), అలోక్ రంజన్ ఝా (సహ్రస), మంగళ్ పాండే (శివాన్ ) నుంచి పోటీ చేస్తున్నారు.

మరోవైపు పొత్తులో భాగంగా గట్టి పోటీ ఎదురైనా, హిసువా స్థానాన్ని దక్కించుకున్న బీజేపీ అక్కడి నుంచి అనిల్ కుమార్‌ను బరిలోకి దింపుతోంది. మరో సీనియర్ నేత నంద్ కిషోర్ యాదవ్‌కు ఈసారి టికెట్ ఇవ్వలేదు. అతని స్థానంలో రత్నేష్ కుష్వాహా పాట్నా సాహిబ్ నుండి పార్టీ అభ్యర్థిగా నిలిచారు. వీటితో పాటు మరికొన్ని మార్పులు కూడా చేశారు. 243 మంది సభ్యులున్న బీహార్ అసెంబ్లీకి నవంబర్ 6 , 11 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14న లెక్కింపు జరుగుతుంది. బీహార్ అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికలు బీజేపీకి చావోరేవోగా మారాయి. దీనికి కారణం విపక్షం నుంచి ఎదురవుతున్న గట్టి పోటీయే. ఈసారి బీజేపీ మిత్రపక్షం జేడీయూ బలహీనపడిందన్న వార్తల నేపథ్యంలో అత్యధిక సీట్లు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే ఈ ఎన్నికల్లో బీజేపీ తీవ్రంగా శ్రమించక తప్పడం లేదు. అభ్యర్థుల ఎంపికలోనూ బీజేపీ పలు జాగ్రత్తలు తీసుకుంటోంది.

## ప్రైవేటు బస్సులో మంటలు- పలువురు సజీవదహనం!

: రాజస్థాన్ జైసల్మేర్‌లో ఓ ప్రైవేట్ బస్సు ఘోర అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో పలువురు సజీవ దహనం కాగా, మరికొంత తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్‌కు వెళ్తున్న బస్సు వార్ మ్యూజియం సమీపంలో ఉన్నప్పుడు అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో బస్సులో 50కి మందికి పైగా ప్రయాణికులు ఉన్నారని తెలుస్తోంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను జవహర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా ఈ అగ్ని ప్రమాదంలో బస్సు పూర్తిగా కాలిపోయింది. ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని పోలీసులు వెల్లడించారు. ఈ అగ్నిప్రమాదంపై జిల్లా కలెక్టర్ ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ, బాధితులకు తక్షణ సహాయం, వైద్యం అందించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

"ప్రయాణికుల బస్సు మధ్యాహ్నం 3 గంటల సమయంలో జైసల్మీర్ నుంచి దిల్లీకి బయలుదేరింది. వారిలో చాలా మంది జోధ్‌పూర్‌కు వెళ్తున్నవారు ఉన్నారు. థైయత్ గ్రామం సమీపంలోని ఆర్మీ వార్ మ్యూజియం దాటి దాదాపు 20 కి.మీ దూరం వెళ్లన తరువాత, అకస్మాత్తుగా బస్సు వెనుక భాగం నుంచి పొగ రావడం ప్రారంభమైంది. తరువాత కొద్ది క్షణాల్లోనే వాహనం మొత్తం మంటలు వ్యాపించాయి. దీనితో అందులోని ప్రయాణికులు చాలా మంది కాలిపోయారు. అయితే మంటలు ఎలా వ్యాపించాయో ఇంకా తెలియరాలేదు. ఈ ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే జిల్లా యంత్రాంగం, పోలీసులు, ఆర్మీ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. ఓ గంట పాటు శ్రమించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు" అని పోలీసులు తెలిపారు.మరోవైపు 'రోడ్డుపై పెద్ద ఎత్తున పొగ ఎగసిపడడం చూసి, అక్కడకు వెళ్లాను. తక్షణమే బాధితులను అక్కడ నుంచి తరలించే ప్రయత్నం చేశాను. ఇది జరిగిన సుమారు 50 నిమిషాల తర్వాత పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వచ్చారు' అని ప్రత్యక్ష సాక్షి మహేంద్ర సింగ్ తెలిపారు.జైసల్మీర్ బస్సు ప్రమాదంపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ విచారం వ్యక్తం చేశారు. కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఆయన, బాధితులకు సాధ్యమైనంత సహాయం చేయాలని ఆదేశించారు. మరోవైపు ఈ దుర్ఘటనపై మాజీ సీఎం అశోక్ గహ్లోత్, డిప్యూటీ సీఎం దియా కుమారి, సచిన్ పైలెట్ సహా పలువురు నాయకులు విచారం వ్యక్తం చేశారు.

సత్యమేవ జయతే



## పకడ్బందీగా డి.సి.సి ఎంపిక..

## విధేయులకే పగ్గాలు - ఏఐసీసీ ఇన్చార్జి

## సూరజ్ సింగ్ ఠాగూర్..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ గారి ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి సూచనల మేరకు డిసిసి అధ్యక్షులు %ఒ% పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కుల్కచర్ల మండల కేంద్రంలోని విజయచంద్ర ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ జిల్లాస్థాయి సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశం నిర్వహించడం జరిగింది.లి

ఈ సమావేశంలో ఏఐసీసీ తరపున ఇన్చార్జిగా సూరజ్ సింగ్ ఠాగూర్,టీపీసీసీ నుండి ఎస్ టీ సెల్ నాయకులు బెల్లయ్య నాయక్ మరియు టీపీసీసీ ఉపాధ్యక్షులు నీలిమ,మరియు వేణు గౌడ్, మరియు శత్రు గార్లు పాల్గొన్నారు.డిసిసి అధ్యక్ష పదవి గురించి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది.అదేవిధంగా బూత్ స్థాయి కార్యకర్తలతో ఏఐసీసీ ఇన్చార్జి సూరజ్ సింగ్ ఠాగూర్ గారు మాట్లాడడం జరిగింది.

## వికారాబాద్ జిల్లా లో ఇసుక అక్రమ రవాణా జరుగకుండా పకడ్బందిగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...





సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..మంగళవారము కలెక్టర్ చాంబర్ లో సంబంధిత అధికారులతో ఇసుక రవాణా పై సమావేశము నిర్వహించారు.జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టడంతో పాటు సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇర్రిగేషన్, గ్రౌండ్ వాటర్, రెవెన్యూ శాఖల సమన్వయంతో జాయి%శీ%ట్ ఇన్స్పెక్షన్ చేసి రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) లింగ్యా నాయక్, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, ఎ.డి.మైన్స్ సత్యనారాయణ, గ్రౌండ్ వాటర్ ఎ డి రవి, ఎ ఓ పర్వీన బేగం,డి సెక్షన్ సుపరిండేన్డేంట్ మున్నీర్, ఇ డి ఎం మహమూద్ , తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు...

### జూబ్లీహిల్స్ ప్రజలకు బీసీ అభ్యర్థి పబ్బతి శ్రీకృష్ణ విజ్ఞప్తి

### - "వేలకోట్లు ఉన్న బీసీకి టికెట్ ఇవ్వడం గొప్పతనం కాదు" %-%

### జూబ్లీహిల్స్ స్వతంత్ర అభ్యర్థి పబ్బతి శ్రీకృష్ణ



సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గం అనగానే అందరూ ధనవంతులే అన్న అపోహతో ప్రజలు మోసపోవద్దని స్వతంత్ర అభ్యర్థి పబ్బతి శ్రీకృష్ణ అన్నారు. జూబ్లీహిల్స్ వ్యాప్తంగా పేదరికంలో మగ్గుతూ అనేక సమస్యలతో జీవిస్తున్న బీద ప్రజలు ఇప్పటికీ జీవన గమనం అత్యంత క్లిష్టంగా కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

"కాంగ్రెస్ పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే పేద బీసీ అభ్యర్థికి టికెట్ ఇచ్చి ఉండేది. కానీ ప్రస్తుతం అన్ని పార్టీలు ప్రజల భావాలను పక్కన పెట్టి ఎన్నికలను కేవలం అధికారానికి వేదికగా మార్చుకున్నాయి. ప్రజలతో మభ్యపాటు చేయడం మాత్రమే లక్ష్యంగా పెట్టుకున్నాయి," అని మండిపడ్డారు.తాను ఒక విద్యావంతుడిగా ప్రజల సేవకోసం, నిజమైన అభివృద్ధిని తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈ ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేస్తున్నానని శ్రీకృష్ణ తెలిపారు. "జూబ్లీహిల్స్ ప్రజలు ఈ సారి జాగ్రత్తగా ఆలోచించి నిజాయితీ గల అభ్యర్థిని గెలిపించాలని కోరుకుంటున్నాను. ప్రజల సమస్యల పరిష్కారం కోసం, నిజమైన ప్రజా ప్రతినిధిగా నిలబడేందుకు అవకాశం ఇవ్వండి," అని ఆయన విజ్ఞప్తి చేశారు.

జూబ్లీహిల్స్ ప్రజలు ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో తనను గెలిపించి ప్రజాసేవ చేసే అవకాశం కల్పించాలని పబ్బతి శ్రీకృష్ణ కోరారు.

# రైల్వే మినిష్టర్ అవుతా..!

**- జూబ్లీ ఉపపోరులో పోరాడుతాం.**

**- ఆయన రాజకీయాలకు సూటు కారు**

**- వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిపై ఆసక్తికర వాఖ్యలు.**

**- తాండూరులో మీడియాతో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి..**



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా...తాండూరు, : రానున్న రోజుల్లో నేనే రైల్వే మినిస్టర్ అవుతానని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం తాండూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎంపీగా తాను మర్పల్లిలో ఇంటర్ సిటీ రైలు ఆపేలా కృషి చేశానని.. బషీరాబాద్ లో రాయలసీమ ఎక్స్ ప్రెస్ ఆపేలా రైల్వే బోర్డును కోరడం జరిగిందని చెప్పుకొచ్చారు.

కొద్ది వారాల్లోనే హుబ్లీ ఎక్స్ ప్రెస్ కూడా ఆపేలా కృషి చేస్తామని అన్నారు. గతంలో కాంగ్రెస్ హాయంలో ఉన్న రైల్వే శాఖ మంత్రి ఇక్కడి రైల్వే సమస్యలపై చొరవ చూపలేదని అన్నారు. రానున్న రోజుల్లో తానే రైల్వే మినిస్టర్ అవుతానని, అప్పుడు ఇక్కడ సమస్యలు అన్ని పరిష్కరిస్తానని అన్నారు. అదేవిధంగా హైదరాబాద్ జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో ఎంఐఎం చెప్పిన విధంగా కాంగ్రెస్ పార్టీ నడుచుకుంఉటందని విమర్శించారు.

బీఆర్ఎస్ పార్టీ ప్రభావం కోల్పోయిందని, ప్రజలే ఆ పార్టీని బొంద పెడుతున్నారని అన్నారు. బీజేపీ నుంచి త్వరలోనే అభ్యర్థిని నిర్ణయిస్తారని తెలిపారు. ఉప ఎన్నికల్లో పోరాడుతామని, 90 వేలకు పైగా ఓట్లను రాబడుతామని దీమా వ్యక్తం చేశారు. మరోవైపు వికారాబాద్ జిల్లాలో బీజేపీ పార్టీలో వర్గపోరు విషయంపై వర్గాలు మంచికే అని అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు నా మనిషి అయినప్పటికీ ఆయన రాజకీయాలకు సూట్ కారని అన్నారు. ఆయన నాయకత్వాన్ని ఎవ్వరు కోరుకోవడం లేదన్నారు. ఆయన నాన్ లోకల్ అయినప్పటికి మా కుటుంబ సభ్యులే సహకారం అందించారని గుర్తుచేశారు. విభేదాలు వచ్చినా కూడా అందరిని కలుపుకోవాలని నచ్చజెప్పినా పరిస్థితిలో మార్పురాలేదని అన్నారు. జిల్లా అధ్యక్షులుగా రాజీనామా ఆయన వ్యక్తిగత వి షయమని అన్నారు..

# మీ ఫ్యాక్టరీని మూసేయిస్తా..!

# . చెట్టినాడ్‌పై ఎంపీ కొండా ఫైర్

**- బాధితులకు వారంలో పరిహారం ఇవ్వాలి**

**- కర్మాగారం ప్రతినిధులకు స్ట్రాంగ్ వార్నింగ్**

**-.సంగెంకలాన్ లో పర్యటించిన విశ్వేశ్వర్ రెడ్డి...**





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..తాండూరు : పైసలు సంపాదించేందుకు పేదల జీవితాలు నాశనం చేస్తారా.. సిగ్గుందా..? మీ.. ఫ్యాక్టరీ మూయిస్తా.. అంటూ చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఊగిపోయారు. గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు తాండూరు మండలం సంగెంకలాన్ గ్రామంలో వరధ పోటెత్తింది. వరధ నీరు వల్ల పంటలు నాశనం అయ్యాయి. ఇండ్లలోకి వరద నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

గ్రామ సమీపంలోని చెట్టినాడు బ్రిడ్జివల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు రైల్వే ట్రాక్ పై ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ విషయాలను చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి చేరడంతో మంగళవారం ఆయన సంగెంకలాన్ గ్రామాన్ని సందర్శించారు. పార్టీ నాయకులతో కలిసి, గ్రామస్తులతో కలిసి రైల్వే ట్రాక్ వద్దకు చేరుకున్నారు. వరధ కష్టాలు, పాడైన పంటల వివరాలను తెలుసుకున్నారు. చెట్టినాడ్ కర్మాగారం ప్రతినిధులతో కలిసి జరిగిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఫ్యాక్టరీ యజమానులు బ్రిడ్జి నిర్మాణంలో నిర్లక్ష్యం చేయడం వల్లనే వరధ కష్టాలు ఎదురయ్యాయని అన్నారు. 18 పిల్లర్లకు 3 నిర్మించడంపై అగ్రహం వ్యక్తం చేశారు.

నష్టపోయిన గ్రామస్తులకు. రైతులకు పరిహారం ఫ్యాక్టరీ నుంచి ఇప్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో నో ఎక్స్ క్యూజీవ్ అంటూ ఫైర్ అయ్యారు. మీ ఫ్యాక్టరీ వల్ల నష్టం జరిగితే పరిహారం ఇవ్వరా అంటూ మండిపడ్డారు. సిమెంట్ అమ్ముకుని ఫైసల్ సంపాదిస్తారా.. పరిహారం అడిగితే పట్టించుకోరా అంటూ ఊగిపోయారు. ఫ్యాక్టరీ నుంచి నష్టపోయిన బాధితులకు పరిహారం ఇచ్చితీరాలన్నారు. వెంటనే ఫ్యాక్టరీ ఉన్నతాధికారులతో కూడా మాట్లాడారు. వారం రోజుల్లో బాధితులకు పరిహారం ఇవ్వకుండా ఫ్యాక్టరీని మూయించి వేస్తామని హెచ్చరించారు. నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం గ్రామస్తులకు, రైతులకు మీకు న్యాయం చేసేలా చూస్తామని భరోసా అందించారు. ఎంపీ వెంట జిల్లా ఎన్నికల కన్వీనర్ బాలేశ్వర్ గుప్త, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్, జిల్లాప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి, కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖాపురం ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు..

# "గ్రేట్ ప్లేస్ టు వర్క్"గా అధికారిక గుర్తింపు

# పొందిన అపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్









కుత్బుల్లాపూర్, అక్టోబర్ 14, సత్యమేవ జయతే ప్రతినిధి :-ఫార్మా దిగ్గజం అరబిందో ఫార్మా 100% సబ్సిడీరీ సంస్థ అయిన అపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కు అరుదైన గుర్తింపు లభించింది. ప్రతిష్టత్మక గుర్తింపు అయిన "గ్రేట్ ప్లేస్ టు వర్క్"గా అధికారిక గుర్తింపు పొందినది. ఈ సందర్భంగా గడ్డపోతారం లో గల ఆపిటోరియా ఫార్మా యూనిట్ 2 లో ఉద్యోగులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఆపిటోరియా యూనిట్ 2 ప్లాంట్ హెడ్ శరత్ సూరత్ మాట్లాడుతూ..ఉద్యోగుల సమిష్టి కృషికి నేడు గుర్తింపు సరియైన గౌరవం గుర్తింపు లభించిందని,సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి సమిష్టి కృషివల్ల ఈ గుర్తింపు సాధ్యమైయ్యిందని పేర్కొన్నారు.ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు మా సానుకూల, సమానత్వంతో కూడిన మరియు శక్తివంతమైన కార్యసంస్కృతిని పెంపొందించాలన్న అంకితభావానికి నిదర్శనం అని అన్నారు..ఈ మైలురాయిని సాధించిన మా అద్భుతమైన బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలతో ఈ విజయాన్ని ఆనందంగా ఈరోజు జరుపుకున్నామని ఆయన తెలిపారు.

సత్యమేవ జయతే

బుధవారం 15 అక్టోబర్ 2025

## జిల్లాలో కరోనా సమయంలో తల్లిబి దండ్రులను కోల్పోయిన పిల్లలకు జూమ్ ద్వారాసమావేశం నిర్వహించి వారి యోగ క్షేమాలపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...






సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..మంగళవారము శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జూమ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఛాంబర్ నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పిల్లలతో మాట్లాడుతూ వారి సమస్యలను, యోగ క్షేమాలను, ఆరోగ్యం బివిద్య లను గురించి, అలాగే శిశు సంక్షేమ శాఖ ద్వారా అందిన ఆర్థిక సహాయం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.పిల్లలు కూడా కలెక్టర్ గారితో మాట్లాడారు.. అందరూ బాగా చదువుకొని, భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ లింగా నాయక్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి,బి ఆర్ బి కో ఆర్డి నేటార్ కాంతారావు, డి సి పి ఓ శ్రీకాంత్, పి ఓ ఆంజనేయులు , సిబ్బంది పాల్గొన్నారు.


## కష్టపడ్డ వారికే పార్టీ పదవులు.. అందరి ఆమోదంతో డి.సి.సి ఎన్నిక - ఏఐసీసీ ఇన్చార్జి సూరజ్ సింగ్ ఠాగూర్..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ గారి ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి సూచనల మేరకు డిసిసి అధ్యక్షులు %ు% పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పరిగి పట్టణంలోని వాసవి బంక్వ్యాట్ హాల్లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ జిల్లాస్థాయి సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశం నిర్వహించడం జరిగింది.లి

ఈ సమావేశంలో %ూ×జజ% తరపున ఇన్చార్జిగా సూరజ్ సింగ్ ఠాగూర్,టీపీసీసీ నుండి %ు% సెల్ నాయకులు బెల్లయ్య నాయక్ మరియు టీపీసీసీ ఉపాధ్యక్షులు నీలిమ,మరియు వేణు గౌడ్, మరియు శత్రు గార్లు పాల్గొన్నారు.డిసిసి అధ్యక్ష పదవి గురించి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది.అదేవిధంగా బూత్ స్థాయి కార్యకర్తలతో %ూ×జజ% ఇన్చార్జి సూరజ్ సింగ్ ఠాగూర్ గారు మాట్లాడడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వికారాబాద్ జిల్లా ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఎన్నిక ప్రక్రియ పకడ్బందీగా చేపడతామని అన్నారు. డి.సి.సి పదవి పార్టీ కార్యకర్తల అభిప్రాయాల సేకరించి అభ్యర్థుల బలాబలగలను పరిగణలోకి తీసుకొని చేపట్టడం జరుగుతుందని అన్నారు.పార్టీ బలోపేతానికి, పార్టీ విధేయులకే పార్టీ పగ్గాలు అప్పచెప్పడం ఉంటుందని స్పష్టం చేశారు.




తాను మరణిస్తూ కూడా ఇంకొకరికి జీవితం ప్రదానం చేసే గొప్ప గుణం ఉన్న నువ్వు అమరుడివే తమ్ముడు... మీ కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని, నీ ఆత్మకు శాంతి చేకూరాలి అని ప్రార్థిస్తూ.. ఓం శాంతి 🙏💐

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు




**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక - ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క....**

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా...

బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక - ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖల అధికారులతో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, సమస్యల పరిష్కారంపై ఆయా పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యాబోధన కొనసాగించాలని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని (5) బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. 1 .సిధార్థ ఎక్సెలెన్స్ హై స్కూల్ వికారాబాద్, 2. కే.వి.ఎం. హై స్కూల్ కుల్కచెర్ల,3. డేఫ్నో డీల్స్ హై స్కూల్స్ పరిగి, 4.సెంట్ మార్క్ హై స్కూల్ తాండూర్, 5. కర్ణం వెంకట్రావు మెమోరియల్ హై స్కూల్ కుల్కచెర్ల నందు విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షించాలని, ఆయా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్సు లో డి టి డి ఓ కమలాకర్ రెడ్డి, బి సి వెల్ఫేర్ మాధవ రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి.

**- ఈనెల 18న బీసీ బంద్కు సంపూర్ణ మద్దతు**

**- తాండూరు డివిజన్ కురుమ సంఘం నాయకులు..**

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..తాండూరు, : బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తాండూరు డివిజన్ కురుమ సంఘం నాయకులు అన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలోని బీరప్ప స్వామి సమావేశ మందిరంలో సంఘం సభ్యులు సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈనెల 18న చేపట్టే బీసీ బంద్ కు కురుమ సంఘం నుంచి సంపూర్ణ మద్దతు ఇచ్చేందుకు తీర్మానం చేసినట్లు తెలిపారు. కేవలం స్థానిక సంస్థల్లోనే విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. బీసీలు రిజర్వేషన్లు సాధించుకోవడం హక్కుగా భావించాలని అన్నారు. పార్టీలకతీతంగా బీసీ నాయకులు అంతా ఏకమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచేలా ఉద్యమించాలని అన్నారు.బీసీ హక్కుల సాధనకు చేపట్టే ఉద్యమాలకు కురుమ సంఘం తోడుగా ఉంటుందని, ఇందుకోసం ఎక్కడిదాకా అయినా ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ గౌరవాధ్యక్షులు, న్యాయవాది గోపాల్, అధ్యక్షులు నాగారం జగదీష్, ఉపాధ్యక్షులు పూజారి పాండు, రాష్ట్ర ఒగ్గుడోలు కళాకారుల ఉపాధ్యక్షులు పూజారి మల్లప్ప, విశ్రాంత ఉద్యోగులు శేఖర్.



హనుమయ్య, మండల ఉపాధ్యక్షులు బిజ్జారం కృష్ణప్ప, కోశాధికారి దస్తప్ప, గొర్రె కాపర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లె వెంకటయ్య, దోమ భీమయ్య, ఆర్. వెంకటయ్య, మిట్టి మహేష్, వీరణ్ణ, వెంకటేష్, మల్కప్ప, కురువ శివకుమార్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



సత్యమేవ జయతే - ఆదిలాబాద్


ఆదిలాబాద్ : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కళాజాత కళాకారులు పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రంతో పాటు చిన్న ధర్మారం, కోమటిచేను గ్రామాల్లో మంగళవారం కళాజాత కార్యక్రమం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు, ఓటు హక్కు వినియోగంపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు కలిగి ఉండడం, బాధ్యతగా ఓటు వేయడం అనే అంశాలపై ఓటు విలువ కోసం అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ముల్కల్ల మురళి, మామిండ్ల లచ్చన్న, లావుడ్యా రమేష్, వెల్తురు పోశం, రామటెంకి రాజ తిరుపతి, గొడిసెల కృష్ణ, చేగొండ నిరోషా, మిట్టపల్లి సంధ్య, ఎండీ తస్లీమా సుల్తానా పాల్గొన్నారు.

# విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందిచాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

సత్యమేవ జయతే - ఆదిలాబాద్

ఆదిలాబాద్ : విద్యార్థులలో జ్ఞానంతో పాటు సృజనాత్మకత పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉపాధ్యాయులకు థింక్ -పెయిర్ -షేర్ (ఆలోచించు -జతకట్టు -పంచుకో) విధానంపై మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. థింక్ -పెయిర్ %-% షేర్ విధానంపై ఉపాధ్యాయులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలలో మౌనంగా, ఇన్‌యాక్టివ్‌గా ఉండే విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ మంచి బోధన అందించేందుకు థింక్ పెయిర్ షేర్ బోదన విధానం అమలకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ విధానం ద్వారా ఒక





ప్రశ్నకు విద్యార్థులు వ్యక్తిగతంగా ఆలోచించటం, జతగా చర్చించటం, సమాదానాలను పంచుకోవటం వల్ల విశ్లేషణ, సంశ్లేషణ, ఆలోచన విధానం పెరుగుందని పేర్కొన్నారు. బోధనలో ప్రతి విద్యార్థిని భాగస్వామ్యం చేయడం ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలు క్రమంగా మెరుగవుతాయన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే


## లండన్ (బ్రిటన్)..

## భారతరత్న, భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారు లండన్ నగరంలోని కింగ్స్ హెన్రీ రోడ్డులో 1921-22 సంవత్సరాలలో నివసించిన గృహాన్ని ఈరోజు సందర్శించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్..







సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి జ్ఞాపకార్థం ఆయన నివాసం ఉన్న ఇంటిని మ్యూజియంగా మార్చారు. ముందుగా అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన స్పీకర్ ప్రసాద్ కుమార్ అనంతరం వారు ఉపయోగించిన లైబ్రరీని, పడకగదిని, ఫోటో గ్యాలరీని మరియు వారు వాడిన వస్తువులను సందర్శించారు.ఈసందర్భంగా విజిటర్స్ పుస్తకంలో సభాపతి ప్రసాద్ కుమార్ గారు వ్రాస్తూ....కనిపించడం జరిగింది.భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీంరావు అంబేద్కర్ గారు లండన్ నగరంలో నివసించిన ఇంటిని సందర్శించడాన్ని నేను గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను. వెనుకబడిన కులంలో జన్మించి లండన్ నగరంలో ఉన్నత న్యాయ విద్య అభ్యసించి, ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన అంబేద్కర్ గారు నాకు ఎల్లప్పుడూ స్పూర్తి. నేను నా జీవితాంతం అంబేద్కర్ గారు చూపిన బాటలోనే పయనిస్తాను. అంబెద్కర్ గారి ఆశీర్వాదంతోనే నేను తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యాను. అంబేద్కర్ గారి జ్ఞాపకార్థం వారిని గౌరవిస్తూ వారు నివసించిన ఇంటిని మ్యూజియంగా మార్చి సమర్ధవంతంగా నిర్విహిస్తున్న భారత ప్రభుత్వానికి నా ధన్యవాదాలు..తెలిపారు.

- తెలంగాణ శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ గారు, లేజిస్లేటివ్ సెక్రటరీ డాక్టర్ వి. నర్సింహా చార్యులు, స్పీకర్ ఓ ఎస్ డి పి. వెంకటేశం, అధికారులు స్పీకర్ ప్రసాద్ కుమార్ గారితో పాటుగా అంబేద్కర్ మ్యూజియాన్ని సందర్శించారు..

# ఆకుకూరలు, పండ్లలో అనేక పోషక విలువలు : సిడిపిఓ పద్మ

సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : తాజా ఆకుకూరలు, పండ్లలో అనేక పోషక విలువలు ఉంటాయని సిడిపిఓ పద్మ అన్నారు. నిజామాబాద్ జిల్ల3ఆ పొతంగల్ మండలంలోని సాయిబాబ ఫంక్షన్ హాల్‌లో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ పద్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..స్థానికంగా లభించే కూరగాయలు, పండ్లు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా మహిళలలో రక్తహీనత రాకుండా బలమైన పోషకాహారాన్ని, ఆరోగ్యం జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణిలకు, బాలింతలకు ఇచ్చే పౌష్టికాహారం తీసుకావాలని సూచించారు.

మహిళలు పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నిత్యం యోగ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని యోగ ప్రాముఖ్యతపై జ్యోతి వివరించారు. ఈ సందర్భంగా గర్భిణిలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చందర్, హెల్త్ సూపర్‌వైజర్లు సుజాత, సావిత్రి, సునీత, పోషణ కొ అర్డినేటర్ నరేష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు కొమరవ్వ, శ్రీలత, వెంకటరమణ, అంగన్వాడీ టీచర్లు, కల్పన, బాల లక్ష్మి, సుజాత, స్వరూప, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ‘ఏజెన్సీ గడ్డ పాములకు అడ్డా.. అప్రమత్తత అవసరం’

సత్యమేవ జయతే – భద్రాద్రి కొత్తగూడెంభద్రాద్రి కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజన సరుకులు నిల్వ ఉంచే గదిలో వంట కోసం నిల్వ ఉంచిన కర్రల్లో ఐదు అడుగుల నాగు పాము బుసలు కొడుతూ పైకి లేచింది. దీంతో ఒక్కసారిగా భయపడిపోయిన సిబ్బంది హెచ్ఎంకు విషయం చెప్పగా ఆయన వెంటనే ప్రాణధార ట్రస్ట్ అధ్యక్షుడు, మున్సిపల్ కార్పొరేషన్ స్నేక్ స్పెషలిస్ట్ సంతోష్ కు సమాచారం ఇచ్చారు. సంతోష్ వెంటనే అక్కడికి చేరుకుని పామును వెతికి పట్టుకుని సురక్షితంగా బంధించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

అనంతరం చుంచుపల్లి పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయుల సందేహాలను తీర్చుతూ పాములపై అవగాహన కల్పించారు. ఏజెన్సీ గడ్డ పాములకు అడ్డా అని ఏమరపాటుగా ఉండకూడదన్నారు. అవగాహన, పరిశుభ్రత ముఖ్యమని తెలిపారు. ఈ రోజు రామవరం, జిఆర్ బస్తి, సుజాతనగర్, శ్రీనగర్ కాలనీలో సైతం పాములు పట్టిన విషయాన్ని వివరించారు. కళాశాల ఆవరణలో పాముల వల్ల సమస్య తలెత్తిన ప్రతిసారి క్షణాల్లో స్పందించి సమస్య పరిష్కరిస్తున్న సంతోష్, కార్పొరేషన్ కమిషనర్ కు అధ్యాపకులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.



# పెంచిన ఫీజులను తగ్గించాల్సిందే.. రోడ్డెక్కిన డిగ్రీ విద్యార్థులు

సత్యమేవ జయతే – హనుమకొండహనుమకొండ : కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు పెంచిన ఫీజులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు రోడ్డెక్కారు. హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ జంక్షన్‌లో రోడ్డుపై బైఠాయించి వెంటనే పెంచిన డిగ్రీ ఫీజులను తగ్గించాలని అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు పాత పద్ధతిలోనే ఫీజులు రిజిస్ట్రేషన్‌కు రూ.80, ఇతరాంతర యూనివర్సిటీ ఫీజు లాంటివి రూ.1300 తీసుకునే వారన్నారు. ఇప్పుడు కూడా అదే పద్ధతిలో తీసుకుకోవాలన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదువును అభ్యసిస్తారన్నారు. వారికి అంతపెద్ద మొత్తం యూనివర్సిటీ పెంచిన రూ.3,250 ఫీజులు కట్టలేని కుటుంబాలు ఉంటాయని, తక్షణమే యూనివర్సిటీ ఫీజులు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఫీజులు తగ్గించకపోతే పెద్దఎత్తున విద్యార్థులతో యూనివర్సిటీ పరిపాలన భవనం ముట్టడిస్తామని హెచ్చరించారు.



కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు చెట్టుపల్లి శివకుమార్, కార్యదర్శి ఉల్లే రావుబాన్ని, రాజ్‌కుమార్, నాగరాజు, కార్తీక్, శ్రీరామ్, చరణ్, మహేష్, పవన్, సునీల్, శ్రావణ్, యశ్వంత్, గణేష్, శ్రీనాథ్, కీర్తన, లయకరి, నీస్, నవ్య, శృతి, యశ్వంతి, శాలిని, రవళి, బిందు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై విచారణ : మంత్రి కొండా సురేఖ

సత్యమేవ జయతే – వరంగల్

వరంగల్ : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై విచారణ జరిపి అనర్హులపై చర్యలు తీసుకుంటామని దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం శివనగర్‌లోని ఓ కన్వెన్షన్ హాలులో తూర్పు నియోజకవర్గంలోని కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రూ.5,30,61,480, సీఎం రిలీఫ్ ఫండ్ రూ.35,37,700 విలువ కలిగిన చెక్కులతోపాటు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్దిదారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రూ.200 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. ఇప్పటికే అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశామన్నారు. అలాగే త్వరలోనే వరంగల్ కలెక్టరేట్ కార్యాలయం సముదాయాన్ని ప్రారంభిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సోమిశెట్టి ప్రవీణ్, దిడ్డి కుమారస్వామి, వేల్పుగొండ సువర్ణ, బైరబోయిన ఉమ, పోశాల పద్మ, చింతాలకు అనిల్, కావేటి కవిత, పల్లం పద్మ, గుండు చందన, పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్, నాయకులు పగడాల సతీష్, శ్రీరాం రాజేష్, చకినాల రజని, మంద అక్షిత్ పటేల్, బత్తుల నవీన్, యుగేందర్‌గౌడ్, రేణుకుంట్ల శివ, ఎండీ చాంద్‌పాషా, డీఆర్వో విజయలక్ష్మి, ఖిలావరంగల్, వరంగల్ తహసీల్దార్లు ఎండీ ఇక్బాల్, టీ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# చాపల శ్రీనివాస్ ముదిరాజ్ కు వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్.పదవి....

**. రెండు సంవత్సరాలు గా ఖాళీగా ఉన్న మార్కెట్ కమిటీ.**

**చాపల శ్రీనివాస్ ముదిరాజ్ దక్కిన చైర్మన్ పదవి..**

**త్వరలో ప్రమాణ స్వీకారం :**

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ని రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసింది. గత రెండు సంవత్సరాలు గా చైర్మన్ పదవి ఉండగా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి ప్రధాన అనుచరుడు చాపల శ్రీనివాస్ ముదిరాజ్ ను నూతన వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన సంగతి తెలిసింది. సంవత్సరం కాలం పాటు చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద పెద్ద నాయకులతొ కలిసి ఫైరావీలు చేశారు.పలువురు చాలా ప్రయత్నం లు చేశారు.వికారాబాద్ బీసీ ముదిరాజ్ చాపల ముదిరాజ్ కు వికారాబాద్ మార్కెట్ కమిటీ ఇవ్వడం తొ త్వరలో మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకరం జరుగుతుంది.



## ఆకుకూరలు, పండ్లలో అనేక పోషక విలువలు : సిడిపిఓ పద్మ



సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : తాజా ఆకుకూరలు, పండ్లలో అనేక పోషక విలువలు ఉంటాయని సిడిపిఓ పద్మ అన్నారు. నిజామాబాద్ జిల్ల3ఆ పొతంగల్ మండలంలోని సాయిబాబ ఫంక్షన్ హాల్‌లో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ పద్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..స్థానికంగా లభించే కూరగాయలు, పండ్లు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా మహిళలలో రక్తహీనత రాకుండా బలమైన పోషకాహారాన్ని, ఆరోగ్యం జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణిలకు, బాలింతలకు ఇచ్చే పౌష్టికాహారం తీసుకావాలని సూచించారు.

మహిళలు పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నిత్యం యోగ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని యోగ ప్రాముఖ్యతపై జ్యోతి వివరించారు. ఈ సందర్భంగా గర్భిణిలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చందర్, హెల్త్ సూపర్‌వైజర్లు సుజాత, సావిత్రి, సునీత, పోషణ కొ అర్డి నేటర్ నరేష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు కొమరవ్వ, శ్రీలత, వెంకటరమణ, అంగన్వాడీ టీచర్లు, కల్పన, బాల లక్ష్మి, సుజాత, స్వరూప, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ కోసం రూ. 15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన లైన్‌మెన్



సత్యమేవ జయతే – నాగర్‌కర్నూల్‌నాగర్‌కర్నూల్ : నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ అవినీతి అధికారి ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. జిల్లాలోని వంగూర్ మండలం మాచినోనిపల్లి గ్రామం టీజీఎస్‌పీడీసీఎల్‌కు చెందిన లైన్‌మెన్ తోట నాగేంద్ర మంగళవారం రూ.15 వేలు లంచం తీసుకుంటూ చిక్కాడు. వ్యవసాయానికి సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం రైతులు లైన్‌మెన్‌ను సంప్రదించగా లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధిత రైతు మహబూబ్‌నగర్ పరిధిలోని ఏసీబీని ఆశ్రయించగా మంగళవారం అధికారులు పట్టుకున్నారు. అవినీతికి పాల్పడ్డ లైన్‌మెన్‌పై కేసు నమోదు చేసి నాంపల్లి ఏసీబీ కోరట్టులో ప్రవేశపెట్టామని అధికారులు వివరించారు.

ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అవినీతికి పాల్పడే వారి సమాచారాన్ని ఏసీబీ టోల్ ఫ్రీ 1064 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. వాట్సప్ నంబర్ 9440446106కు తెలంగాణ ఏసీబీ ఫేస్‌బుక్, ట్విట్టర్ ద్వారా గాని ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు.

## వెలమలు,రెడ్లు,కమ్మలు,భారతదేశం అభివృద్ధి చెందకుండా అడ్డుకుంటున్నారు..అంబని బసయ్య..ముదిరాజ్ :

సత్య మేవ. జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం...తెలంగాణలో, కోట్లఎకరాలభూములు ,రెడ్లు,వెలమలు,కొంతమంది ముస్లీంలు,నిజాం నవాబు నుండి వాళ్ళ పేర్లమీద పట్టా వ్రాసుకొని,రాజకీయాలు చేస్తూ, అధికారం చెలాయిస్తూ,బీసీ లను అధికారానికి,రానియడం లేదు,రిజర్వేషన్లు,ఇవ్వకుండ అడ్డుపడుతున్నారు.యెట్లా?ఒక్కసారి ,చరిత్రను పరిశీలించండి,1948 సెప్టెంబర్17,తెలంగాణ భారత్ లో విలీనం జరిగింది.హైదరాబాద్ రాజ్యం నిజాం కాలంలో 1948 కంటేముందు,1774 నుండి16 జిల్లాల తో ఉన్నది,అప్పుడు భూమి నిజాం నవాబుల పేరుమీద 27756000,అక్షరాల రెండుకోట్ల దెబ్బైఏడు లక్షల యాభై ఆరువేలయేకరాలు,విలీన జరిగినప్పుడు,8,జిల్లాలు,కర్ణాటక,మహా రాష్ట్ర లో కలిపినారు,అప్పుడు భూమి కూడా13756000.ఒక కోటి ముప్పై ఏడు లక్షల యాభై ఆరు వేల ఎకరాలు,పోయింది.మిగతా 14000000.ఒక కోటి నలుపై లక్షల భూమి,తెలంగాణ లోవున్నది,నిజాం నవాబు 10000000.ఒక్క కోటి ఎకరాల భూమి,రెడ్ల,వెలమ,కొంత ముస్లీం ల పేర్ల మీద జాగీర్ దార్లుగా పేరుపెట్టి అట్లా,1500 మంది జాగీర్ దార్లు గా వాళ్ళ పేర్ల మీద ఒప్పందం చేసినాడు,ఇవి నవాబులవే కానీ,జాగీర్ దారుగా ఉన్న రెడ్లు,భూములు రైతులకు కౌలుకు ఇచ్చి వచ్చిన కౌలు,25% నిజాం కు కట్టాలని 75% వీళ్ళు తీసుకుంటారు అని,ఒప్పందం తో వ్రాసుకొని ఉన్నారు,అట్టి భూములు(1)గద్వాల సమస్తానం(2)కొల్లాపూర్ సమస్తానం(3) కరీం నగర,విశ్వనాథ్ రామ్ చందర్ రావు 5 లక్షల ఎకరాలు,(4)విష్ణు రామ్ చందర్ రెడ్డి వేల ఎకరాల ఉండెను, ఈ భూములు జాగీర్ దారులవా,అంటే కావు.40 లక్షల ఎకరాలు నిజాం పేరు మీద ఉండెను,ఎప్పుడైతే 1948 లో తెలంగాణ విలీనం జరిగిందో,మొత్తం భూములు భారత్ ప్రభుత్వం అధీనం లో పోవాలి కదా,1949,డిమాలీస్ యాక్ట్ భూములు పేదలకు పంచాలనీ ఈ యొక్క యాక్టు,భారత్ లోవీలినం జరిగిన తదుపరి హైదరాబాద్ స్టేట్ ఏర్పడ్డది,మొదటి ముఖ్యమంత్రి గా బూర్గుల రామకృష్ణ రావు,(వెలమ) అయినాడు ఈ యన కూడ జాగీరు దారు అభాలీస్ యాక్ట్ ప్రకారం భూములు పంచాలి.1956 వరకు భూములు పంచలేదు,ఆ సమయంలో కొండ వెంకట రంగారెడ్డి ,రెవెన్యూ మంత్రి అడగడం జరిగింది.ఎందుకు?వెలమవర్గానికే ఎక్కువభూములు ఉన్నాయి,మారెడ్డి వర్గానికి భూములు చేయాలనిమనుసులోపెట్టుకొని,కచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాలని,కొంత చర్చ జరిగి,మొత్తానికి రెవెన్యూ మంత్రి అయిండు,తు తు మంత్రం అన్నట్లు కొంత భూములు పేదలకు పంచినారు,1956 నుండి 1970 వరకు మిగిలి ఉన్న భూములన్నీ రెడ్ల పేర్లమీద చేసినారు,అప్పుడే1955,1956,భూముల పహానీలు తయారు చేసినాడు.జాగీర్ ధారుల వ్యవస్త నుండి భూస్వామ్యా వ్యవస్థగా మారింది.1970 లో పి వి నరసింహ రావ్ (బ్రాహ్మణ)ముఖ్య మంత్రి అయినాడు,ఇందిర గాంధీ పీఎం గా ఉన్నది.అపుడు భూ సీలింగ్ యాక్ట్ (భూ పరిమితి చట్టం)చెయ్యాలని అడిగినాడు,ఇందిరాగాంధీ సరే అన్నది.అప్పుడు 11 రకాలుగా,భూములను తయారు చేసినారు,నీరుతో నీ పండిస్తే15 ఎకరాలుఒక రకం భూమి,రెండు పంటలు పండిస్తే10 ఎకరాలు,అట్లా విభజించి,గరిష్ఠంగాఒక్క కుటుంబానికి 54 ఎకరాలు మాత్రమే ఉండాలి,మిగతా భూములు ప్రభుత్వం తీసుకుని పేదలకు పంచుతుంది, అని అసెంబ్లీలో బిల్లు పెట్టినాడు,స్పీకర్ గా,పిడుతల రంగారెడ్డి ఉన్నాడు.ఇది ఇందిరమ్మ పథకం అన్నట్లుగా గట్టిగా %జవీ% పీవీ నర్సింహం రావు చెప్పినాడు,అప్పుడు అసెంబ్లీ లో ఉన్నవాళ్ళు అందరూ,వెలమ,రెడ్లు,స్పీకర్ కూడా రెడ్డి అందరూ మంత్రులు కూడ బలుకు కొని,ఒక రోజు చర్చ జరుగగా, నేను ఈ బిల్లును ఆమోదించను అని,మరు నాడు అసెంబ్లీకి రాలేదు(డుమ్మ)అప్పుడు డిప్యూటీ స్పీకర్ గా ఉన్న జగన్నాధ రావ్ ముదిరాజ్ స్పీకర్ గా కూర్చొని,భూ పరిమితి బిల్లు పాస్ చేసినాడు,కోట్ల రూపాయలను బిల్లు వద్దని వెలమ,రెడ్లు, ఇయా చూపినారూ ఐన బిల్లు పాస్ చేసి తీరినాడుఒక ముదిరాజ్ బిడ్డ.పీవీ నరసింహ రావు బ్రాహ్మణ తన భూమి సైతం మొదటనే 1 200 ఎకరాలు ఉంటే అందులోనుండి500 ఎకరాలు,పేదలకు పంచినాడు,బిల్లు పాస్ ఐన తరువాత భూములు లక్షలు,వేల ఎకరాలు ఒక్కొక్కరికి ఉన్నాయి కదా, అట్టి భూములు పేదలకు చట్ట ప్రకారం ఇవ్వాలి,కానీ వాల భార్యల పేరుమీద,అక్క పేరు,చెల్లెపేరూ,మామ పేరు,జీతగాళ్ల పేర్లమీద,చుట్టాలు,బంధువులు,పిల్లల పేర్ల మీద,చివరికి, ఉంపుడు గతెల పేర్ల మీద భూములు పట్టాలు చేసుకున్నారు,అందుకే గద్దరు పాట వ్రాసినాడు,కుక్క,పేరున, నక్కపెరున లెక్కలు వ్రాసి చూపించినారురా అన్నాడు.ఇప్పటికీ వెలయేకరాలు బినామీల పేర్లతో ఉన్నాయి భూములు,ఇట్టి భూములపైన ఏ రెడ్డి కోర్టులో పిటిషన్ వెయ్యడం లేదూ,దొంగ కుట్రలతో బీసీ ల రిజర్వేషన్ లను వద్దని కోర్ట్ లో 1966,లోఅనంత రామన్ కమిషన్1981లో,మురళీధర్ రావు కమిషన్ ఈ కమిషన్ ఆధారంగా ఎన్ టీ రామరావు బీసీ లతో నీ సీఎం అయిం డు కనుక,కమిషన్ రిపోర్టు ప్రకారం బీసీ లకు 44% ఆగ్ర కులాల వారు,చెప్పులు, చీపురు కట్టల తో రోడ్ల మీద విపరీతంగా అల్లర్లు సృష్టిస్తే కోర్టు కొట్టివేసింది,1991 బీపీ మండల కమిషన్ రిపోర్టు ప్రకారం,వి పి సింగ్ ప్రధాన మంత్రి పార్లమెంటులో బీసీ లకు రిజర్వేషన్ లు ఇస్తే దేశం అన్ని రాష్ట్రాలలో అగ్రకులాలవారుచదువులేని బీసీ భానీసలతోనే ఆత్మ హత్యల దాంక అల్లర్లు సృష్టించి బీసీ ల ఆత్మగా తు క ఉద్యమాలు చేసి రద్దు చేయించారు,2025 లో కూడ 42% బీసీ ల రిజర్వేషన్ లను రెడ్డి లు రద్దు చేఉంచారు,భారతదేశం ప్రపంచంలోఅభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరాలంటే కొంత మంది మాత్రమే అభివృద్ధి చెందితే సరిపోదు,దేశం లో ఉన్న సగటు ప్రజలందరూ,రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా,సమానంగా ఉన్నప్పుడే దేశం అభి వృద్ధి చెందినట్లు అని వెలమలు,రెడ్లు,కమ్మలు అగ్రవర్ణాలు తెలుసుకోవాలంటూ న్నారు బీసీ లు.అంతే గాని అణగారిన వర్గాలను,బీసీ ల రిజర్వేషన్ అడ్డు కోవడం అంటే దేశాభివృద్ధిని అడ్డుకోవడం అవుతుందని తెలుసుకోవాల్సివుంది.బీజేపీ బీసీ ల జనగణన చేయడం లేదు,గతం లోకాంగ్రెస్ బీసీ ల జనగణన చేయలేదు,78 సవంత్సరాలు బీసీ లను ఓట్ల కొరకు వాడుకున్నారే తప్ప జనాభా లెక్కలు తేల్చడం లేదు కనుక, అందుకే బీసీ సంఘలన్నీ ఒక జే ఏసీ గా ఏర్పడ్డారు ఈ సారి బీసీ ల ఉద్యమ పోరాటాలు బీసీ ల జనాభా జనగణన అయ్యేంత వరకు వెనుకకు మల్లె ప్రసక్తే లేదంటూ శపథం పట్టినారు..

# రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్ హనుమంతరావు

**రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్ హనుమంతరావు**

**- బీబీనగర్ తాసీల్దార్ కార్యాలయం, పీహెచ్‌సి సబ్ సెంటర్ల ఆకస్మిక తనిఖీ**

**- మండల సర్వేయర్, ఏంఎల్‌ఎచ్‌పికి మెమో జారీ**



సత్యమేవ జయతే – ఉమ్మడి నల్గొండ ఉమ్మడి నల్గొండ : భూ భారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం బీబీనగర్ తాసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయానికి వచ్చిన పలువురి దరఖాస్తుదారులతో మాట్లాడి జనన, మరణ ధృవీకరణ పత్రాలు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు వెంటనే జారీ చేయాలని ఆదేశించారు. సాదాబైనామా పరిష్కారానికి నోటీసులు ఇచ్చామన్నారు. ప్రభుత్వ భూముల విషయంలో క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. మండలంలో సర్వే కోసం దరఖాస్తులు ఎక్కువగా ఉండటం, సర్వే చేయడానికి, ఎక్కువ సమయం తీసుకోవడం, సర్వే చేసిన వాటిలో ఎక్కువ రిజెక్ట్ చేయడం వంటివి తన దృష్టికి వచ్చాయని, సర్వేయర్‌కు మెమో జారీ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించగా అధికారులు సర్వేయర్‌కు మెమో జారీ చేశారు.

అనంతరం పోషన్ అభియాన్‌లో భాగంగా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పోషణమాసం కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మించాలనే ఉద్దేశంతో పోషణమాంసం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. గర్భిణిలు మంచి పౌష్టికాహారం తీసుకోవడం, రోజూ యోగా, ధ్యానం చేయడం వల్ల సాధారణ ప్రసవాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. దానివల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌కి రోజు గర్భిణిలు వచ్చి సెంటర్‌లో ఇచ్చే బలమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. పిల్లలు పుట్టిన తర్వాత కూడా పిల్లలకు ఇచ్చే బాలామృతం తినిపించడం వల్ల బిడ్డ ఎదుగుదల బాగుంటుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లో కనీసం 20 మంది పిల్లలు ఉండేలా చూడాలన్నారు.

**– ఏంఎల్‌ఎచ్‌పికి షోకాజ్ నోటీస్ జారీ**

బీబీనగర్ మండలం గూడూరు పల్లె దవాఖానను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేయగా తాళం వేసి ఉండడంతో ఎంఎల్‌ఎచ్‌పికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. కలెక్టర్ వెంట తాసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, డీటీ భగత్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

## రీజినల్ రింగ్ రోడ్ బాధితుల సంచలన నిర్ణయం - జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో రైతు నేత కృష్ణారెడ్డి పోటీ!





సత్యమేవ జయతే – వికారాబాద్ జిల్లా / నవాబుపేట్, అక్టోబర్ 14 :రీజినల్ రింగ్ రోడ్ (ట్రిపుల్ ఆర్) ప్రాజెక్టు కోసం భూములు కోల్పోతున్న రైతులు సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారు. తమకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, న్యాయం సాధించడమే లక్ష్యంగా ట్రిపుల్ ఆర్ బాధితుల జేఏసీ చైర్మన్ కృష్ణారెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. మంగళవారం నాడు పులుసుమామిడి గ్రామ సమీపంలో జరిగిన భారీ రైతు సమవేశంలో రైతుల సమక్షంలో ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. ఇది కేవలం రాజకీయ పోటీ కాదు, "రైతు హక్కుల పోరాటం"లో భాగమని కృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

**"పోరాటమే లక్ష్యం, గెలుపు కాదు "**

కృష్ణారెడ్డి మాట్లాడుతూ, అధికార కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "రైతులు కాంగ్రెస్‌కు ఓటు వేసినా న్యాయం జరగలేదు. భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుంటున్నారు. మా లక్ష్యం అధికార పార్టీ అభ్యర్థిని ఓడగొట్టడం – దీని ద్వారా రైతుల ఆవేదనను ప్రభుత్వానికి తెలియజేయడం," అని ఆయన అన్నారు.

"రైతుల భూములపై డేగలు వాలితే, మేము నిర్లక్ష్యంగా ఉండం. ప్రభుత్వానికి రాజకీయంగా బుద్ధి చెప్పడమే మా లక్ష్యం," అని ఆయన హెచ్చరించారు.

**అలైన్‌మెంట్ మార్పులపై ఆందోళన**

సమావేశంలో రైతులు అలైన్‌మెంట్ మార్పులపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో రెండు సార్లు అలైన్‌మెంట్ ఇచ్చారని, ఇప్పుడు మూడవ అలైన్‌మెంట్ అవసరం లేదని రైతులు ప్రశ్నించారు. కొత్త మార్పుల వలన ప్రభుత్వ భూములు కాకుండా పట్టా (ప్రైవేట్) భూములు ఎక్కువగా ప్రభావితమవుతున్నాయని తెలిపారు. దీంతో వేలాది మంది పేద రైతులు నిరాశ్రయులవుతున్నారని ఆవేదన వ్యక్తమైంది.

**ముఖ్యమంత్రికి హెచ్చరిక**

ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ గట్టిగా హెచ్చరించారు – "మా రైతుల నోట్లో మన్ను పోస్తే, నీ ఇంట్లో మన్ను పోస్తాం!" అంటూ తీవ్రంగా స్పందించారు. ఇది కేవలం హెచ్చరిక కాదని, రాజకీయంగా కూడా ప్రతీకారం తప్పదని ప్రకటించారు.

**రైతుల ఏకగ్రీవ నినాదం: "ట్రిపుల్ ఆర్ వద్దు !"**

సమావేశం అంతటా "ట్రిపుల్ ఆర్ వద్దు! మా భూములు మాకే కావాలి!" అనే నినాదాలు మార్మోగాయి. తమ భూములను కాపాడుకునేందుకు ప్రాణాలను అర్పించడానికైనా సిద్ధమని రైతులు తెలిపారు. అవసరమైతే నిరాహార దీక్షలు, నిరసన ర్యాలీలతో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

**రాజకీయ ప్రకంపనలు**

ట్రిపుల్ ఆర్ బాధితుల ఈ నిర్ణయం తెలంగాణ రాజకీయ వాతావరణంలో ప్రకంపనలు సృష్టించింది. రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కృష్ణారెడ్డి పోటీ రైతు ఉద్యమానికి కొత్త దిశగా మారుతుందా? అధికార కాంగ్రెస్‌పై ఎంత ప్రభావం చూపుతుందో అన్న ఆసక్తి పెరుగుతోంది.

## పాకిస్థాన్ మరోసారి దాడికి ప్రయత్నం చేయవచ్చు: లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్

పాకిస్థాన్ మరో దాడికి ప్రయత్నించే అవకాశం ఉందని వెస్టర్న్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్ కటియార్ హెచ్చరించారు. జమ్ము కశ్మీర్‌లో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ తరహాలో పాకిస్థాన్ మరో దాడికి ప్రయత్నిస్తే భారత్ నుంచి తీవ్ర ప్రతిస్పందన ఉంటుందని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా గట్టిగా బదులిచ్చినప్పటికీ పాకిస్థాన్ తన వైఖరిని మార్చుకోవడం లేదని విమర్శించారు.పాకిస్థాన్ ప్రతి కదలికపై దృష్టి సారించామని మనోజ్ కుమార్ వెల్లడించారు. ఈసారి అలాంటి దుశ్చర్యకు పాల్పడితే మనం ఇచ్చే సమాధానం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. పాకిస్థాన్ దుందుడుకు చర్యలకు పాల్పడితే ఈసారి గట్టి గుణపాఠం చెబుతామని భారత సైన్యం గత నెలలోనే స్పష్టం చేసింది.ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్‌కు సమీపంలో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన విషయం తెలిసిందే.

# రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ధాన్యాన్ని తేవాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి



సత్యమేవ జయతే – నల్గొండ

నల్గొండ : రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి సహకరించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం ఆమె కనగల్ మండలం, దోరేపల్లిలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. దోరేపల్లి కొనుగోలు కేంద్రానికి పెద్ద మొత్తంలో ధాన్యం వచ్చేందుకు అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రానికి విశాలమైన స్థలాన్ని చూడాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు వారి కళ్ళంలోనే ధాన్యాన్ని ఆరబెట్టి ఎలాంటి తాలు, తరుగు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, తద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలన్నారు.

రైతులు అకాల వర్షాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వర్ష సూచన ఉన్నందున ప్రతిరోజు ధాన్యంపై టార్పాలిన్లు కప్పి ఉంచాలన్నారు. తగినంత తేమ శాతం వచ్చిన తర్వాతనే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్వాహకులు ప్రతిరోజు తేమ శాతం వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే సీరియల్ నంబర్ ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని, తేమ ఎక్కువగా లేకుండా ధాన్యాన్ని కొనాలని నిర్వాహకులకు సూచించారు. కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి, ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, తాసీల్దార్ పద్మ ఉన్నారు.

సత్యమేవ జయతే



# నల్లమలలో జంగిల్ సఫారీ..

# అందమైన అడవులు, వన్యమృగాలు.. ఇంకెన్నో అద్భుతాలు






నల్లమల అడవి సుమారు 10 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో కృష్ణా -పెన్నా నదుల మధ్య ప్రాంతంలో విస్థరించి ఉంటుంది.తూర్పు కనుమలలో నల్లమల అడవులు ఒక భాగం. పల్నాడు జిల్లా లోని గుత్తికొండ నుండి నల్లమల అడవులు ప్రారంభమౌ తాయి. నల్లమల మధ్యభాగం లోని నాగార్జునసాగర్ - శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ దేశంలోనే రెండవ అతిపెద్ద పులుల అభ్యయారణ్యం. దీనిపరిధి సుమారు 3 వేల ఐదు వందల చదరపు కిలోమీటర్లు. ఇక్కడ దాదాపుగా 73 వరకు పులులు వందల సంఖ్యలో చిరుత పులులు,ఎలుగుబంట్లు ఉన్నాయని ఫారెస్ట్ అధికారులు తెలియజేశారు. నల్లమలమరోవైపు నల్లమల అభయారణ్యంలో జీవ వైవిధ్యంపై శాస్త్రవేత్తల పరిశోధనలు జరుపుతున్నారు. సున్నిపెంటలోని బయోడైవర్సిటీ కేంద్రంగా ఈ పరిశోధనలు సాగుతున్నాయి. గత కొంత కాలంగా నల్లమలలో వన్యప్రాణుల సంతతి పెరుగుతూ వస్తోంది. దట్టమైన అడవులు కూడా విస్తరిస్తున్నాయని రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచం లో మరెక్కడా లేనటువంటిది,కేవలం నల్లమల అడవులలో మాత్రమే కనిపించే అరుదైన మూషిక జింక నల్లమల అడవుల ప్రత్యేకం.ఇవి మూడు సెంటీమీటర్ల నుండి ఎనిమిది సెంటీమీటర్ల వరకు పెరుగుతాయి.రెండు నుండి మూడు కిలోలు మాత్రమే బరువు పెరుగుతాయి.వీటిని అధికారులు అంతరించిపోయిన జాతిగా నమోదు చేశారు.ఐతే అనూహ్యంగా గడచిన ఐదేళ్ళలో తొలిసారి మూషిక జింకలను మళ్ళీ గుర్తించారు.ఇంకా జింకలు ,కణితి లు, సాంబార్ డీర్ లు ,దుప్పులు ,కొండగొర్రెలు ఇక్కడ ఆవాసం ఏర్పరచుకొన్నాయి. నల్లమలలో అత్యంత అరుదైన శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, అరుదైన జాతికి చెందిన గద్ద లను ,వందలాది రకాల సాలీడు లను మరెన్నో రకాల అరుదైన కీటకాలను శాస్త్రవేత్తలు నల్లమల అభయారణ్యంలో కనుగొన్నారు.వీటిలో మెటోక్రొమాస్టిస్ నైగ్రోఫి యొరేటో, మారస్ శ్రీశైల యెన్సిస్(సాలీడు), నాగార్జునసాగర్ రేజర్(పాము), స్లెండర్ కోరల్ స్నేక్ (పాము), ఫ్రీనికస్ ఆంధ్రాయెన్సిస్(సాలీడు), పోయిసిలోథీరియా నల్లమలైయెన్సిస్(సాలీడు), సిరాప్టిరస్ లాటిప్స్ (కీటకాలు), డారిస్తీన్స్ రోస్ట్రాటస్(గొల్లభామ), శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, టు స్పాటెడ్‌బార్బ్ అనే అరుదైన చేప, నీటి పిల్లులు, కొండ గొర్రెలు ముఖ్యమైనవి. నల్లమలలో మొత్తం సుమారు 55 క్షీరద జాతులు,200 పైగా పక్షుల రకాలు, 18 రకాల ఉభయచర జీవులు, సరీసృపాలు, లక్షకు పైగా కీటక జాతులు ఉన్నాయి.ఇంతటి సుందరమైన నల్లమలలో విహరించి సందర్శకులకు అడవుల ప్రాముఖ్యత పర్యావరణ పరిరక్షణ గురించి తెలుసుకోవడం తో పాటు వారికి వినోదం , విజ్ఞానం కూడా అందించాలనే లక్ష్యంతో అటవీ శాఖ, ఆంధ్రప్రదేశ్ ఎకో టూరిజం సంయుక్తంగా ఏర్పాటు చేసిందే తుమ్మలబయలు లోని జంగిల్ సఫారీ. జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు. ఆరుగురికి కలిపి ప్యాకేజీ ధర రూ.2400గా ఉంది. సందర్శకులు ఆన్ లైన్ లో గానీ,ఆఫ్ లైన్ లో గానీ టికెట్లు పొందవచ్చు.

జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు.నల్లమల లో జంగిల్ సఫారి.అడవులు,అడవి జంతువుల గురించి వినడమే తప్ప ప్రత్యక్షంగా చూడాలని కలలు కనే వారి కోసం ఏ.పి ఫారెస్ట్ అండ్ ఏ.పి ఎకో టూరిజం శాఖలు సంయుక్తంగా దోర్నాల-శ్రీశైలం రోడ్డులోని తుమ్మలబయలు వద్ద జంగిల్ సఫారీని ప్రారంభించింది. రెండు గంటల పాటు సాగే ఈ సఫారీలో ఎన్నో మధురస్మృతులు మీ సొంతం చేసుకోవచ్చు.పెద్ద పులి మీ ప్రక్కనుండే వెళ్ళొచ్చు, చిరుత పులి మీ వాహనం పై దూకవచ్చు, ఎలుగు బంటి వెక్కిరించవచ్చు,మూషిక జింక మురిపించవచ్చు. అంతటి అద్భుత అవకాశాన్ని మీకు కల్పిస్తుంది తుమ్మలబయలు లోని నల్లమల అడవులు జీవవైవిధ్యానికి చిరునామ. ఎత్తైన కొండలు, పాతాళాన్ని తలపించే లోయలు ,మహావృక్షాలు, ఔషద మొక్కలు,పచ్చికబయళ్ళు, పారే శెలయేళ్ళు, వన్యప్రాణులు, కరమృగాలు, పక్షులు ,కీటకాల తో పాటు వేలాది జీవజాతులతో అలరారే అందమైన అడవి.

# మెదక్ కోట చరిత్ర ప్రసిద్ధమైనవి



మెదక్ కోట ఒక వారసత్వ నిర్మాణం మరియు మెదక్ పట్టణం యొక్క ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణ. ఈ కోట తెలంగాణ ప్రాంతంలో చారిత్రక మరియు నిర్మాణ ప్రాముఖ్యతను కలిగి ఉంది. మెదక్ కోట ఒక కొండ పైభాగంలో గూడు కట్టుకునే భారీ నిర్మాణం.ఈ అపారమైన కోట సుమారు 800 సంవత్సరాల క్రితం మెదక్ లో నిర్మించబడింది, ఇది అప్పటి జిల్లాకు ప్రధాన కార్యాలయంగా ఉంది. ఈ కోట దాని విలక్షణ నిర్మాణంతో ఒకరి దృష్టిని కలిగి ఉంది .12 వ శతాబ్దంలో కాకతీయ పాలకుడు ప్రతాపా రుద్ర హయాంలో ఈ కోట నిర్మించబడింది మరియు దీనిని మొదట తెలుగులో 'మెతుకుదుర్గం' అని పిలిచేవారు. ఇది కాకతీయులకు మరియు తరువాత కుతుబ్ షాహిలకు కమాండ్ పోస్టుగా పనిచేసింది. ఈ కోటలో కుతుబ్ షాహిస్ నిర్మించిన ప్రాంగణంలో 17 వ శతాబ్దపు మసీదు, అలాగే ధాన్యాగారాలు ఉన్నాయి.

**ముఖ్యాంశాలు**

మీరు ఈ అందమైన కోట పైభాగానికి చేరుకోవాలనుకుంటే, 500 కంటే ఎక్కువ మెట్లు మీ కోసం ఎదురుచూస్తున్నందున మీరు మీ శక్తిని పెంచుకోవాలి. ఇది భూమట్టం నుండి సుమారు 90 మీటర్ల ఎత్తులో మరియు కొండ ప్రాంతంలో 100 ఎకరాలలో విస్తరించి ఉంది.మెదక్ కోటలో మూడు ప్రధాన ద్వారాలు ఉన్నాయి, అవి "ప్రథమ ద్వారం", "సింహా ద్వారం", ఈ ప్రవేశ ద్వారాల పైభాగంలో రెండు స్నార్లింగ్ సింహాలను కలిగి ఉంది, అయితే "గజద్వరం" లేదా ఎలిఫెంట్స్ ప్రవేశంలో రెండు ఏనుగులు గంభీరంగా ఇంటర్‌లాక్ చేయబడిన శిల్పం ఉన్నాయి.

ప్రధాన ద్వారం గొప్ప పాలకుడు శ్రీకృష్ణ దేవరాయ నిర్మించిన విజయనగర సామ్రాజ్యం యొక్క చిహ్నం అయిన డబుల్ హెడ్ "గండభేరుండం" ను కలిగి ఉంది. ఇక్కడ, ఒక 17 వ శతాబ్దపు ఫిరంగిని గుర్తించవచ్చు, ఇది 3.2 మీటర్ల పొడవు, దానిపై త్రిశూలం చెక్కబడి ఉంటుంది.ఈ కోట సహజ స్థలాకృతిని ఉపయోగించుకుంటుంది, ఎందుకంటే రాతి ఉపరితలం సహజ రక్షణను అందిస్తుంది. పురాతన మెదక్ కోటలో ఒక చిన్న సరస్సు, బారక్(సిపాయిలు ఉండే శాల)మరియు గిడ్డంగి కూడా ఉన్నాయి.

**ఎలా చేరుకోవాలి**


మెదక్ కోట మెదక్ పట్టణంలో ఉంది, ఇది హైదరాబాద్ నుండి రహదారి ద్వారా చేరుకోవచ్చు, ఇది దాదాపు 96 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది హైదరాబాద్ నగరం నుండి ఒకటిన్నర గంటల ప్రయాణంలో చేరుకోవచ్చు.

**ఎక్కడ ఉండాలి**

మెదక్ వద్ద హరితా వసతి గదులు మెదక్ కోట గోడలకు దగ్గరగా నిర్మించబడ్డాయి, అద్భుతమైన వారసత్వ నేపథ్యం మధ్య అసమానమైన వాతావరణాన్ని అందిస్తున్నాయి. ఇక్కడ చక్కగా నిర్వహించబడుతున్న హరితా హెరిటేజ్ హోటల్ సూట్లు వసతి కోసం ఈ హోటల్‌ను ఎంచుకునే పర్యాటకులకు గరిష్ట సౌకర్యాన్ని అందిస్తాయి.


# హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే..

# ఈ అందమైన దేశాలున్నాయి కదా..!









కొత్తగా పెళ్లైన జంటలు సమ్మర్లో హనీమూన్ వెళ్లాలనుకుంటున్నారా? విదేశాల్లో విహరించాలని ప్లాన్ చేస్తున్నారా.. అయితే ప్రపంచంలోనే ఈ సుందర ప్రదేశాల్లో మీకు నచ్చిన వాటిని సెలెక్ట్ చేసుకోండి.. మీ పార్ట్నర్‌తో రిలేషన్‌ను మరింత స్ట్రాంగ్‌గా మార్చుకోండి..

వేసవిలో హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే.. ఈ అందమైన దేశాలున్నాయి కదా..!

నూతన వధూవరులు లేదా జంటలు వేసవిలో విదేశీ టూర్ ప్లాన్ చేస్తున్నట్లయితే ఇక్కడ పేర్కొన్న దేశాలను ఒకసారి పరిశీలించండి. ఈ దేశాల్లో మీ ఏకాంతానికి లోటుండదు. అలాగే అవి మీ ప్రియమైనవారితో పాటు మిమ్మల్నీ మంత్రముగ్ధులను చేస్తాయనడంలో సందేహం లేదు. అక్కడి సందర్శనా స్థలాలు, ఉత్కంఠభరితమైన సహజ దృశ్యాలు, రోమన్ ఆర్కిటెక్చర్, శృంగారభరితమైన ప్రదేశాలు మిమ్మల్ని మరింత రెచ్చగొడతాయి. ఆ దేశాలేవో ఇక్కడ చూద్దాంపదండి.

ఇటలీ..ప్రపంచంలోని అత్యంత శృంగారభరితమైన గమ్యస్థానాల్లో ఇటలీ ఒకటి. ఇది ఐరోపాలోని అద్భుతమైన దేశం కూడా. ఇది నూతన జంటల ఏకాంతానికి తగిన ప్రదేశంగా చెప్పవచ్చు. ఇటలీలోని వెనిస్, మిలన్, ఫ్లోరెన్స్ వంటి అద్భుతమైన నగరాలు శృంగారభరితమైన గమ్యస్థానాలను కలిగి ఉంది.

మీరు భారతదేశం వెలుపల హనీమూన్ గురించి ఆలోచిస్తుంటే తప్పకుండా ఇటలీని ఎంచుకోవచ్చు. అలాగే, మే నుండి సెప్టెంబర్ వరకు ఇటలీని సందర్శించడానికి ఉత్తమ సమయం. దిల్లీ లేదా ముంబై నుండి ఇటలీకి నేరుగా వెళ్లొచ్చు.

గ్రీస్..గ్రీస్..గ్రీస్‌లో సుమారు 6 వేల వరకు అద్భుతమైన దీవులు ఉన్నాయి. వాటిల్లో 227 మాత్రమే నివాసయోగ్యమైనవి. అక్కడి క్రిస్టల్ క్లియర్ బీచ్‌లు, ఎత్తైన పర్వతాలు, బహుసుందరమైన రిసార్టులు, పురాతన శిథిలాలు తప్పకుండా ఆకట్టుకుంటాయి.

దీంతో ఈ ప్రదేశం కొత్త దంపతులకు విహరించడానికి చెప్పుకోదగ్గ విధంగా ఉంటుంది. ఇక్కడ ప్రైవసీ కోరుకునేవారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఇది కూడా మే నుండి సెప్టెంబర్ వరకు సందర్శించడానికి ఉత్తమంగా ఉంటుంది. అక్కడ ఏథెన్స్, పార్థినాన్, మెటియోరా, మ్యూజియాలు, ప్లాకా, టెంపుల్ ఆఫ్ హెఫెస్టస్ ప్రధాన ఆకర్షణలు.

**స్పెయిన్..**

స్పెయిన్..స్పెయిన్ అన్యదేశ బీచ్‌లు, మంచు పర్వతాలు, ఆహ్లాదకరమైన రాత్రులకు ప్రసిద్ధి చెందింది. అక్కడ అనేక సందర్శనీయ ప్రదేశాలను చూడొచ్చు. స్పెయిన్‌లో మీ ప్రియమైనవారితో కలిసి లగ్జరీ హోటళ్లు లేదా రిసార్ట్‌ల్లో విడిది చేస్తే జీవితాంతం గుర్తుండిపోయే మధురక్షణాలు సొంతం చేసుకోవచ్చు. అవి జంటల విడిదికి సరైనవి. స్పెయిన్‌లోని ప్రతి టూరిస్ట్ స్పాట్ అద్భుతమైన డిజైన్, ఆర్కిటెక్చర్‌లు కలిగి ఉంటాయి. ఇది మే నుండి జూలై వరకు సందర్శించవచ్చు. అక్కడ టెనెరిఫే, కానరీ ఐలాండ్, మాడ్రిడ్, టోలెడో, కోస్టా గలీసియా, అలికాంటే ప్రధాన ఆకర్షణలుగా ఉన్నాయి. వాటిని తప్పక సందర్శించండి. (

**స్విట్జర్లాండ్..**

స్విట్జర్లాండ్..ప్రపంచంలోని అత్యంత ఆకర్షణీయమైన విదేశీ గమ్యస్థానాల్లో స్విట్జర్లాండ్ ముందువరుసలో ఉంటుంది. అది అద్భుతమైన ప్రకృతి దృశ్యాలకు, మైమరపించే హిమాలయ పర్వతాలకు ప్రసిద్ధి చెందింది. దీంతో ఇక్కడ హనీమూన్ చేసుకోవాలనుకునే జంటలు చాలా మంది ఉంటారు. అలాగే స్విట్జర్లాండ్ అద్భుతమైన సాహసయాత్రలకు కూడా పేరుగాంచింది. అక్కడ ట్రెక్కింగ్, మౌంటెనింగ్, బైకింగ్ వంటి సాహసాలు చేయొచ్చు.ఇది జూన్ నుండి సెప్టెంబర్ వరకు గొప్ప వీక్షణలను కలిగి ఉంటుంది. చూడాల్సినవాటిల్లో లూసర్న్ మ్యూజిక్ ఫెస్టివల్, జెనీవా, జ్యూరిచ్, లౌసాన్‌ను అస్సలు మిస్ చేసుకోవద్దు.

**లండన్..**

లండన్..ఇంగ్లండ్ రాజధాని లండన్ కొత్త దంపతులకే కాకుండా ఎవరికైనా ఇట్టే నచ్చుతుంది. ఈ నగరం ప్రధానంగా అనేక రోమన్ శైలి భవనాలను కలిగి ఉండటంతో చూడముచ్చటగా ఉంటుంది. ఇది ఏటా 15.3 మిలియన్ల అంతర్జాతీయ సందర్శకులను ఆకర్షిస్తుంది. దీంతో ఇది విదేశీ గమ్యస్థానాల్లో ఎలా ఉంటుందో మీరే అర్థం చేసుకోవచ్చు. లండన్‌ను సందర్శించడానికి మే నుండి అక్టోబర్ వరకు బాగుంటుంది. లండన్‌ను సందర్శించినప్పుడు లండన్ ఐ, టవర్ ఆఫ్ లండన్, బ్రిటిష్ మ్యూజియం, క్రిస్టల్ పార్క్, గోల్డర్స్ హిల్స్ పార్క్ వంటివి చూసి తీరాల్సిందే. ఇవన్నీ కొత్త జంటలకు మంచి వెకేషన్ అందించడమే కాకుండా వారు ఏకాంతంగా గడపడానికి గొప్ప పర్యాటక ప్రదేశాలుగా నిలుస్తాయి

# మనవడు చెప్పిన కిటుకు



'గృహప్రవేశానికి రేపు తాతగారింటికి వెళ్తున్నావు. మామయ్య సాయంత్రం వస్తానని చెప్పాడు. పాఠశాలలో రెండు రోజుల సెలవు అడుగు' తల్లి చెప్పగానే పన్నెండేళ్ళ ప్రశాంత్ ఆనందానికి అవధులు లేకుండా పోయింది. గబగబా పాఠశాలకు బయలుదేరాడు. పాఠశాలకు చేరినప్పటి నుండి పల్లె ప్రయాణం గురించి మిత్రులతో చర్చించడం మొదలు పెట్టాడు. పల్లె అందాలు, పల్లె బంధుత్వాల గురించి వివరించాడు. మిత్రులు కూడా ఆసక్తిగా వినసాగారు. ప్రధానోపాధ్యాయుడితో సెలవు మంజూరు చేయించుకున్నాడు. ఇంటికి వెళ్ళటంతోనే మామయ్య కనిపించేసరికి ప్రశాంత్‌లో మరీ జోష్ పెరిగింది. పరిగెత్తుకుంటూ వెళ్ళి మామయ్య చేతుల మధ్య ఒదిగిపోయాడు. భోజనాలు పూర్తయ్యాయి. మామయ్య పక్కన చేరిన ప్రశాంత్ కబుర్లు చెబుతూనే నిద్రలోకి జారుకున్నాడు. పక్షుల అరుపులతో మేల్కొన్నాడు ప్రశాంత్. అప్పటికే మామయ్య స్నానం చేసివచ్చాడు. ప్రశాంత్ మామయ్యతోపాటు ఫస్ట్ బస్సు ఎక్కేసాడు.

రెండు గంటల ప్రయాణం తరువాత ఇద్దరూ పల్లె చేరుకున్నారు. ప్రశాంత్‌కి అందరూ పలకరింపుల స్వాగతం పలికారు. తరువాత మేడపైకి వెళ్ళాడు. చుట్టూ పొలాలు, పచ్చని పైరు చూడముచ్చటగా కనిపించింది. మనస్సుకు తెలియని ఆనందం కలిగింది. పల్లె ఎంత బాగుంది! అనుకున్నాడు. ఇంతలో పాము, పాము అంటూ గోల వినిపించింది. ఆతృతతో కిందకు దిగిన ప్రశాంత్ అటువైపు వెళ్ళాడు. ఒకతను కర్రతో పామును చంపడానికి వచ్చాడు. ప్రశాంత్ తాతగారు అడ్డుకున్నారు. శుభమా అని గృహ ప్రవేశం చేస్తున్నాం. పాముని చంపొద్దు వారించాడు. అలాగైతే ఎలా? ఇది విషజంతువు. ఇప్పుడు దారి మళ్లించినా ఏదో ఒక రోజు ప్రమాదమే చెప్పాడు కర్ర తెచ్చిన వ్యక్తి. అవి మన నివాసాలపై పడితే మనం ఊరుకోవాలా? వెనుక నుంచి మరో మనిషి వకాల్తా పుచ్చుకుని మాట్లాడాడు. ప్రశాంత్ కల్పించుకుని అవి మన నివాసాల దగ్గరకు రాలేదు. మనమే వాటి నివాసాల దగ్గర ఇల్లు కట్టుకున్నాం. పొలాలన్నీ విషపూరితం చేశాం. అందుకే ఇలా వస్తున్నాయి చెప్పాడు ప్రశాంత్. ఇలా పాములు ఇళ్ళల్లోకి రాకుండా ఉండాలంటే నా దగ్గర ఓ కిటుకు ఉంది ఊరించినట్టు అన్నాడు ప్రశాంత్అందరూ ఏమిటి? అంటూ ముక్తకంఠంతో అడిగారు. సాయంత్రం చెబుతాను అన్నాడు ప్రశాంత్. గృహ ప్రవేశం పూజలు పూర్తయ్యాయి, మరో పక్క భోజనాలు పూర్తయ్యాయి. ఓ పట్నం పిల్లోడా! కిటుకంటూ ఊరించావు, చెప్పకుండా తిరుగుతున్నావు అని అక్కడకొచ్చిన పెద్దలు అడిగారు. మీరందరూ ఆచరిస్తానని మాట ఇస్తే చెబుతాను షరతు పెట్టాడు ప్రశాంత్. నువ్వు చెప్పేది ఆచరించాక ఫలితం రాకపోతే గడుసుగా అడిగాడు అందులో ఒకరు. మీరంతా రైతులు. అందరి ఆకలి తీర్చే నిస్వార్థ పరులు. సంకల్పబలంతో దేనినైనా సాధించగలరు అంటూ ఆచరించవలసిన విధానాన్ని చెప్పాడు ప్రశాంత్. ఇంతేనా... అంటూ తేలిగ్గా అనేశారు పెద్దలు. ఇది చిత్తశుద్ధితో ఆచరించండి. సంవత్సరం పోయాక నేను ఇక్కడకు వస్తాను. పాముల బెడద తగ్గిందని మీరే చెబుతారు. నమ్మకంగా చెప్పాడు ప్రశాంత్. అలాగే అన్నారు. ఆరు మాసాలు గడిచాక తాతగారి నుండి ఓ ఉత్తరం వచ్చింది. ప్రియమైన మనవడికి, ఆశీస్సులు. నువ్వు పాముల నిరోధానికి వేసిన మంత్రం ఫలించింది. ఇప్పుడు ఇళ్ళల్లోకి వచ్చే పాముల బెడద తగ్గింది. నీ రాక గురించి గ్రామ పెద్దలు ఎదురు చూస్తున్నారు.

# మతిమరపు తాబేలు

ఒక తాబేలు ఆయాసంతో నడుస్తోంది. దారిలో దానికి నక్క కనిపించింది.
'ఏంటి మిత్రమా! ఎక్కడికి వెళుతున్నావు ?' అని అడిగింది నక్క.
'నా పిల్లల్ని చూసుకోవడానికి వెళుతున్నాను' అంది తాబేలు. 'నీకు పిల్లలు ఎక్కడున్నారూ? మతిమరపుకానీ రాలేదు కదా?!' ఆశ్చర్యపోయింది నక్క.
'నిజమే! నాకు ఇంతవరకూ పిల్లలు లేరు. కానీ చెరువుగట్టు మీద ఇసుక లోపల నేను గుడ్లు పెట్టాను. దాదాపు రెండు నెలల పది రోజులు అయ్యింది. అవి ఇప్పుడు పిల్లలు అవుతాయి' అంది తాబేలు.
'అవునా! కానీ నేనెప్పుడూ చెరువు ఒడ్డున గుడ్లు చూడనేలేదే..! అయినా ఇప్పటివరకూ ఉంటాయా?' అని ఆశ్చర్యపోయింది నక్క.



ఆ మాటకు తాబేలు 'నేను గుడ్లు పెట్టి, వాటిపై ఇసుక కప్పాను' అని చెప్పింది.
'అలాగా! అయితే నేనూ వస్తాను. నీ పిల్లల్ని చూస్తాను!' అంది నక్క.
తాబేలు, నక్క అలా నడుచుకుంటూ, నడుచుకుంటూ.. పోతూ ఉండగా దార్లో వాటికి కోతి కనిపించింది.
'నక్కబావా! మీరిద్దరూ ఎక్కడికి వెళుతున్నారు?' అని అడిగింది కోతి.
విషయం చెప్పింది తాబేలు.
'ఎప్పుడో గుడ్లు పెట్టావు. ఇప్పటి దాకా పొదిగాయో లేదో చూడలేదు.. అసలు పట్టించుకోలేదు.. అవి ఎప్పుడో కుళ్ళిపోయుంటాయి. నీకు ఇంత మతిమరపు అయితే ఎలా?' అంటూ వాటి వెంట చూడటానికి వెళ్ళింది కోతి.
ఆ మూడూ నడుచుకుంటూ చెరువు వైపు పోసాగాయి. కొద్ది దూరం పోయేసరికి వాటికి కుందేలు కనిపించింది.
'ఎక్కడికి వెళుతున్నారు?' అని అడిగింది కుందేలు. విషయం చెప్పింది తాబేలు.
'నీకున్నంత బద్ధకం, మతిమరపు ఎవరికీ ఉండదు. ఇన్నిరోజులు గుడ్లని మరిచిపోయి ఎలా ఉన్నావు. పైగా ఈ రోజే గుడ్ల నుంచి పిల్లలు పుడతాయని జోశ్యం చెపుతున్నావు. నీ మతిమరపుకు గుడ్లు ఎప్పుడో మురిగిపోయి ఉంటాయి' అంది కుందేలు.
అవి నాలుగూ నడుచుకుంటూ చెరువుకు చేరాయి. 'నువ్వు గుడ్లు ఎక్కడ పెట్టావో అదైనా గుర్తుందా?' ఎగతాళిగా అంది నక్క.
'అదిగో ! ఆ ఉత్తరం వైపు ఉన్న బండరాయి పక్కనే ఇసుకలో గుడ్లు పెట్టాను' అంది తాబేలు. అవి నాలుగు వేగంగా బండరాయి వద్దకు చేరాయి. తన పదునైన గోర్లతో ఇసుకను తవ్వింది తాబేలు. అప్పుడే గుడ్ల నుంచి విచ్చుకున్న బుజ్జి బుజ్జి తాబేలు పిల్లలు ఇసుకలో నుంచి బయటికి వచ్చాయి. బుజ్జి తాబేళ్లని చూసి ముచ్చటపడింది తల్లి తాబేలు. వాటిని ముద్దాడింది. అవి తల్లిని చూసి ఆనందపడ్డాయి. ఇదంతా గమనిస్తున్న నక్క, కోతి, కుందేలు ఆశ్చర్యపోయాయి.
తాబేలును అనవసరంగా ఏదేదో అన్నామని పశ్చాత్తాపం చెందాయి. తాబేలుకు మతిమరుపు లేదని, గుడ్లు ఎక్కడ పెట్టిందో కచ్చితంగా గుర్తుంచుకుందని.. పైగా అవి పొదిగే కచ్చితమైన సమయం తాబేలుకు తెలుసునని.. మనకే తన గురించి తెలియదని సిగ్గుపడ్డాయి.
అప్పుడు తాబేలు 'గుడ్లు మేము పొదగము. పొదిగేందుకు కావలసిన వెచ్చదనం, రక్షణ కోసం వాటిని ఇసుక లోపల దాచిపెడతాం. ఇక అవి పక్వదశకు రావడం మాకు మానసికంగా తెలుస్తుంది. అప్పుడే అవి పిల్లలై, బయటికి వస్తాయి' అంది తాబేలు.
శాస్త్రానికి అందని విషయమేదో తెలుసుకున్నామన్న భావన కలిగింది నక్క, కోతి, కుందేలుకు.
వెంటనే 'మిత్రమా! నువ్వు సష్టిలో ఓ ప్రత్యేక జీవివి. నీకు మతిమరపు లేదు. మంచి అవగాహనతోనే ఉన్నావు. నీ గురించి మేమే పొరపాటు పడ్డాం. ఏమీ అనుకోకు' అన్నాయి.
'ఫర్వాలేదు. తెలియకే కదా మీరన్నది. సరే.. ఉంటాను' అని వాటి దగ్గర సెలవు తీసుకుని తాబేలు తన బుజ్జి పిల్లలతో చెరువులోకి వెళ్ళిపోయింది.

# సముద్రంలో రహస్యమందిరం

**విక్రమార్క చక్రవర్తి కుమారుడు కీర్తికేతుడు పరమలోభి. అతడి కుమారుడు విజయభాస్కరుడు తాతలా దయాపరుడు. తండ్రి విధించిన మరణశిక్ష నుంచి తప్పించుకుని, తల్లితో కలిసి వెళ్తూ దారిమధ్యలో కలభాషిణి అనే రాచకన్యను రక్షించాడు. యశస్కరుడనే రాజు కొలువులో చేరాడు. చేయని నేరానికి ద్వీపాంతర వాస శిక్షకు గురయ్యాడు. విజయభాస్కరుణ్ని బందీగా తీసుకెళ్తున్న ఓడ.. శోభావతికి సమీపంలోని ద్వీపం వైపుగా ప్రయాణిస్తున్నది. రెండురోజుల ప్రయాణం ముగిసేసరికి.. అకస్మాత్తుగా సముద్ర తుఫాను చెలరేగింది. ఓడ మునిగిపోతుందేమోననే భయంతో అందులో ఉన్నవారంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్నారు. ఆ సమయంలో.. దూరంగా సముద్రం మధ్యనుంచి ఒక ఇనుప స్తంభం గాల్లోకి లేచి నిలబడింది. "ఆ స్తంభాన్ని చూశారా? అది నరబలి కోరుతున్నది. ఓడతోపాటు మనల్నందరినీ తనలోనికి లాగిపారేస్తుంది. అలా జరిగేలోపుగా దానికి మనలో ఎవరైనా స్వచ్ఛందంగా బలి కాగలిగితే.. మిగిలినవారందరూ ప్రాణాలతో బయటపడవచ్చు. ఎవరినీ బలవంతంగా ఒప్పించకూడదు. తోసేయకూడదు. ఈ విషయాన్ని ఓడలో ఉన్న అందరికీ చెప్పండి" అన్నాడు సరంగు.**



"నేను ఎలాగూ శిక్షపడ్డవాణ్ని. ద్వీపంలో ఒంటరిగా చనిపోయే బదులు ఇప్పుడే మరణిస్తాను. నావల్ల మీరందరూ బతికితే అంతేచాలు" అని ముందుకొచ్చాడు విజయభాస్కరుడు. అంటూనే ఒక్క ఉదుటన ఎగిరి, సముద్రంలో దూకాడు. ఓడకంటే ముందుగా ఈదుకుంటూ ఆ ఇనుపస్తంభం వద్దకు చేరుకున్నాడు. అతడు పట్టుకోగానే ఆ స్తంభం.. ఎలాగైతే పైకి లేచిందో, అలాగే సముద్రంలోకి దిగబడి పోయింది. విజయభాస్కరుడు తన ప్రాణాలు పోయాయనే అనుకున్నాడు. కళ్లు తెరిచి చూసేసరికి.. ఎటుచూసినా రత్నమాణిక్యాలు, బంగారు తాపడాలతో అక్కడంతా దేదీప్యమానంగా ఉంది.
'ఓహో! నేను చనిపోయి స్వర్గానికి వచ్చాను కాబోలు' అనుకున్నాడు విజయభాస్కరుడు. అంతలో పెద్దపెద్ద కోరలతో, వికృతమైన ముఖం, పెద్దగుహలాంటి నోటితో ఒక భయంకరమైన రాక్షసి తానున్న వైపే రాసాగింది. 'అయితే ఇది స్వర్గం కాదు.. నరకం కాబోలు' అనుకున్నాడు విజయభాస్కరుడు. దాని కంటబడకుండా ఓ మూలగా దాక్కున్నాడు. ఆ రాక్షసి అక్కడంతా వెతికి కొన్ని వంటకాలను పెద్దపెద్ద పళ్లేల్లో నింపుకొని అక్కడినుంచి బయల్దేరింది. విజయభాస్కరుడు ఆ రాక్షసిని అనుసరించాడు. అక్కడినుంచి ఆ రాక్షసి వేరొక మందిరంలో ప్రవేశించింది. అక్కడ కొండంత ఎత్తులో ఈమెకంటే భయంకరమైన ఆకారంతో మరో రాక్షసి కూర్చుని ఉంది.
"ఏమే అయోముఖీ! ఇంతాలస్యం చేశావేం?! భోజనం సిద్ధం చేశావా?" అని అడిగింది.
"ఇదిగోనమ్మా!" అంటూ పళ్లేలు రెండూ ఆమె ముందు పెట్టింది అయోముఖి.
ఆ పెద్దరాక్షసి.. పళ్లేల కేసి ఒకసారి ఆకలిగా చూసి..
"నరమాంసం ఏది?! ఈవేళ సముద్రంమీదికి లోహస్తంభాన్ని విడిచిపెట్టలేదా?" అని అడిగింది.
"విడిచిపెట్టానమ్మా! కానీ నరమాంసం రాలేదు. ఇదిగో ఇవే వచ్చాయి" అని సమాధానం ఇచ్చింది అయోముఖి.
పెద్దరాక్షసి గుండెలు బాదుకుంది.
"ఏదో చేటుకాలం దాపురించింది. ఈ జ్వాలాముఖి ఆయుర్దాయం తీరిపోయినట్లుంది. నిండా మూడువేల ఏళ్లు కూడా దాటకుండానే నేను చావాలి కాబోలు" అన్నది ఆందోళనగా.
"ఏమిటమ్మా! ఎందుకీ అర్థం లేని ఆందోళన. మీలాంటి అసహాయ శూరురాలిని ఎవరేం చేయగలరు?!" అన్నది అయోముఖి ధైర్యం చెప్పే ఉద్దేశంతో. అతి ప్రయత్నంమీద ఆమెను ఊరుకోబెట్టి.."ఎవడైనా లోహస్తంభానికి తగులుకుని వస్తేనే కదా.. ఈవేళ ఎవరూ రానేలేదమ్మా!" అన్నది అయోముఖి. "నువ్వు సరిగా చూశావా?" ఆత్రుతగా అడిగింది జ్వాలాముఖి. "చూశానమ్మా! ఎవరూ రాలేదు. ఇప్పటివరకు చేపలైనా, మనుషులైనా ప్రాణం పోయిన తరువాతనే కదా మన కూరల తట్టలో పడేది. ఇదంతా జరిగేది కాదు.. పెట్టేది కాదు. అసంభవమైన జాతకాన్ని రాసి, నిన్ను మయబ్రహ్మ చిరంజీవిని చేశాడు. మరేమీ భయపడకు. హాయిగా భోజనం చేయి" అన్నది అయోముఖి. ఆ మాటలు విని కొంత ధైర్యం తెచ్చుకుని, భోజనానికి ఉపక్రమించింది జ్వాలాముఖి. తింటున్నంతసేపూ తానెంతమంది మానవులను ఎన్నెన్నిరకాలుగా విరుచుకు తిన్నదో కథలు కథలుగా చెప్పసాగింది. అదంతా వింటున్న విజయభాస్కరుడు.. 'ఇంత హింసకు పాల్పడిన రాక్షసి కూడా తన ప్రాణాల మీదికి వస్తున్నదంటే ఎంత చిత్రంగా ఏడ్చింది?!' అని మనసులో అనుకున్నాడు. "ఇంతకూ మా హేమప్రభ ఏం చేస్తున్నదే?!" అడిగింది.. బ్రేవ్ మంటూ తేన్చి, మూతి తుడుచుకుంటూ జ్వాలాముఖి.
"చెలికత్తెతో కలిసి బొమ్మల పెళ్లి చేస్తున్నది. పిల్లలు చక్కగా ఆడుకుంటున్నారు" చెప్పింది అయోముఖి. సంతోషం కొద్దీ జ్వాలాముఖి మందహాసం చేసింది. ఆ చప్పుడు భరించలేక విజయభాస్కరుడు చెవులు మూసుకున్నాడు. కొద్దిసేపటికి అయోముఖి అక్కడినుంచి వెళ్లిపోయింది. జ్వాలాముఖి నిద్రకు ఉపక్రమించింది. విజయభాస్కరుడు మెల్లిగా ఆమె మంచం వద్దకు వెళ్లి, ఒరనుంచి సర్రున కత్తిని లాగాడు. జ్వాలాముఖిని తట్టి లేపాడు. నిద్రమత్తులో కళ్లు సరిగ్గా తెరవకుండానే విజయభాస్కరుణ్ని గమనించి.. "ఎవడవురా నువ్వు?" అని హుంకరించింది రాక్షసి.
మరొక్క క్షణంకూడా ఆలస్యం చేయకుండా, దాని తలకాయను ఆనపకాయ తరిగినట్లు తరిగేశాడు భాస్కరుడు. కొండంత దేహం కలిగిన ఆ రాకాసి కించిత్తు శబ్దం చేయకుండా కన్ను మూసింది. ఆ తరువాత అయోముఖి వద్దకు వెళ్లి, ఆమె చేత కూడా పరలోకయాత్ర చేయించాడు.
లోకకంటకులైన రాక్షసులను చంపాననే తృప్తి కలిగింది కానీ, అక్కడినుంచి బయటికి ఎలా వెళ్లాలో తెలియలేదు. ఏదైనా ఆధారం దొరుకుతుందేమోనని ఆ మందిరంలోనే తిరగసాగాడు. సముద్రం మధ్యలోని ఆ రహస్యమందిరానికి అనుబంధంగా అనేక భవంతులు, ఉద్యానవనాలు ఉన్నాయి.
ఒకచోట బొమ్మల పెళ్లిళ్లు చేస్తున్న హేమప్రభ కనిపించింది. అతిలోక సౌందర్యవతి అయిన ఆమెను చాలాసేపు కన్నార్పకుండా చూడసాగాడు విజయభాస్కరుడు. "అమ్మా గౌరీదేవీ! ఈవేళ నీ పెళ్లి చేసినందుకు మా చెలికి త్వరలోనే మంచి పెళ్లికొడుకు దొరికేలా చూడు" అన్నది హేమప్రభ సఖురాలు. ఆ మాటలతో సిగ్గు ముంచుకువచ్చి, చిరుకోపంగా మారగా.. "పోవే పిచ్చిమాటలూ నువ్వూనూ!" అంటూ ఆమెను మెల్లగా తట్టింది హేమప్రభ.
ఉద్యానంలో విహరిస్తుండగా వారి చూపులు విజయభాస్కరునిపై పడ్డాయి. తొలిచూపులోనే అతణ్ని తన మనోహరునిగా ఎంచుకుంది హేమప్రభ. ఆమె చెలికత్తె చొరవ తీసుకుని రాయబారం నడిపింది. విజయభాస్కరుడు స్వయంగా విక్రమార్కుని మనుమడని తెలుసుకుని ఎంతో సంతోషించింది.
"రాకుమారా! ఈమె విద్యాధర చక్రవర్తి విశ్వావసుని మనుమరాలు. దేవవ్రతుని కూతురు. ఈమె తల్లి రాక్షసి అయినా, ఈమెలో ఆ లక్షణాలు లేవు. నీకు తగినది" అన్నది చెలికత్తె.
హేమప్రభకు విజయభాస్కరునికి అప్పుడే గాంధర్వ వివాహం జరిగింది. దంపతులిద్దరూ ఆ రాత్రి అమరసుఖాలలో తేలారు. తెల్లవారుతూనే హేమప్రభ సఖురాలు గది తలుపులు దబదబా బాదింది.
"మీ అమ్మమ్మను, అయోముఖిని ఎవరో చంపేశారు" అని దుర్వార్త వినిపించింది.
హేమప్రభ దుఃఖిస్తూ అమ్మమ్మను చూడబోయింది. విజయభాస్కరుడు ఆమెను అనుసరించాడు.
"ఈమె లోకకంటకురాలు. చెప్పలేనంత హింసకు పాల్పడింది. అందుకని నేనే చంపాను" అని చెప్పాడు విజయభాస్కరుడు.
హేమప్రభ కళ్లు తుడుచుకుని..
"దీనికి ఇలాంటి చావు రావడం సమంజసమే! కానీ ఎంతైనా అమ్మమ్మ కదా అందువల్ల వద్దనుకున్నా దుఃఖం ఆగడంలేదు" అన్నది. ఆ తరువాత రాక్షస స్త్రీలిద్దరినీ ఖననం చేశారు.
చెలికత్తె తప్ప మరో నరమానవుడు లేని ఏకాంత లోకంలో కొత్తదంపతులు కొంతకాలం హాయిగా సుఖించారు. ఒకనాడు విజయభాస్కరుడు తన తల్లిని కలుసుకుని, త్వరలోనే తిరిగి వస్తానని.. వెళ్లడానికి మార్గం చూపమని కోరాడు.

"నిన్ను చూడకుండా ఒక్కక్షణమైనా నిలువలేను" అంటూ చాలాసార్లు అతని అభ్యర్థనను తోసిపుచ్చింది హేమప్రభ.
చివరికి.. "ఒక్కవారం రోజులు సమయం ఇస్తున్నాను. ఆలోపుగా తిరిగి రావాలి. ఇదిగో ఈ కంకణాన్ని చేతికి ధరించి, ఎదురుగా ఉన్న తటాకంలో మునిగావంటే.. నువ్వు కోరుకున్న చోటికి వెళ్లగలవు. మళ్లీ ఏదైనా తటాకంలో మునిగినప్పుడు నన్ను స్మరిస్తే ఇక్కడికే వచ్చేస్తావు" అని చెప్పింది.
ఆమె ఇచ్చిన కంకణం సహాయంతో విజయభాస్కరుడు శోభావతి పట్టణానికి వెళ్లాడు. తన తల్లిని గురించి ఆరా తీస్తే.. "కుమారుడు మరణించాడన్న వార్త విని, తీర్థయాత్రలు చేస్తూ ఈ దేశాన్ని విడిచిపెట్టి పోయింది" అని చెప్పారు. రాజైన యశస్కరుడు ఎలా ఉన్నాడని అడిగితే.. "అమాయకుడైన విజయభాస్కరుడి చావుకు కారణం అయ్యాడన్న బాధ.. ఆయనకు వైరాగ్యం కలిగించింది. రాజ్యాన్ని మంత్రులకు విడిచిపెట్టి ఆయన కూడా తీర్థయాత్రలకు వెళ్లిపోయాడు" అంటూ చెప్పారెవరో.
విజయభాస్కరుడు తన తల్లిని వెతుక్కుంటూ అనేక క్షేత్రాలు సందర్శించసాగాడు. చివరికి ఒక శివరాత్రి రోజున శ్రీశైలానికి వెళ్లాడు. ఉపవాస, జాగరాలతో మల్లికార్జునుణ్ని సేవించాడు. మరునాడు తెల్లవారుజామున స్నానానికి వెళ్తుండగా.. కోటితీర్థమనే బావిలో ఎవరో పడ్డ చప్పుడు వినిపించింది.
వెంటనే విజయభాస్కరుడు కూడా బావిలో దూకాడు. అందులో పడ్డది ఎవరో కాదు.. చారుమతి. 'మరణము అకాలమున రాదు మహిని ఎవ్వనికిన్'.. అంటూ తాను చెప్పిన మాటలనే ఆమె కలవరిస్తున్నది. ఆమెకు ఉపచారాలు చేసి పూర్తిగా స్పృహ వచ్చేలా చేశాడు విజయభాస్కరుడు. అంతలో అక్కడికి యశస్కరుడు వచ్చాడు.
"నీ ఎడబాటుకు గురైన తల్లిని నేను స్వయంగా రక్షిస్తున్నాను" అని చెప్పాడు. "నేను చేసిన తప్పునకు పరిహారంగా నా రాజ్యాన్ని నీకు అర్పిస్తున్నాను. స్వీకరించు" అన్నాడు.
అలాకాదని అతడికేదో సర్ది చెబుతుండగా.. ఓ అందమైన అమ్మాయి పరుగెత్తుకుంటూ వచ్చింది.
వేషం చూస్తే జోగినిలా ఉంది కానీ, లక్షణాలను బట్టి చూస్తే రాచకన్య. చారుమతి చేయి పట్టుకుని.. "అత్తా! చెప్పకుండా ఎందుకు వచ్చావు? నువ్వేమైపోయావో అని ఎంత కంగారు పడ్డానో తెలుసా?!" అన్నది.. తన ఆదుర్దాను మాటల్లో కనబరుస్తూ.
విజయభాస్కరుడు అయోమయంగా చూశాడు. చారుమతీదేవి నవ్వుతూ.. "ఆనాడు దొంగలబారినుంచి కాపాడావు కదా.. కలభాషిణి నువ్వే పతివి కావాలని పట్టుబట్టి కూర్చుందట. నువ్వు చనిపోయావని తెలిసి, తండ్రి వేరొక పెళ్లి చేయడానికి నిశ్చయిస్తే.. ఇంట్లోనుంచి పారిపోయి వచ్చింది. నన్ను కంటికి రెప్పలా కాపాడుతున్నది" అన్నది.
విజయభాస్కరుడు బతికే ఉన్నాడనే సంగతి తెలిసి అందరూ ఆనందించారు. అందరూ కలిసి చంద్రప్రస్థ నగరానికి ప్రయాణమయ్యారు. అక్కడికి వెళ్లేసరికి రాజ్యకాంక్షతో కీర్తికేతుడు చంద్రప్రస్థంపై దండెత్తి వచ్చాడని, యుద్ధంలో ఓడిపోయి.. చంద్రగుప్తునికి బందీగా చిక్కాడని తెలియవచ్చింది.
విజయభాస్కరుడు మామగారిని కలుసుకుని, తండ్రిని విడిపించాడు. తప్పు తెలుసుకున్న కీర్తికేతుడు తిరిగి భార్యను, కొడుకును చేరదీశాడు. ఉజ్జయినికి వెళ్లేదారిలో ఆనాడు కలభాషిణిని ఎత్తుకుపోయిన దొంగల స్థావరాన్ని ముట్టడించి.. ఆ దొంగలందర్నీ బంధించాడు విజయభాస్కరుడు. వారు కూడబెట్టిన అపార ధనరాశులను తనతోపాటు తీసుకువెళ్లాడు.
మరికొంతకాలానికి విజయభాస్కరునికి పట్టాభిషేకం జరిగింది. కలభాషిణి, హేమప్రభలతో చాలాకాలం అతడు చిరంజీవిగా వర్ధిల్లాడు.

# ఆదమరిస్తే అలర్జీ!

అలర్జీ.. ఎప్పుడో ఒకప్పుడు, ఎవరో ఒకరిని ఇబ్బందిపెట్టే సమస్యే. బయటికి వెళ్లినప్పుడు కొందరికి దురద, దద్దుర్లు లాంటివి వస్తుంటాయి. మరికొందరిని అకారణంగానూ వేధిస్తుంటాయి. కాబట్టే, చికిత్స కోసం వైద్యుడి దగ్గరికి వెళ్లినప్పుడు.. ఏం తిన్నారన్నది ఆరా తీస్తారు. మీరు తీసుకున్న ఆహారంలోని ఏదో ఒక పదార్థం మీ శరీరానికి పడకపోయి ఉండొచ్చనే అంచనాకు వస్తారు. ఇలా, పడని పదార్థాలు లేదా మూలకాలు వివిధ అవయవాలలోకి ప్రవేశించినప్పుడు.. నిరసనగా మన శరీరం చూపించే ప్రతి చర్యనే అలర్జీ అంటారు. కొందరికి పుట్టుకతో అలర్జీలు వస్తాయి. అసలు అలర్జీలకు కారణాలేంటి? ఎన్ని రకాలు? వాటి లక్షణాలేంటి? .. ఈ వారం 'ఊపిరి'లో తెలుసుకుందాం.మన శరీర తత్వానికి సరిపడని పదార్థాలు తిన్నా, తాగినా, పీల్చినా, తాకినా.. మనకు సరిపోని ప్రాంతంలో ఎక్కువసేపు గడిపినా.. అలర్జీ రావచ్చు. కొన్ని పుష్పాల పుప్పొడి, ఫంగస్ కూడా కొందరికి ఇబ్బంది కలిగిస్తాయి. నూటికి 35శాతం మందిలో.. ఈ పడని పదార్థాలు శరీరంలోకి వెళ్లి మలమూత్ర విసర్జన ద్వారా బయటికి రాకుండా.. రక్తంలో కలిసిపోతాయి. దీనివల్ల శరీరం లోపల గాయాలు, పుండ్లు ఏర్పడతాయి. వైద్య పరిభాషలో ఇదే.. అలర్జీ. ఈ మార్పు అవయవంలోని ఏ భాగంలో ఏర్పడితే.. ఆ భాగం తీవ్రంగా ప్రభావితం అవుతుంది. ఊపిరితిత్తుల్లోకి పోతే దగ్గు, చర్మంపై సోకితే దురద, ముక్కులోకి దూరితే తుమ్ములు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి.



**అలర్జిక్ మార్చ్, అటోపిక్ మార్చ్ ..**

తల్లిదండ్రుల్లో ఏ ఒక్కరికి ఈ సమస్య ఉన్నా పుట్టబోయే బిడ్డకు అలర్జీ వచ్చే ఆస్కారం 50 శాతం వరకూ ఉంది. ఇద్దరికీ ఉంటే 70 శాతం మేర ఉంటుంది. అలా పుట్టిన పిల్లలు ఐదు నుంచి పదేండ్ల లోపు కానీ, పదిహేను నుంచి ఇరవై ఏండ్ల లోపు కానీ.. అలర్జీలకు గురికావచ్చు. వీటినే 'చైల్డ్‌హుడ్ అలర్జీస్' అంటారు. కొంతమందికి బాల్యంలో ఎలాంటి అలర్జీలు లేకపోయినా.. 40 నుంచి 60 ఏండ్ల వయసులో బయట పడవచ్చు. చిన్నప్పుడే బిడ్డలో అలర్జీ లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేస్తారు కొందరు. సరైన చికిత్స అందించకుండా తాత్కాలిక ఉపశమనం కోసం మందులు, ఇన్‌హేలర్స్ వాడితే.. పెద్దగా లాభం ఉండదు. అంతేకాదు, అలర్జీ తాలూకు గాయం ఒక అవయవం నుంచి మరో అవయవానికి వ్యాపిస్తుంది. కొన్ని రోజుల తరువాత సైనసైటిస్‌గా స్థిరపడే ఆస్కారం ఉంది. ఇలా ఒక అవయవం నుంచి మరో అవయవానికి అలర్జీ మారడాన్ని 'అలర్జిక్ మార్చ్ లేదా అటోపిక్ మార్చ్' అంటారు.

**7 నుంచి 9 రకాలు**

ఆయా అవయవాలపై చూపే ప్రభావం ఆధారంగా అలర్జీలు ఏడు నుంచి తొమ్మిది రకాలు. అందులోనూ ఎక్కువగా కనిపించేవి ఐదు రకాల అలర్జీలే. ఆ లక్షణాలను గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే సరిపోతుంది. నిర్లక్ష్యం చేసినకొద్దీ ఇబ్బందే. చిట్కా వైద్యాలను నమ్ముకుంటే బాధపడాల్సి వస్తుంది.

**1. అలర్జిక్ ఆస్తమా- ఉబ్బసం**

అలర్జిక్ ఆస్తమా ఊపిరితిత్తులకు అలర్జీ రావడం వల్ల సోకుతుంది. దీనివల్ల రోగి శ్వాస సంబంధ సమస్యను ఎదుర్కొంటాడు.

**లక్షణాలు**

పొడి దగ్గు.

దగ్గుతో పాటు తెమడ పడటం.

ఆయాసం.

ఛాతీ బరువుగా ఉండటం.

గొంతులో దురదగా అనిపించడం.

నిర్ధారణ పద్ధతులు

1. గ్లోబల్ గోల్డ్ స్టాండర్డ్ అలర్జీ స్కిన్ టెస్టింగ్ చాలాచోట్ల అందుబాటులో ఉన్నది. దీనిద్వారా రెండేండ్ల చిన్నారి నుంచి ఎనభై ఏండ్ల వారి వరకూ.. ఎవరికైనా పరీక్షలు చేయవచ్చు.

2. ఫాడియో టాప్ బ్లడ్ మెథడ్%ూ%.దీని ద్వారా కూడా అలర్జీ నిర్ధారణ చేయవచ్చు. సుమారు 180 రకాల అలర్జన్స్, 100 ఆహార పదార్థాలు, 80 పర్యావరణ పదార్థాలను ఈ రెండు పద్ధతుల్లో పరీక్షించవచ్చు. అరగంటసేపు జరిగే ఈ పరీక్ష అనంతరం రోగికి ఎలాంటి ఆహార పదార్థాలు పడటం లేదు, ఎలాంటి పర్యావరణ పరిస్థితులు సరిపోవడం లేదు అన్నది తెలిసిపోతుంది.

**2. అలర్జిక్ రైనైటిస్**

అలర్జిక్ రైనైటిస్.. అలర్జీ ముక్కులోకి విస్తరిం చడం వల్ల వస్తుంది.

**లక్షణాలు**

ముక్కులో దురద.

ఎక్కువగా తుమ్ములు.

ముక్కు కారడం.

**3. అలర్జిక్ సైనసైటిస్**

అలర్జిక్ సైనసైటిస్ అనేది.. ముఖ భాగంలో ఉన్న ఎముక రంధ్రాలలో అలర్జీ కేంద్రీకృతమైనప్పుడు ఇబ్బంది పెడుతుంది. ఎముక లోపల నీళు ఉండిపోవడం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చి.. మొదట పచ్చని చీముగా, తరువాత చిక్కటి చీముగా మారి జిగురులా ఉండిపోతుంది.

**లక్షణాలు**

తీవ్రమైన తలనొప్పి.

కళ్లు లాగడం.

చికాకు పెరగడం.

ఫోకస్ తగ్గడం.

**4. అలర్జిక్ అర్టికేరియా**

చర్మం అలర్జీకి ఇది మరో పేరు.

లక్షణాలు

చర్మం ఎండిపోవడం.

ఆ తరువాత దురద ఏర్పడటం.

దద్దుర్లుగా మారడం.

సమస్య తీవ్రమైనప్పుడు పెదవులు వాచిపోవడం.

ముఖం వాచిపోవడం.

మర్మావయవాలు వాచిపోవడం.

అప్పటికీ చికిత్స తీసుకోకపోతే అనాఫలాక్సిస్ అనే ప్రాణాంతకమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది. అనాఫలాక్సిస్ తీవ్రమైన అలర్జీ. ఐదు నిమిషాల్లోపు చికిత్స అందకపోతే రోగి మృత్యువాత పడవచ్చు. ఇది నూటికి 1-2శాతం మందికి ఉండే అవకాశం ఉంది. సాధారణ అలర్జీలను నిర్లక్ష్యం చేస్తే కనుక.. అవి తీవ్ర రూపం ధరించి అనాఫలాక్సిస్ దశకు చేరుకునే ఆస్కారం ఎక్కువ. అంతవరకూ రాకుండా జాగ్రత్తపడాలి. నిపుణులైన వైద్యులను సంప్రదించాలి.

**5. అలర్జిక్ కోలైటిస్**

పేగుల్లో అలర్జీ కేంద్రీకృతం కావడం వల్ల అలర్జిక్ కొలైటిస్ ఏర్పడుతుంది.

**లక్షణాలు**

తీవ్రమైన కడుపు నొప్పి.

తిన్న వెంటనే కడుపు నొప్పి.

కడుపు ఉబ్బరం

ఆకలి మంద గించిపోవడం.

..ఇలాంటి వ్యాధులను ఎండోస్కోపి పరీక్ష ద్వారా కూడా మనం గుర్తించలేం.

**ప్రధాన కారకాలు..**

హౌజ్ డస్ట్ మైట్ కంటికి కనపడని 8 కాళ్ల సూక్ష్మక్రిమి..70 నుంచి 80శాతం మందికి అలర్జీలు రావడానికి ఇదే కారణం. పార్థీనియం-వయ్యారి భామ మొక్క పుప్పొడి సుమారు 50-60 శాతం అలర్జీలకు మూలం.

బొద్దింకలు-బొద్దింకల విసర్జన వలన 30-40శాతం ఆస్తమా రోగులు అలర్జిక్ రైనైటిస్ వంటి రుగ్మతలకు గురయ్యే అవకాశం ఉంది. ఆల్టర్‌నేరియా-ఇది ఫంగస్ జాతికి చెందినది. సుమారు 50 నుంచి 60 శాతం అలర్జీలు దీనివల్ల వచ్చే అవకాశం ఉంటుంది.

**చికిత్స విధానం**

అలర్జన్స్ స్పెసిఫిక్ సబ్‌లింగ్వల్ ఇమ్యునో థెరపీ ఐదేండ్ల లోపు నుంచి ఎనభై ఏండ్ల వారికి అలర్జీ నిర్ధారణ ఆధారంగా నాలుక కింద రెండు చుక్కలు వేసి.. రెండేండ్ల వరకు చికిత్స అందిస్తే 50-60శాతం అలర్జీలు తగ్గే అవకాశం ఉంది.

**యాంటీ ఐజీఈ థెరపీ**

ఆస్తమా తీవ్రంగా ఉన్నవారికి లేదా అలర్జిక్ రైనైటిస్, అలర్జిక్ అర్టికేరియా ఉన్నవారికి, రక్తంలో సీరం ఐజీఈ అలర్జీ శాతం ఎక్కువ ఉన్నవారికి ఇంజక్షన్ రూపంలో ఇస్తారు.

**ఔషధాలు**

అలర్జీల ఆధారంగా రోగికి అవసరమైన మందులను ఏడాది కాలంపాటు ఇవ్వడం జరుగుతుంది.

**కరోనా వ్యాక్సిన్ వల్ల**

2020 ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాల్లో.. అలర్జీ ఉన్నవారు కరోనా వ్యాక్సిన్ తీసుకోకపోవడం మంచిదని సూచించారు. దీనివల్ల కొందరిలో ఆయా అలర్జీలు తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉన్నట్టు మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. కొవిడ్ తీవ్రతకు గురైనవారిలో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారే అధికం. రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారంతో, ఆరోగ్యకర జీవనశైలితో, అప్రమత్తతతో.. అన్నిటికీ మించి మంచి వైద్యంతో ఈ రుగ్మతను తేలికగా అధిగమించవచ్చు.



# ఈ ప్రయోజనాలు తెలిస్తే మీరు రోజుకో గుడ్డు తినకుండా ఉండరు..

మనం ఆహారంగా తీసుకునే ప్రతి పదార్థంలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలుంటాయి. అయితే, కొన్ని రకాల ఆహార పదార్థాల్లో ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటే, మరికొన్ని రకాల ఆహార పదార్థాల్లో తక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటాయి. ఇక అధిక ప్రయోజనంగల పోషకాలున్న ఆహార పదార్థాల విషయానికి వస్తే.. కోడిగుడ్డు ముందు వరుసలో ఉంటుంది. మనం రోజుకొక ఉడుకబెట్టిన కోడిగుడ్డు తింటే ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలుంటాయి. మరి అవేంటో తెలుసుకుందాం..

**గుడ్డుతో లాభాలివే..**

1. కోడిగుడ్ల ద్వారా శరీరానికి రకరకాల పోషకాలు లభిస్తాయి. శరీరానికి కావాల్సిన సాచురేటెడ్ ఫ్యాట్స్, పాలీ అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్, మోనో అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. అదేవిధంగా పొటాషియం, విటమిన్, కాల్షియం, ఐరన్, విటమిన్, విటమిన్-6, విటమిన్-12, మెగ్నీషియం గుడ్డులో పుష్కలంగా లభిస్తాయి. అందుకే అంతే స్థాయిలో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.

2. కోడిగుడ్డు మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. గుడ్డు సొనలో ఉండే కోలిన్ అనే పోషక పదార్థం మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

3. కోడిగుడ్డులోని ఐరన్‌ను శరీరం వేగంగా గ్రహిస్తుంది. ఈ ఐరన్ గర్భిణులు, బాలింతలకు బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు ఉడుకబెట్టిన కోడిగుడ్డు తీసుకోవాలి.

4. గుడ్డులో ఉండే పోషక విలువలవల్ల ఇది మహిళల్లో రొమ్ము కాన్సర్ రాకుండా నిరోధించడంలో కూడా తోడ్పడుతుంది.

5. జుట్టు, గోర్లు ఆరోగ్యంగా ఉండేందుకూ గుడ్డు ఉపయోగపడుతుంది. గుడ్డులోని విటమిన్-%ూ% కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది.

6. గుడ్డులో పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల అవి ఎముకలు గట్టిపడటానికి తోడ్పడుతాయి.

7. నరాల బలహీనత ఉన్నవారు కూడా ప్రతిరోజూ క్రమం తప్పకుండా గుడ్డును తీసుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుంది. అంతేగాక గుండె రక్తనాళాలకు కూడా కోడిగుడ్డుతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



# యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరంలోని విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గం

ఈ యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గంగా పనిచేస్తుంది. ఒక డిటాక్స్ పానీయం శరీరం నుండి అన్ని విషపదార్థాలను బయటకు తీయడానికి, స్వేచ్ఛా రాడికల్ కార్యకలాపాలను తగ్గించడానికి మరియు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక తీసుకోవలసిన ఒక డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది.

వారాంతంలో కొన్ని ఆహారాలు నిలిపివేయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మీ ఆహారంలో కొంచెం మోసం చేయడానికి సమయం ఇది. మీకు ఇష్టమైన ఆహారాలు మరియు పానీయాలను తినే ముందు, మీరు ఆరోగ్యంగా ఉండటానికి, మీరు సమతుల్యతను సాధించాల్సిన అవసరం ఉందని గుర్తుంచుకోవాలి మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి మరియు ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక త్రాగాల్సిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది శుక్రవారం సమీపిస్తున్న కొద్దీ మనమందరం వారాంతపు మూడ్‌లోకి రావడం ప్రారంభిస్తాము. మనము ఇంటి నుండి పనిచేసేటప్పుడు ఇది ఒకేలా ఉండకపోవచ్చు, వారాంతంలో ఇప్పటికీ మీరు ఆరోగ్యంగా ఉండటానికి లేదా బరువు తగ్గడానికి ఒకదాన్ని అనుసరిస్తుంటే మీ ఆహారాన్ని విడదీయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మోసం చేయడానికి సమయం. ఏదేమైనా, ఈ కార్యకలాపాలన్నీ శరీరంలో విషాన్ని పెంచుకోవడానికి దారితీస్తాయి, ఇది మీ మొత్తం ఆరోగ్యానికి హానికరం. మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మరియు మీరు తీసుకునే పానీయాలు మీ శరీరంలోని టాక్సిన్స్ స్థాయిని ప్రభావితం చేస్తాయి. అందువల్ల, వారాంతంలో మీరు ఆహారం మరియు పానీయాలను ఎక్కువగా తినే ముందు, మీ శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూడడానికి ముందు మీరు తప్పక తినవలసిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది. మీరు డిటాక్స్ చేయవలసిన అవసరం కొంచెం అనిపించినప్పుడు, వారంలో ఏ రోజునైనా మీరు ఈ పానీయాన్ని తీసుకోవచ్చు. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం దోసకాయ అనేది భారతదేశం అంతటా విస్తృతంగా వినియోగించే ఒక కూరగాయ, ముఖ్యంగా వేసవి కాలంలో. దోసకాయలో నీటి శాతం పుష్కలంగా ఉంటుంది, ఇది వేసవి ఆహారానికి అనువైనది.

దోసకాయలో వివిధ యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉన్నాయి, ఇది శరీరంలో స్వేచ్ఛా రాడికల్ చర్యను తగ్గించటానికి సహాయపడుతుంది. మరోవైపు, టొమాటోస్ నిజానికి కూరగాయలుగా ఎక్కువగా ఉపయోగించే పండు. ఇది విటమిన్లు మరియు నీటితో సమృద్ధిగా ఉంటుంది మరియు డిటాక్స్ పానీయం కోసం గొప్ప పదార్థంగా చేస్తుంది.

దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా కేలరీలు తక్కువగా ఉంటాయి. దోసకాయలో కేవలం 16 కేలరీలు ఉన్నాయి, అయితే మీ రోజువారీ అవసరాలలో 4 శాతం పొటాషియం, 3 శాతం ఫైబర్ మరియు విటమిన్ సి 4 శాతం అందించగలవు. దోసకాయలోని ఇతర పోషకాలు విటమిన్ కె, మెగ్నీషియం, పొటాషియం, మెగ్నీషియం మరియు విటమిన్ ఎ ఒక కప్పు తరిగిన టమోటాలు, మరోవైపు, 32 కేలరీలు మాత్రమే కలిగి ఉంటాయి, కానీ ప్రోటీన్, పొటాషియం, ఫైబర్ మరియు విటమిన్లు అధికంగా ఉంటాయి - ముఖ్యంగా విటమిన్ ఎ మరియు సి. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం ఎలా తయారు చేయాలి పానీయం చేయడానికి, దోసకాయను చిన్న ముక్కలుగా కోసి, టమోటాతో కూడా చేయండి. వాటిని బ్లెండర్‌కు జోడించండి. దీనికి కొన్ని పుదీనా ఆకులను కూడా జోడించండి. పుదీనా చాలా ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది మరియు చాలా రిఫ్రెష్ గా ఉంటుంది. మీరు కోరుకుంటే ఉప్పు జోడించండి, కానీ ఉప్పును నివారించడానికి ఇది సిఫార్సు చేయబడింది. ఆరోగ్యకరమైన అలవాట్ల సాధారణ శారీరక శ్రమతో పాటు ఆరోగ్యకరమైన మరియు సమతుల్య ఆహారం బరువు తగ్గడానికి మరియు వ్యాధుల ప్రమాదాన్ని అరికట్టడానికి కీలకం. అయినప్పటికీ, మీకు ఇష్టమైన ఆహారాన్ని తినడం మరియు త్రాగటం ఖచ్చితంగా మంచిది, మీరు మితంగా చేసి ఆరోగ్యకరమైన అలవాట్లను అనుసరించండి.

# సాయిబాబా యోగశక్తి మహిమ



భక్తులను సంరక్షించ డంలో శ్రీ సాయిది ఒక విభిన్న మైన పద్ధతి. భక్తులు తన వద్ద కు రోగాలతో బాధపడుతూ వచ్చి తగ్గించమని ప్రార్థించి నప్పుడు విభిన్నమైన పద్ధతు లలో సాయి వారికి చికిత్స చేసేవారు. కొంతమందికి ఊ దీ, తీర్థ ప్రసాదాలను ఇవ్వ డం, మరికొంత మందికి తలపై చేయి పెట్టి లేదా రోగగ్ర స్తమైన శరీరపు భాగాన్ని తాక డం ద్వారా ఇంకొంతమందికి కలలో కనిపించి తీసుకోవల్సి న మందు తెలుపడం, కొందరి కి అపథ్యమైన ఆహారం స్వీకరించమనడం, ఇలా వివిధ రకాలుగా చికిత్స చే సి ఎన్నో ప్రాణాంతకమైన వ్యాధుల నుండి తమ భక్తులను శ్రీ సాయి రక్షించారు. ప్రమాదకరమైన క్షయ రోగంతో బాధపడుతున్న భక్త భీమాజీ కి సాయి కలలో అతను బాధలు పడే టట్లు చేసి అతని రోగాన్ని తగ్గించారు. కలలో నరక యాతన అనుభవించిన తర్వాత జాగృత్ వ్యవస్థ లోనికి వచ్చాక అతని క్షయ రోగం మాయమైపో యింది. మరొక సందర్భంలో శిరిడీలో నివశిస్తుండ గా కాకా దీక్షిత్‌కు తీవ్రంగా జ్వరం వచ్చింది. లేవ లేకున్నాననీ, తనకు మందు ఇప్పించమని అతను శ్యామా ద్వారా శ్రీ సాయికి కబురు చేసాడు. సాయి కోపంతో "ప్రతీవారు కోరికలతో నా దగ్గరకు వచ్చే వారే! నేనేమీ వైద్యుడను కాను. అతనిని ఇంటికి వెళ్ళి పోమని చెప్పు" అని అన్నారు. "సాయీ కాకా మిమ్మ ల్నే నమ్ముకున్నాడు. ఇంత తీవ్రమైన జ్వరంతో అత నింటికి ఎలా వెళ్ళగలడు? దయచేసి అతని బాధను తగ్గించండి!" అని శ్యామా సాయిని వేడుకున్నాడు. అయినా సాయి మనసు మారలేదు. బొంబాయికి తిరిగెళ్లడానికి తనవద్ద శెలవు తీసుకోడానికి వచ్చిన దీక్షిత్‌తో సాయి "తక్షణమే ఇంటికి పో! ఎలా వచ్చిన జ్వరం అలానే పోతుంది. సీమ బాదం పప్పు, పిస్తా కలిపిన పాయసం శుభ్రంగా తిని తిరుగు. పడుకోకు" అని అన్నారు. శ్యామాను తోడు గా దీక్షిత్‌తో పంపించారు సాయి. బొంబాయి చేరేసరికి దీక్షిత్ వళ్ళు తీవ్రమైన జ్వరం తో కాలిపోతోంది. కుటుంబ సభ్యులందరూ ఆందోళన పడ్డారు. డాక్టర్లు మందులు ఇవ్వజూసారు కాని వాటిని దీక్షి త్ సున్నితంగా తిరస్కరించా డు. ఈ భౌతిక ప్రపంచంలోని డాక్టర్ల కంటే ఈ సృష్టి, స్థితి లయకారుడైన సాయిపైనే దీక్షి త్‌కు గురి. ఏ మందులు వేసు కోకుండా, సాయి చెప్పిన అపథ్యమైన ఆహారం తింటూ దీక్షి త్ హాయిగా వున్నాడు. జ్వరం దానంతట అదేపో యింది. శారీ రక రోగమే కాక అజ్ఞానమమే మానసిక రోగం కూడా తొలగాలి అందుకే బాధలను ఓర్చు కోవాలని (సబూరి) ఈ లీల ద్వారా మనకు తెలియ జేసారు. ఎటువంటి వ్యాధులు సంభవించినా సాయి సన్నిధిని శరణు వేడితే ఆ సద్గురువు అనుగ్రచహం వలన వాటంతట అవే మటుమాయమౌతాయి. మరొక సందర్భంలో సాయి భక్తుడైన రఘువీర పురందరే శిరిడీ యాత్రకు బయలుదేరినప్పుడు అతని కుమారుడికి తీవ్రంగా జ్వరం వచ్చింది. అందు కనే అతని భార్య ప్రయాణం మానుకుంది. పురంద రే తల్లి ఆమెకు తోడుగా వుండిపోతానని అంది కాని ఆ అవసరం లేదని పురందరే ఆవిడను తనతో శిరిడీకి తీసుకువెళ్లాడు. అదే రోజు రాత్రి పురందరే భార్యకు శ్రీ సాయి కలలో కనిపించి, ఆమె కుమారుడి నుదిట ఊదీ పెట్టి ఆశీర్వదించి అంతర్థానమయ్యారు. కల చెదిరి చూసేసరికి ఎవ్వరూ కనిపించలేదు. ఆ క్షణం నుండే ఆ బిడ్డకు జ్వరం తగ్గిపోయింది. ఏ మందుల అవసరం లేకుండానే క్షణాలలో తన బిడ్డ అనారోగ్యా న్ని తగ్గించిన శ్రీ సాయిబాబా భక్తవత్సలతకు, అపూర్వమైన యోగశక్తికి ఆ తల్లి మనస్సులోనే శత కోటి వందనాలు అర్పించింది.

# కలలో కైలాసనాథుడు కనిపిస్తే అదృష్టం కలిసొస్తుందా లేదా కష్టాలు పెరుగుతాయా?



మీకు వచ్చే కలల్లో అకస్మాత్తుగా శివ లింగాన్ని దర్శించుకున్నట్టు, శివ లింగానికి పూజ చేస్తున్నట్టు కనిపిస్తే.. ఆశ్చర్యకరమైన ఫలితాలొస్తాయి. అయితే కలలో శివ లింగం కనిపించినప్పుడు ఏం జరుగుతుంది.. దాని అర్థం ఏంటి.. శుభమా లేదా అశుభానికి సంకేతాలా.. ఇప్పుడే చూసెయ్యండి... మనలో ప్రతి ఒక్కరికీ నిద్రలోకి జారుకున్న వెంటనే కలలొస్తుంటాయి. కొందరికీ అద్భుతమైన కలలొస్తే.. మరికొందరికి పీడ కలలు వస్తుంటాయి. ఇలా వచ్చినప్పుడు నిద్ర మత్తులో నుంచి సడన్ లేస్తూ ఉంటాం. అలాంటివి నిజ జీవితంలో జరగకూడదని, దేవుడిని ప్రార్థిస్తు ఉంటారు చాలా మంది. అయితే స్వప్నశాస్త్రంలో మనకొచ్చే కలలు, వాటికి సంబంధించిన అర్థాలేంటో పూర్తిగా వివరించబడింది.

ఈ నేపథ్యంలో స్వప్నశాస్త్రం ప్రకారం, కలలో శివయ్యను చూడటం వల్ల మీ జీవితంలో పురోగతి లభిస్తుంది. అంతేకాదు మీ కోరికలు నెరవేరేందుకు శుభ సంకేతాలొస్తాయి. అంతేకాదు మీ జీవితంలో ఎదురయ్యే అడ్డంకులన్నీ సులభంగా తొలగిపోతాయి. అయితే కలలో ఎలాంటి శివ లింగాన్ని చూస్తే, ఎలాంటి ఫలితాలొస్తాయి.. కైలాసనాథుడు కలలో వివిధ రూపాలలో దర్శనమిస్తే.. వాటి అర్థాలేంటనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**శివ లింగానికి పూజ చేస్తున్నట్లు..**

స్వప్నశాస్త్రం ప్రకారం, మీకు వచ్చే కలల్లో ఈశ్వరుడి విగ్రహం లేదా శివ లింగాన్ని చూడటం వల్ల శుభప్రదమైన ఫలితాలొస్తాయి. శివయ్యను కలలో ఏ రూపంలో చూసినా మీ జీవితంలో అద్భుతమైన మార్పులొస్తాయని నమ్ముతారు. శివ లింగానికి జలాభిషేకం చేయడం లేదా కలలో శివుడిని పూజిస్తున్నట్లు కనిపిస్తే.. త్వరలో మీరు ఏదైనా ముఖ్యమైన పనుల్లో శుభ ఫలితాలను పొందుతారు.

**కలలో శివయ్య శరీరం కనిపిస్తే..**

మీకొచ్చే కలల్లో మహాదేవుని శరీరం కనిపిస్తే, అది చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది. మీ వ్యక్తిగత జీవితంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పనులు జరగనున్నాయని నమ్ముతారు. అంతేకాదు మీరు చేపట్టే ప్రతి ప్రయత్నంలోనూ విజయం సాధిస్తారు. ఆ పరమేశ్వరుని అనుగ్రహం మీపై ఎల్లప్పుడూ ఉంటుంది.

**కలలో శివుడిని పూజ చేస్తున్నట్టు కనిపిస్తే..**

మీ కలలో శివ లింగాన్ని పూజించడాన్ని మీరు చూసినట్లయితే, మీ జీవితంలో అన్ని రకాల అడ్డంకులన్నీ తొలగిపోతాయని, త్వరలో మీకు మంచి రోజులు రాబోతున్నాయని అర్థం. అంతేకాదుమీ కోరికలన్నీ త్వరలో నెరవేరే అవకాశం ఉంది. కలలో శివ లింగానికి పాలాభిషేకం చేస్తున్నట్లు కనిపిస్తే.. మీకు శివయ్య అనుగ్రహం లభించిందని అర్థం.

# వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయం



వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి క్షేత్రం దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందింది. దీన్ని మొదట్లో లేములవాడ, లేంబాల వాటిక అనే పేర్లతోనూ పిలిచేవారని ఇక్కడున్న శాసనాల ద్వారా తెలుస్తోంది. రాజన్న అని నోరారా పిలుచుకునే ఈ రాజరాజేశ్వరస్వామి.. ఎంతో మహిమగల దేవుడని భక్తుల విశ్వాసం.క్షేత్రచరిత్ర/స్థలపురాణం: మాళవ ప్రభువ్కెన రాజరాజ నరేంద్రుడు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు పౌరాణిక ఆధారాలు చెబుతున్నాయి. వేములవాడను చాళుక్యులు రాజధానిగా చేసుకొని పాలించినట్లు చరిత్రలో ఉంది. చాళుక్య రాజులలో మొదటి రాజు వినయాదిత్య యుద్ధమల్లుడు, అతని కుమారుడు అరికేసరి, ఆ తర్వాత రెండో యుద్ధమల్లుడు వేములవాడ కేంద్రంగా రాజ్యాన్ని పాలించారు. చాళుక్య రాజుల్లో చివరివాడు.. భద్రదేవుడి కుమారుడ్కెన మూడో అరికేసరి అని దేవస్థానంలో ఉన్న శిలాశాసనాల ద్వారా తెలుస్తోంది. ఆలయ ప్రత్యేకత: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ధర్మగుండంలో పుణ్యస్నానం చేసి కోడెమొక్కు చెల్లించడం ఈ ఆలయ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఆ తర్వాతే భక్తులు స్వామిని దర్శించుకొని ప్రధాన పూజలైన కల్యాణం, అభిషేకం, అన్నపూజ, కుంకుమ పూజ, ఆకుల పూజ, పల్లకిసేవల వంటి కార్యక్రమాల్లో పాల్గొంటారు. భక్తుల్లో చాలామంది స్వామివారికి తమ తలనీలాలు సమర్పించి తమ ఎత్తు బంగారాన్ని(బెల్లం) స్వామికి మొక్కుగా చెల్లించి.. ఆపై దాన్ని స్వామి ప్రసాదంగా పంపిణీ చేస్తారు. ప్రతినెలా దాదాపు 10లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకొంటారని అంచనా.

ప్రధాన వేడుకలు: ఆలయంలో ఏటా మహాశివరాత్రి సందర్భంగా మూడురోజులపాటు వైభవంగా జాతర నిర్వహిస్తారు. సుమారు 5-6 లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకుంటారు. ఆపై శ్రీరామనవమి సందర్భంగా జరిగే శివ కల్యాణోత్సవాలు ఈ క్షేత్రం ప్రత్యేకతల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు. పదివేలమంది హిజ్రాలు, 25 వేల మంది శివపార్వతులు శ్రీరామనవమి రోజున శివుడిని పెళ్లాడతారు. అలాగే.. త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు, ముక్కోటి ఏకాదశి, దసరా నవరాత్రోత్సవాలూ ఇక్కడ విశేషంగా నిర్వహిస్తారు. మాస శివరాత్రి, ఏకాదశి రోజున స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. మహాశివరాత్రి రోజున స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశిపూజ, మహాలింగార్చన చేస్తారు. ఇందులో పాల్గొనే దంపతులతో పాటు కుటుంబసభ్యులను అనుమతిస్తారు. కల్యాణపూజలో పాల్గొన్న భక్తులకు 20లడ్డూలు, భోజన వసతి కల్పిస్తారు.

ఆలయాన్ని ఉదయం 4 గంటలకు తెరిచి రాత్రి 10.20 గంటలకు పవళింపుసేవ అనంతరం మూసివేస్తారు.

ధర్మదర్శనం ఉచితం, ప్రత్యేక దర్శనం రూ. 20, ప్రత్యేక ప్రవేశదర్శనం రూ. 100

సాధారణ దర్శనం: ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, రాత్రి 7.30 నుంచి 8.30 వరకు

ప్రత్యేక దర్శనం: ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7.30 వరకు. ఒక టికెట్‌పై నలుగురిని మాత్రమే అనుమతిస్తారు.

ప్రత్యేక దర్శనం టికెట్లకు పరిమితి లేదు.

దర్శ సమయాల్లో ఎలాంటి విరామం లేదు.

ప్రత్యేక దర్శనం టికెట్ల వివరాలు: ప్రత్యేక దర్శనం రూ. 20, త్వరిత దర్శనం రూ. 100

ఆలయప్రాంగణంలోని ఉప ఆలయాలు

, అనంతపద్మనాభస్వామి ఆలయం, బాలా త్రిపురసుందరీదేవి ఆలయం, మహిషాసురమర్ధిని ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం.

ఉపాలయాల్లో ప్రత్యేక పూజలు లేవు. అన్ని చోట్లా ఉచిత దర్శనమే.

ఆర్జిత సేవలు.. ప్రధానపూజలు

ఆలయంలో.. తెల్లవారుజామున 4.35 గంటల నుంచి 5 గంటల వరకూ ఉచిత సర్వదర్శనం.

ధర్మదర్శనం, అభిషేకం ఉదయం 6.15 నుంచి 11.30 వరకు ఉచితంగా ఉంటుంది.

అన్నపూజ మధ్యాహ్నం 12.15 నుంచి 2 గంటల వరకు.. టికెట్ ధర రూ. 200, రూ. 600.

బిల్వార్చన, శివార్చన మధ్యాహ్నం 2.30 నుంచి 6 వరకు, టికెట్ ధర రూ.600.

ఆకుపూజ రూ. 150, మహాపూజ రూ. 100, పల్లకిసేవ రూ. 200, పెద్దసేవలు రూ. 350.

నిత్యకల్యాణం ఉదయం 10.30 నుంచి 12.30 వరకు.. టికెట్ ధర రూ. 1000.

అన్నపూజల నివేదన: ఉదయం 11.40 నుంచి మధ్యాహ్నం 12.10 వరకు.. టికెట్ ధర రూ. 200

శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం మధ్యాహ్నం 1 గంట నుంచి 3 వరకు, టికెట్ ధర రూ. 350

కుంకుమపూజ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు, టికెట్ ధర రూ. 150

మహాలింగార్చన సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8.30 వరకు... టికెట్ ధర రూ. 1000

గండదీపార్చన ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 వరకు.. టికెట్ ధర రూ. 5

కోడెమొక్కులు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 వరకు.. టికెట్ ధర సాధారణం రూ. 100, ప్రత్యేకం రూ. 200

ఆలయంలో పూజలకు ఆన్‌లైన్ సౌకర్యం లేదు.

ఆలయ ప్రాంగణంలోని ఉప ఆలయాలైన రామాలయం, అనంతపద్మనాభస్వామి ఆలయం, బాలత్రిపురసుందరీదేవి ఆలయం, మహిషాసురమర్ధిని ఆలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేకపూజలు లేవు. దేవతామూర్తుల పూజలు, టికెట్లు, పల్లకిసేవలు, పెద్దసేవలు, కల్యాణాలు

ఆలయంలో నిర్వహించే పూజలు నిర్వహించే సమయాలు

మధ్యాహ్న పూజ ప్రదోషకాల పూజ నిశికాల పూజఆలయంలో ఇతర పూజలు మాస శివరాత్రికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహాలింగార్చన ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ప్రదోశపూజ పునర్వసు నక్షత్రం రోజున మహాన్యాసపూర్వ ఏకాదశ రుద్రాభిషేకం, ఉప ఆలయాల్లో సదస్యం రేవతి నక్షత్రం సందర్భంగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ఉపాలయంలో సదస్యంప్రత్యేక రోజులు.. విశిష్ట పూజల

# హనుమాన్ చాలీసా పఠించడం వల్ల ఎన్ని ప్రయోజనాలో తెలుసా...



హిందూ మత విశ్వాసాల ప్రకారం, హనుమంతుడిని కలియుగ ప్రత్యక్ష దైవంగా పరిగణిస్తారు. ఆంజనేయుడి దర్శనంతో తమ జీవితంలోని కష్టాలన్నీ తొలగిపోతాయని నమ్ముతారు. 2023 హిందూ పురాణాల ప్రకారం, ఆంజనేయ స్వామికి ఎంతో విశిష్టత ఉంది. చిరంజీవి అయిన మారుతీ నేటికీ భూమి తిరుగుతున్నాడని చాలా మంది నమ్మకం. ఆంజనేయుడిని ఆరాధించడం వల్ల ఇంట్లో సంతోషం, ఆనందం, సంపద, సానుకూల శక్తి పెరుగుతాయని నమ్ముతారు. ఇదిలా ఉండగా.. శ్రీరాముడికి భక్తుడైన ఆంజనేయ స్వామిని ప్రసన్నం చేసుకుంటే శ్రీరాముని ప్రత్యేక అనుగ్రహం లభిస్తుంది. అంతేకాదు హనుమాన్ చాలీసా పఠించడం వల్ల మన జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఈ నేపథ్యంలో హనుమాన్ జయంతి రోజున హనుమంతుడిని పూజించి.. హనుమాన్ చాలీసా పఠించడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం... హనుమంతుడు శ్రీరామునికి గొప్ప భక్తుడు. హనుమ భక్తికి మెచ్చి శ్రీరాముడు ప్రసన్నుడయ్యేవాడని పురాణాల్లో వివరించబడింది. ఎక్కడై శ్రీరామ కీర్తనలు, రామ కథలు, రాముని పాటలు వస్తాయో.. అక్కడ ఆంజనేయస్వామి ఏదో ఒక రూపంలో వస్తారని, భక్తుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తారని చాలా మంది నమ్ముతారు. అలాగే మంగళవారం నాడు రావి ఆకులపై బెల్లం నూనెతో కలిపిన మిశ్రమాన్ని తీసుకుని, ఆ ఆకులపై రాముని పేరు రాసి ఆంజనేయుడికి నైవేద్యంగా పెడితే కష్టాల నుంచి విముక్తి లభిస్తుంది.

వాస్తు ప్రకారం, ఇంట్లో హనుమాన్ ఫోటో పెట్టాలనుకుంటే.. ఈ విషయాలు గుర్తుంచుకోండి...!

దుష్ట శక్తుల ప్రభావం తొలగిపోయేందుకు..

జయ హనుమాన జ్ఞానగుణసాగర
జయ కపీశ తిహుం లోక ఉజాగర..
రామదూత అతులితబలధామ
అంజనీ పుత్ర పవనసుతనామా..

ఈ శ్లోకాన్ని హనుమాన్ జయంతి రోజున ఒక్కసారి పఠిస్తే చాలు దుష్ట శక్తుల నుంచి విముక్తి లభిస్తుందని.. అంతేకాదు కొండంత ధైర్యం వస్తుందని పండితులు చెబుతారు. ఈ శ్లోకాలన్నీ పరమ పవిత్రమైన హనుమాన్ చాలీసాలో ఉన్నాయి.

**మంగళ, శనివారాల్లో..**

ఆంజనేయ స్వామికి సింధూరం అంటే ఎంతో ఇష్టం. తనకు ఎంతో ప్రీతికరమైన మంగళవారం, శనివారాల్లో పచ్చిమిర్చి సమర్పించడం వల్ల శుభప్రదంగా పరిగణించబడుతుంది. అంతేకాకుండా, హనుమంతునికి శనగలను సమర్పించడం ద్వారా అన్ని రకాల ప్రతికూల శక్తుల నుంచి విముక్తి లభిస్తుంది. హనుమాన్ చాలీసాను ప్రతిరోజూ పఠించడం వల్ల వ్యక్తి జీవితంలోని కష్టాలన్నీ తొలగిపోతాయని, వారి జీవితంలో ఎలాంటి సమస్యా ఉండదని చాలా మంది నమ్ముతారు.

హనుమాన్ చాలీసా పఠించే వ్యక్తికి బలం, తెలివి, మేధస్సు పెరుగుతుంది.. అదే విధంగా అన్ని రకాల దుఃఖాలన్నీ దూరమవుతాయి. హనుమంతుడిని సానుకూలతకు చిహ్నంగా పరిగణిస్తారు. వాయుపుత్రుడైన హనుమంతుడిని భక్తి శ్రద్ధలతో పూజించడం వల్ల అన్ని రకాల వ్యాధుల నుంచి విముక్తి లభిస్తుందని, ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటారని, ఆంజనేయుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని చాలా మంది నమ్ముతారు.

# గరుడ పురాణంలో దానధర్మాల విశేషాలు..



హిందూ మతంతో పాటు ఏ మతంలో అయినా దాన ధర్మాలు చేయడం చేయడం అనేది ఒక పుణ్య కార్యంగా పరిగణించబడుతుంది. ఎవరైతే తమ సామర్థ్యం మేరకు నిరుపేదలకు, నిస్సహాయులకు దానధర్మాలు చేస్తారో.. వారికి మరణానంతరం కూడా ఎంతో పుణ్య ఫలం లభిస్తుందని గరుడ పురాణంలో వివరించబడింది. ఈ సందర్భంగా గరుడ పురాణం ప్రకారం, దానధర్మాల ప్రాముఖ్యత ఏమిటి, గరుడ పురాణం ప్రకారం ఎవరికి దానం చేయాలి.. దాన ధర్మాలు చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలగనున్నాయనే ఆసక్తికరమైన విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం...

దానధర్మాలు చేయడం వల్ల పుణ్యఫలాలు పెరుగుతాయని, ఈ జన్మలోనే కాకుండా వచ్చే జన్మలోనూ మంచి ఫలాలు వస్తాయని నమ్ముతారు. గరుడ పురాణంలోని ఆచార కాండలో, నీతిసార అధ్యాయంలో, సంతోషకరమైన, సంపన్నమైన జీవితం కోసం ఏమి చేయాలనే వివరాలు ప్రస్తావించబడ్డాయి. అందులో ముఖ్యమైన విషయం దానధర్మాలు. వీటిని ఎవరైతే తమ జీవితంలో అలవర్చుకుంటారో వారికి ధనానికి అస్సలు లోటుండదని గరుడ పురాణంలో వివరించబడింది.

దానధర్మాల ప్రాముఖ్యత..

గరుడ పురాణం ప్రకారం, పేదవారు ఎప్పటికీ దాన ధర్మాలు చేయకూడు. పేదవారిగా ఉన్నప్పుడు దానం చేయడం వల్ల మరింత పేదలుగా మారొచ్చు. కాబట్టి పేరు ప్రతిష్టల కోసం దానధర్మాలు చేయడం మానుకోండి. అయితే ఎవరు దానం చేయాలంటే.. ఒక వ్యక్తి తాను సంపాదించిన సొమ్ము లేదా ఆస్తిలో పదో వంతు అంటే పది శాతం వరకు దానం చేయాలని శాస్త్రాల్లో వివరించబడింది. ఎవరికైతే అవసరం ఉంటుందో వారికే దానం చేయాలి. అప్పుడే మీరు చేసిన దానానికి తగిన ఫలితాలు లభిస్తాయి.

డబ్బులు ఎక్కువగా ఉండే వారు..

ఎవరి దగ్గర అయితే ఎక్కువ డబ్బులు ఉంటాయో వారు కచ్చితంగా పేదలకు సహాయం చేయాలి. దీని వల్ల మీకు ప్రయోజనం చేకూరుతుంది. అలాగే తల్లిదండ్రులు తమ బిడ్డలకు ఎల్లప్పుడూ మంచి మర్యాదల గురించి నేర్పించి, వారిని సంస్కారవంతులుగా తయారు చేయాలి. ఇలా చేయని వారి తల్లిదండ్రులకు సమాజంలో అవమానాలు ఎదురవుతాయి.

స్వప్రయోజనాల కోసం దోపిడీలు చేయకండి..

మీ స్వలాభం కోసం ఎవరికీ చెడు చేయకూడదు. ఎవరి దగ్గర దోపిడీ చేయడం వంటివి చేయకండి. ఒకవేళ ఇలా చేస్తే మీరు కఠినమైన శిక్షను ఎదుర్కోవాల్సి వస్తుంది. అలాగే ఇతరులను మీ స్వప్రయోజనాల కోసం వాడుకున్నప్పుడు కూడా మీరు తాత్కాలికంగా సంతోషపడినప్పటికీ, దాని వల్ల మీకు తర్వాత కఠినమైన శిక్షలు అమలవుతాయి.

అన్యాయం, మోసం చేసే వ్యక్తులకు ఎప్పటికీ దాన ధర్మాలు చేయకండి. అలాంటి వ్యక్తులకు ఎంత వీలైతే అంత దూరంగా ఉండాలి. అయితే ఎల్లప్పుడూ మంచి లేదా నీతి నిజాయితీగా ఉండే వ్యక్తులతో కలిసి ఉండాలి. వీరి వల్ల సమాజంలో మీకు గౌరవం, ప్రతిష్ట లభిస్తుంది.

# దైవలీలలను ఛేదించతరమా

భారతదేశం అంటేనే అంతుచిక్కని మిస్టరీలకు పెట్టింది పేరు. భారతదేశం ఆధ్యాత్మికానికి నిలయం. దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా అద్భుతమైన దేవాలయాలు దర్శనమిస్తూనే వుంటాయి. అయితే వీటిలో కొన్ని మిస్టరీతో మిళితమై ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. అలాంటి మిస్టరీలు ఇప్పటివరకూ వీడనే లేదు. పరిశోధకుల కన్నుకు కూడా వాటి అంతుచిక్కలేదు. మన దేశంలో ఎన్నెన్నో మిస్టరీలున్న దేవాలయాలు అనేకం వున్నాయి. వాటన్నిటికీ ఒక్కొక్క దేవాలయానికి ఒక్కొక్క ప్రత్యేకత కలిగివుంది. వాటి అద్భుతాలను తెలుసుకుందాం మహారాష్ట్రలో వున్న ఒక చిన్న గ్రామం. ఈ వూరిలోని ఏ ఒక్క ఇంటికి కూడా తలుపులుండవు. అయితే ఇక్కడ దొంగ తనాలు జరిగిన సంఘటన ఒకటి కూడా లేదు.

ఒకవేళ దొంగత నం చేస్తే అక్కడ వుండే శనిదేవుడు.. శని రూపంలో శిక్షిస్తాడని భక్తుల నమ్మకం. మరో విశేషం ఏంటంటే డబ్బులు దాచిపెట్టే బ్యాంకులకు కూడా ఇక్కడ వారు తాళాలు వేయరు.

**యాగంటి నందీశ్వరుడు**

ఆంధ్రప్రదేశ్‌లో ఇది ప్రసిద్ధిచెందిన క్షేత్రం. ఇక్కడ వున్న నంది విగ్రచహం మిస్టరీ ఇప్పటివరకూ వీడనేలేదు. మొదట్లో చిన్నగావున్న నంది విగ్రచహం రాను రాను పెరుగుతూ వచ్చి ఆలయప్రాంగణాన్ని ఆక్రమించుకుందని స్థానికులు చెబు తూంటారు. దీనికి సైంటిస్టులు చెప్పే మాట ఏమిటంటే.. ఆ రాయి పెరిగే స్వభావ గుణాన్ని కలిగివుందని, అందుకే ప్రతి 20 ఏళ్ళకు ఒక ఇంచి చొప్పున పెరుగుతూ ఉంటుందని అంటుం టారు. అయితే భక్తుల నమ్మకం మాత్రం అది కాదు. యుగాంతంలో ఆ నంది పైకి లేచి రంకె వేస్తుందని అక్కడి భక్తులందరూ నమ్ముతూవుంటారు..

**గాలిలో తేలే లేపాక్షిలో స్థంభం**

ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో లేపాక్షి వుంది. ఇక్కడవున్న స్థం భాలు చాలా మిస్టరీగా మిగిలిపోయాయి. ఈ ఆలయాన్ని 16వ శతాబ్దంలో నిర్మించారు. ఈ స్థంభం క్రింద పేపర్‌కానీ, క్లాత్‌కానీ ఈజీగా పట్టిం చేయొచ్చు. అంటే స్థంభానికి ఫ్ల%అ%ోర్‌కి మధ్య గ్యాప్ ఉంటుందన్నమాట. స్థంభం క్రింద ఫ్ల%అ%ోర్ ఏ సపోర్ట్ లేకుండా ఆలయాన్ని మోస్తుందని అర్థం. స్థంభం నేలని తాకకుండా ఆలయాన్ని ఎలా మోస్తుందో, ఇంతవరకు ఎవ్వరూ చెప్పలేకపోయారు..

**తంజావూరులో మిస్టరీ**

తంజావూరులోని బృచహదీశ్వరాలయం ఇప్పటికి ఒక మిస్టరీగానే వుంది. దీనిని రాజరాజచోళుడు 11వ శతాబ్దంలో నిర్మించాడు. ఈ ఆలయంలో రచహ స్యం దాగి వుంది. ఈ ఆలయంలో దాగిన రచహస్యం నీడ. ఈ ఆలయపు నీడలు ఎవరికి కనిపించవు. సంవత్సరం పొడుగునా ఏ రోజు చూసినా.. సాయంత్రంవేళ ఆ దేవాలయం నీడలు భూమి మీద పడకపోవడంతో ఇది ఎవరికీ అంతుచిక్కని రచహస్యంగా మిగిలిపోయింది. అలాగే ఆ ఆలయానికి ఉపయోగించిన గ్రానైట్‌ను కూడా ఎక్కడ నుండి తీసుకోచ్చారనేది కూడా తెలియదు.

**పూరీజగన్నాథ్ ఆలయం**

పూరీజగన్నాథ్ ఆలయంలో నీడ ఎలాంటి సమయంలో కూడా కనిపించ దు. అంతేకాదు పూరీక్షేత్రానికి సమీపంలో బంగాళాఖాతం



సముద్రం వుంది. ఆ సముద్రపు శబ్దం కూడా ఈ ఆలయంలోకి వినిపించదు. ఆలయ సించహద్వారం వరకూ సముద్రఘోష వినిపిస్తుంది. అది దాటి లోపలికి వెళ్తే శబ్దం అనేదే వుండ దు. మరి ఆ టెక్నాలజీ ఏంటో కూడా అంతుచిక్కలేదు

**ప్రతీ ఇంట్లో పాములకు**

మహారాష్ట్రలోని షోలాపూర్ మ నం రోజూ ఉపయోగించే బెడ్ షీట్‌ల కు పెట్టిందిపేరు. ఇక్కడ ఒక వింత గ్రామం వుంది పేరు షెత్పల్.. ఈ గ్రామంలో పాములకు పూజ చేయ టం ఆనవాయితీ. ఈ గ్రామంలో ప్ర తి ఇంట్లో పాములకు కూడా ఒక గది వుంటుంది. ప్రతి ఇంట్లో మనుష్య లు తిరిగినట్టే పాములు కూడా తిరు గుతూవుంటాయి. కాని ఇంతవరకూ ఆ గ్రామంలో ఏ పాము ఎవరినీ కరి చినట్టు కంప్లైంట్స్ కూడా లేవు. ఏమై నా పాము తిరుగుతోంది.. అంటేనే భయమేస్తోంది కదూ!

**తేళ్ళే కాపలా కాసే అమ్రోహా**


ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహా అనే పుణ్యక్షేత్రం చుట్టూ కాపలాగా ఎవరుంటా రో తెలుసా, తేళ్ళు!! అవును.. ఇక్కడ ఆలయం లోపల.. చుట్టూ తేళ్ళు తిరుగుతూ నే వుంటాయి. ఒకటి కాదు, రెండు కాదు వేల సంఖ్యలో. అయితే ఇవి అక్కడకు వచ్చే భక్తులను కుట్టవు. వారు వాటిని పట్టుకుంటారు కూడా. తూర్పు గోదావరి జిల్లాలోని దివిలి గ్రామంలో తిరుపతి అనే ఊరు ఉంది అక్కడ వేంకటేశ్వర ఆలయం ఉంది అది ఎవరు ఎంత ఎత్తులో ఉంటే అంతే ఎత్తు లో కనిపిస్తుంది. ఇలాంటి ఎన్నో మిస్టరీలు మనదేశంలో ఉన్నాయి. వీటి రచహస్యా లు ఏంటి అన్నది మన శాస్త్రవేత్తలకు ఇంతవరకు అర్థం కాలేదు. ఇప్పటికి అవి మిస్టరీగానే ఉండిపోయాయి.

# రాధాకృష్ణుల సేవాభాగ్యం



రాధాకృష్ణులు వేర్వేరు కాదని, శ్రీకృష్ణుని అంతర్గత శక్తియైన 'హ్లాదినీ శక్తి' స్వరూపమే ఆమె అని 'శ్రీ చైతన్య చరితామృతం' వెల్లడించింది. సుమారు 5,000 సంవత్సరాల కిందట భగవంతుడు భూమ్మీద అవతరించి తన లీలలను ప్రదర్శించినప్పుడు రాధారాణి కూడా ఆవిర్భవించింది. ఒకనాడు వృషభాను మహారాజు యమునా నదీతీరాన స్నానానికి వెళ్లాడు. నదిలో ఒక బంగారు పద్మం తేలియాడుతూ వేయి సూర్యుల కాంతితో ప్రకాశిస్తూ కనిపించింది. వెంటనే నదిలోకి దిగి దాని దగ్గరకు వెళ్లగా, అందులో ఎంతో అందమైన, ప్రకాశవంతమైన ఒక పాపను చూశాడు. ఆ పాపను ఇంటికి తీసుకువచ్చి తన భార్యయైన కీర్తిదకు చూపించగా, ఆమె పరమానందభరితురాలైంది. సంతానం లేని ఆ దంపతులు ఆ పాప ను అల్లారుముద్దుగా పెంచుకోసాగారు. కానీ, ఆ పాప ఎన్ని రోజులైనా కళ్లు తెరువకపోవటంతో వారు చాలా బాధపడ్డారు. నారదముని సలహాతో ఆమె పుట్టినరోజు సంబురాలను ఎంతో ఘనంగా ఏర్పాటుచేశారు. ఆ వేడుకలకు ఆహ్వానం పొందిన నందమహారాజు దంపతులు కూడా కృష్ణబలరాములతో కూడివచ్చారు. అప్పుడు చిన్ని కృష్ణుడు నేల మీద పాకుతూ ఆ ఉయ్యాల దగ్గరికి వెళ్లి రాధారాణిని చూడటంతోనే ఆమె కళ్ళు తెరిచింది. ఆమె తదేకంగా శ్రీ కృష్ణుడినే కొంచెం సేపు చూస్తుండి పోయింది. రాధారాణి కళ్ళు తెరుచుకోవడంతో వృషభాను, కీర్తిద దంపతుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. అక్కడున్న వారంతా అది చూసి ఆనందపరవశులయ్యారు.పద్మపురాణం, పాతాళకాండలో శ్రీమతి రాధారాణి సర్వోన్నత శ్రేష్ఠ స్థానాన్ని గురించిన వివరాలున్నాయి. రాధారాణి శ్రీ కృష్ణునకు అత్యంత ప్రియతమురాలు. 'రాధాకుండం' అనే కొలను కూడా అత్యంత ప్రియమైంది. గోపికల్లో రాధయే శ్రీ కృష్ణునకు పరమ ప్రియురాలు. రాధారాణియే శ్రీకృష్ణుని పట్టమహిషి అని కూడా 'బృహత్ గౌతమీయ తంత్రం' పేర్కొన్నది. దివ్య దేవతా స్వరూపిణి అయిన రాధారాణి శ్రీకృష్ణుని అర్ధాంగి. లక్ష్ములలో ఆమెయే ప్రధానురాలు. సర్వాకర్షకుడైన భగవానుని ఆకర్షించే సమస్తాకర్షణలూ ఆమెలో ఉన్నాయి. ఆమెయే దేవదేవుని ఆది అంతరంగశక్తి. శ్రీ మద్భాగవతంలో శ్రీ శుక మునీంద్రులవారు 'రాధ' అనే నామాన్ని ప్రస్తావించిన వైనం 'దశమస్కంధం'లో (10.30.28) చూస్తాం. 'అనయారాధితో నూనం భగవాన్ హరిరీశ్వరః' అనే ఈ శ్లోకంలోని 'ఆరాధితః' అనే మాట రాధారాణిని సూచించేదని శ్రీల విశ్వనాథ చక్రవర్తి ఠాకూరుల వారు తమ భాష్యరచనలో తెలిపారు. శ్రీ కృష్ణుని ఆరాధనకు ప్రతిరూపమే శ్రీమతి రాధారాణి. శ్రీ కృష్ణుని సేవించటంలోనే ఆమె ఎంతో ఆనందాన్ని పొందుతుంది. నిత్యం ఆ దేవదేవుని సేవలో నిమగ్నులై ఉండే లక్ష్మీదేవి, గోపికలకు సైతం రాధారాణియే మూలాధారం. ఈ విషయాన్ని ఆచార్య బలదేవ విద్యాభూషణుల విరచితమైన 'వేదాంత శ్యమంతకం' వెల్లడించింది.'సమస్త అవతారాల్లో ఏ విధంగా శ్రీకృష్ణుడే స్వయం భగవంతునిగా పరిగణించబడుతాడో, అదేవిధంగా లక్ష్మీదేవి సమస్త అవతారాలకు శ్రీమతి రాధారాణియే ఆదిమూలమై ఉన్నది' (వేదాంత శ్యమంతక (2.37). కనుక, భక్తిమార్గంలోకి ప్రవేశించిన వారందరికీ రాధారాణి చరణాశ్రయమే సర్వశ్రేయస్కరం. ఆమె కృపలేనిదే శ్రీ కృష్ణుని సమీపించడం అసాధ్యం. అందుకే, భక్తులు ముందుగా రాధారాణి కృపను అర్థిస్తారు. తల్లి అనుగ్రహిస్తే తండ్రి తేలిగ్గా ప్రసన్నుడైనట్లు శ్రీకృష్ణుడు వెంటనే వారిని కరుణిస్తాడు. 'రాధాకృష్ణుల సేవాభాగ్యాన్ని' అనుగ్రహించమని ప్రార్థించే సులభమైన మార్గమే 'హరేకృష్ణ' మహామంత్రం. ఇందులోని 'హరే' అనే నామం సైతం శ్రీకృష్ణుని అంతర్గత శక్తియైన రాధారాణిని సూచిస్తుంది. 'హరేకృష్ణ' మంత్రాన్ని నిత్యం జపించడం వల్ల కలి కల్మషాల నుంచి విముక్తులమై, రాధాకృష్ణుల అనుగ్రహాన్ని తప్పక పొందగలం.

# సంసార వృక్షఫలం మోక్షమే!



భగవంతుడు ఈ శరీరాన్ని ఎందుకిచ్చాడనే అసహనంతో ప్రశ్నించేవాళ్లు చాలామంది ఉంటారు. ఈ శరీరం అనేది లేకపోతే ఏ కష్టాలూ ఉండవని వారి తలంపు. అటువంటి వారికి శరీరం విలువ తెలియదనే చెప్పాలి. జన్మలలో మానవజన్మ ఉత్తమమైంది. నిజానికి భగవంతుడు జీవులను ఉద్దేశించి 'మీకే జన్మ కావాలని' అడిగితే ఆయనను 'మానవజన్మ ఇమ్మని' కోరుతాం. ఆశ్చర్యం ఏమంటే, భగవంతుడు మొదట మానవుడినే సృష్టించినట్లు వేదాది గ్రంథాలు చెబుతున్నాయి. 'యః ఈశే అస్య ద్విపదః చతుష్పదః (23-3)' అన్నది యజుర్వేదం. రెండు పాదాలుగల ఉత్తమజన్మ మానవజన్మే. ఆ తర్వాతనే నాలుగు పాదాలు, అంతకంటే ఎక్కువ పాదాలుగల జన్మలు కలిగాయి. జీవకోటికి సుఖదుఃఖాలు అనుభవించడానికే సృష్టి ఉద్దేశితమైంది. మానవ శరీరం సృష్ట్యాదిలో భగవంతుని కరుణతో అయాచితంగా లభించిందే. బుద్ధిమంతులైన మానవులు సృష్టిగతమైన ఈ రహస్యాన్ని తెలుసుకొని వ్యవహరిస్తారు. మానవ శరీరం ఎంతో పుణ్యం చేస్తేగాని లభించదని మనందరికీ తెలుసు. కానీ, మొదట అయాచితంగా భగవంతుడు దాన్ని మనకు ఇచ్చిన విషయమే మన గ్రహింపులోకి రాదు. భగవంతుడే సృష్టికర్త. అతడు యజుర్వేదంలో (స ఓతశ్చ ప్రోతశ్చ విభూః ప్రజాసు. 32-8) చెప్పినట్లు అన్నింటిలోను ఓత ప్రోతమై ఉన్నాడు. ఇక్కడ 'అన్ని' అంటే సర్వ పదార్థాలని భావించాలి. మరి, సృష్టికంటే ముందు 'అతడొక్కడే ఉన్నాడా? అతనిలో ఏమీ లేవా?' అనే ప్రశ్న కలుగుతుంది. దానికి సమాధానం 'ఛాందోగ్యోపనిషత్తు'లో ఉంది. 'సదేవ సౌమ్యేదం అగ్ర ఆసీదేక మేవా ద్వితీయమ్' (6-2-1). సృష్టికంటే ముందు భగవంతుడు ఒక్కడే ఉన్నాడు. అతడు అద్వితీయుడు అనే విషయం 'సత్' పదం వల్ల తెలుస్తున్నది. భగవంతుడు సూక్ష్మ పదార్థాలలోకెల్లా సూక్ష్మమైనవాడు. కనుకనే అంతటా వ్యాపించి ఉన్నాడు. పరమాణువులు సూక్ష్మమైనవి. అవి జ్ఞానం లేనివి. జీవులు వాటికంటే సూక్ష్మమైనవి. అవి జానం కలిగినవి. పరమాణువులకంటే, జీవులకంటేకూడ సూక్ష్మమైనవాడు భగవంతుడు. 'ముండకోపనిషత్తు' దీనిని ధ్రువపరుస్తున్నది. 'సూక్ష్మాచ్చ సూక్ష్మాతరం విభాతి' (3-1-7). సూక్ష్మమైన ప్రకృతిని నామరూప జగత్తుగా మార్చినవాడు భగవంతుడే. శరీరధారియైన జీవునికే రూపం, నామం లభిస్తాయి. నిజానికి జీవుడు అణువుకంటే సూక్ష్మమైనవాడు కనుక, అతనికి రూపం లేదు. శరీరంలోకి ప్రవేశించేంత వరకు పేరుకూడా లేదు. ఆత్మజ్ఞానం లేకపోవడం వల్ల తానే శరీరంగా భావించినప్పుడు, శరీరసుఖం కోసం కర్మలు చేస్తూ జన్మలు ఎత్తుతుంటాడు మానవుడు. కానీ, ఈ పాంచభౌతికమైన శరీరంలో తాను ఉన్నట్లు, దానికంటే భిన్నమైనట్లు, దాన్ని వదులుకోవడమే శ్రేయస్కరమైనట్లు ఎప్పుడైతే భావిస్తాడో అప్పుడు మానవుడు పురుషార్థాలపట్ల దృష్టి పెడతాడు. 'శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్' అనే సూక్తిని ఆకళింపు చేసుకొని ధర్మకార్యాలే తలపెడతాడు. పరోపకార కర్మలకే ప్రాధాన్యమిస్తూ, యథోచితంగా లభించిన సంపదతో జీవితాన్ని కొనసాగిస్తూ, సుఖాలను అనుభవిస్తూ పరమ పురుషార్థమైన మోక్షం వైపు సాగుతాడు. మనం ఎప్పుడైతే నిష్కామబుద్ధితో కర్మలు చేస్తామో అప్పుడే ప్రకృతి బంధనాలనుంచి బయటపడగలుగుతాం. కర్మనే మనల్ని బంధిస్తుంది. అదే తిరిగి మనలను మోక్షం వైపు మళ్లిస్తుంది. 'కర్మ వై చిత్ర్యాత్ సృష్టి వైచిత్ర్యమ్' (సాంఖ్యం? 6-46). కర్మ వైచిత్రివల్లే ఈ విచిత్రమైన సృష్టి రచన జరిగింది. ఎప్పుడైతే కర్మబంధనాల నుంచి మనకు విముక్తి లభిస్తుందో, అప్పుడే విశ్రాంతి లభిస్తుంది. నదులు ప్రవహిస్తూ సముద్రాన్ని చేరి నామరూపాలు విడిచి కనిపించకుండా పోయినట్లుగా, జ్ఞానికూడా నామరూపాలను విడిచి, పరాత్పరుడైన భగవంతున్ని చేరుకొంటాడు. ఇది నిష్కామకర్మ యోగం వల్ల మాత్రమే సాధ్యమవుతుంది. అటువంటి యోగి తన యోగాగ్నిలో కర్మలను దగ్ధం చేసుకోగలుగుతాడు. సంసార బంధనాలనుంచి బయటపడి మోక్షస్థితిని చేరుకొంటాడు.



# కైకేయిలో అంత స్వార్థమా?

**రామాయణంలో కైకేయి తన భర్త (దశరథుడు)ను కోరరాని వరాలు కోరడం న్యాయమేనా? తన కొడుకు (భరతుడు) మనసు తెలుసుకోకుండా స్వార్థబుద్ధిని చూపడం ఎంతవరకు ధర్మం?**

రామాయణం ఆత్మ ప్రధాన కావ్యం. రాముడు సాక్షాత్తు శ్రీమహా విష్ణువు. ఈ అప్రమేయ తత్త్వాన్ని మానవులు తెలుసుకునేందుకే 'కైకేయి పాత్ర' చక్కగా ఉపయోగపడింది. కైకేయి చేసిన 'రామ పట్టాభిషేక భంగం' అనేది పైకి తప్పు వలె కనిపించినా అది లోక శ్రేయస్సుకు జరిగిన మహోపకారంగానే భావించాలి. ఈ విషయం శ్రీరామునికీ తెలుసు కనుకనే చిన్నమ్మను తప్పు పట్టలేదు. ఇంకా, ఎక్కువగానే గౌరవించాడు. మంథరకూడా దేవతలతో ప్రేరేపితమైందే. దీని వెనుక 'రావణాసుర వధ' అనే ఒక బృహత్ కార్యం దాగి వుంది. ఇది జరగాలంటే, రాముడు అయోధ్యను విడిచి వెళ్లక తప్పదు. ఇంతేకాదు, దట్టమైన అడవులున్న అయోధ్య పరిసర ప్రాంత ప్రజలు అటు క్రూరమృగాలతోనూ, ఇటు రాక్షసులతోనూ పీడింపబడుతూ వున్నారు. 'దుష్ట శిక్షణ- శిష్ట రక్షణ'కు రామ వనవాసం అనివార్యం. అసలు, 'కైకేయి వరాలు' కోరక పోతే రామాయణ కావ్యమే లేదు. అయోధ్య నుండి రాముడు బయటకు వెళ్లడానికి బలమైన కారణంగా 'కైకేయి ఉదంతాన్ని' పేర్కొనాలి. ఆమెకూ తెలుసు 'రాముడు తన తండ్రి మాట కాదనడని'. అందుకే, అలాంటి కోరరాని వరాలనే కోరింది. దాని వెనుక ఒక మాతృహృదయాన్ని చూపించడం గ్రంథకర్త గొప్పతనం. ఎంతమంది చెప్పినా కైకేయి తన పట్టుదల వదలలేదు. 'నువ్వు వరాన్ని ఇవ్వకుంటే ఆత్మహత్య చేసుకుంటానని' దశరథుడిని బెదిరించింది కూడా. తల్లిని వారించే శక్తి ఒక్క భరతుడికి మాత్రమే ఉంది. కానీ, ఆ సమయంలో అతను మేనమామల దగ్గర ఉన్నాడు. వరాలు, శాపాలు మానవ ప్రవృత్తికి సంబంధించినవే. అవి అన్నీ కర్మ సిద్ధాంతాన్ని అనుసరించే పుట్టాయన్నదీ గమనార్హం.

# బ్రకోలి సాగులో మెళుకువలు..!



వీటి అన్నింటిలో పోషక విలువల పంటది మొదటిస్థానం. ఈ బ్రకోలి చూడటానికి కాలీ ఫ్లవర్ లాగే ఉంది, పువ్వు ఆకుపచ్చ రంగులో ఉంటుంది. భారతదేశంలో బ్రకోలిని అధికంగా అత్యల్ప ఉష్ణోగ్రతలున్న రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, నీలగిరికొండలు, చదును ప్రాంతాల్లో పండిస్తున్నారు. ఈ బ్రకోలి పంటకు అల్ప ఉష్ణోగ్రతలు అయిన 18-25 డిగ్రీ సెం.గ్రే. వరకూ అవసరం. దక్షిణ భారతదేశంలో బ్రకోలి చాలా తక్కువగా ఉంది. ఇందుకు ప్రధాన కారణం రైతులకు సరైన అవగాహన లేకపోవడమే. బ్రకోలి పంటను షేడేటలో బయట పొలాల్లో కూడా పండించవచ్చని శాస్త్రీయంగా నిరూ పితమైంది.

పోషక విలువలు:బ్రకోలి పువ్వులో ఫోలిక్ ఆమ్లం, విట మిన్-ఎ, విటమిన్-సి, బీటాకెరోటిన్స్, ఖనిజలవణాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో క్యాన్సర్ వ్యాధిని నిరోధించే సల్ఫరోఫెన్ మెండుగా ఉండి, క్యాన్సర్ని మన దరిచేరకుండా కాపాడుతుంది. 100 గ్రా. బ్రకోలి పువ్వులో 2500 ఐ. యు. విటమిన్-ఎ, 113 మి.గ్రా. విట మిన్-సి, 3.6 గ్రా. మాంసకృత్తులు, 5.9 గ్రా. పిండిపదార్థాలు, 103 మి.గ్రా కాల్షియం, 1.1 మి.గ్రా. ఐరన్, 78 మి.గ్రా పాస్పరస్, 282 మి.గ్రా. పొటాషియం, 1.5 మి.గ్రా సోడియంలను కలిగి ఉంటుంది.

ఉష్ణోగ్రత, నేలలు: బ్రకోలి మూడు నెలల పంట. దీనికి 18-25 డిగ్రీల సెం.గ్రే. ఉష్ణోగ్రతలు చాలా అవసరం. 30 డిగ్రీ సెం.గ్రే. ఉష్ణోగ్రతలు ఎ దాటితే పువ్వు రాదు. కావున శీతాకాలంలో డిసెంబర్, జనవరి నెలలు ఆంధ్రప్రదేశ్కు మిక్కిలి అనుకూలం. బ్రకోలికి అన్ని రకాల నేలలు అనుకూలమే. మురుగునీరు ఇంకిపోవు వసతిగల ఎ సారవంతమైన ఎర్రనేలలు మిక్కిలి అనుకూలం.

బ్రకోలి నారుమొక్కలు ప్రధాన పొలంలో నాటడానికి ఒకనెల ముందు విత్తనాలు ప్రోట్రేస్ కొబ్బరి పొట్టు వేసి నారును తయారు చేసుకోవాలి. నెల వయస్సు ఉన్న నారుమొక్కల్ని డిసెం బర్ మొదటి వారంలో ప్రధాన పొలంలో 50 సెం.మీ. మొక్కల మధ్య 30 సెం.మీ. వరుసల మధ్య దూర ఉండేలా నాటుకుంటే మంచిది. 45-45 సెం.మీ., 80-45 సెం.మీ., కూడా పెట్టుకోవచ్చు.పొలం తయారు చేసేటపుడు ఎకరాకు 7.5 టన్నుల చివికిన పశువుల పేడను 4 కిలోల భాస్వరం, పొటా ష్ ను, 28 కిలోల నత్రజని (సగం మొత్తం) నేలలో వేసి తయారు చేయాలి.

నారుకుళ్ళు తెగుళ్ళు: నారు మొక్కల కాండపు మొదళ్ళు తయారై, కుళ్ళి, వడలిపోయి చనిపోతాయి.

దీని నివారణకు ఎత్తైన మడులపై లేదా ప్రోట్రేలలో నారును పెంచాలి. ఎక్కువ నీటితడులు ఇవ్వరాదు.

నివారణ: నారు మొలిచిన తర్వాత కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./ లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చెయ్యాలి

పంట కోత: బ్రకోలి పువ్వులోని మొగ్గలు ఆకుపచ్చగా ఉండి పూర్తిగా విచ్చుకోకముందే పంటను ఉదయం కాని, సాయంత్రం 3 గంటల తర్వాత కానీ కోసుకోవాలి. కోసిన బ్రకోలి పువ్వు బయట ఉష్ణోగ్ర తలో 2-3 రోజుల కంటే ఎక్కువ రోజులు ఉండలేవు. కావున పువ్వులన్నీ శీతలీకరణ గదిలో / ఫ్రిజ్లో 0 డిగ్రీ ల సెం.గ్రే. ఉష్ణోగ్రత వద్ద 95 శాతం తేమ ఉండేలా ఉంచితే వారం రోజుల రకు అవి తాజాగా ఉంటాయి.

# మినుము,పెసర పంటలలో సమగ్ర కలుపు యాజమాన్యం..!



రబీ పంటలుగా మినుము, పెసర విత్తుకోవటానికి అనుకూలమైన సమయం. తొలకరిలో ఏ పంటసాగు చేయకుండా నేలలు ఖాళీగా ఉన్న పరిస్థితులలో రైతులు ముందుస్తుగా రబీ మినుము, పెసర పంటలను సాగుచేసుకోవచ్చు. మినుము, పెసర పైర్లు సళ్ళ మధ్య దూరం కమ్ముకోవాడినికి సుమారుగా 35- 40రోజులు సమయం పడుతుంది ఈ దశ వరకు మినుము, పెసర పైర్లు లో కలుపు సమస్య లేకుండా యాజమాన్యం చేపట్టాలి. కలుపు నివారణ సక్రమంగా లేని దగ్గర, మినుము, పెసర పైర్లలో కలుపు లేకుండా యాజమాన్యం చేపట్టాలి. కలుపు నివారణ సక్రమంగా లేని దగ్గర మినుము, పెసర పంటలలో కలుపు తీవ్రతనుబట్టి దిగుబడులు 50-75 శాతం వరకు గ్గిపోయే అవకాశముంది.కలుపు నివారణ: రైతులు ఈ మధ్యకాలంలో అనేక కారణాలు దృష్ట్యా పూర్తిగా కలుపు మందుల పైనే ఆధారపడే పరిస్థితి వచ్చింది. ఏ కలుపు మందు ద్వారా కూడ వందకి శాతం కలుపు నివారించే అవకాశం లేదు. కాబట్టి కలుపు నివారణలో మంచి ఫలితాలు సాధించటానికి సమగ్ర కలుపు యాజమాన్యం పాటించాలి.వితేముందు దుక్కి బాగా తయారుచేసుకోవటం పైరు విత్తే ముందు అవసరాన్ని బట్టి 2-4 సార్లు నేలను గొర్రు, గుంటకలతో దున్ని పొలంలో ఉన్న కలుపు మొక్కలు పూర్తిగా చనిపోయేటట్టు చేయాలి. అలాగే నేలపై పొరలలో ఉండే కలుపు విత్తనాలు మొలకెత్తేలా చేస్తే మినుము, పెసర విత్తినప్పుడు పైరుతోపాటుగా కలుపు మొక్కలు మొలకెత్తవు.పంట మొక్కలు మొలిచిన కొన్ని రోజుల తరువాత ఇచ్చే నీటి తడులకో లేక వర్షాలకో కలుపు ముందుగానే మొలిచి పెరుగుతాయి కాబట్టి, కలుపు సమస్య తక్కువగా ఉంటుంది. దుక్కి బాగా తయారు చేసుకొని పంట విత్తుకోవటం కలుపు నివారణలో మంచి ఫలితాలు ఇస్తుంది, పూర్వం రోజులలో ఎద్దుల అరకలతో దుక్కి తయారు చేసుకోవలిసి ఉండటంతో అధిక శ్రమ అధిక సమయం తీసుకునేది.కాని నేడు చిన్న కమతాల నుండి పెద్ద కమతాలకు అనువైన అనేక రకాలైన ట్రాక్టర్లు, ట్రాక్టర్లతో నడిచే రోటవేటరు, మల్చరు స్లాషార్, గొర్రులు, గుంటకాలు అందుబాటులోకి వచ్చాయి.ఇవి తక్కువ శ్రమతో, తక్కువ సమయంలో దుక్కి చేసుకోవటానికి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి కాబట్టి వీటిని ఉపయోగించుకొని రైతులు దుక్కి వీలైనంత బాగా తయారు చేసుకొని పైర్లు విత్తుకోవాలి.కలుపు నివారణలో మినుము, పెసర పైర్లలోనే కాక, ఇతర పంటలలోనూ దుక్కి బాగా తయారు చేసుకోవటం అనేది చాలా ముఖ్యమైన అంశం. మొక్కల సాంద్రత సరిపడా ఉండేలా విత్తుకోవాలి. పొలంలో సరైన మొక్కల సాంద్రత ఉన్నపుడు కలుపు సమస్య తక్కువగా ఉంటుంది. కాబట్టి పొలంలో పంట మొక్కల సాంద్రత సరిపడా ఉండేలా ఎకరానికి మినుము 7-8 కిలోలు, పెసర 6-7కిలోలు విత్తిన మోతాదుతో, సాలుకు సాలుకు మధ్య 12 అంగుళాలు దూరం ఉండేలా, విత్తనం 2½-3 అంగూళాల లోతులో మంచి పదునులో విత్తుకోవాలి.

కూలీలతో కలుపు తీయటం: కూలీలు సరిపడా అందుబాటులో ఉన్నప్పుడు విత్తిన 15-20 రోజులకు మొదటిసారి, 30-35 రోజులకు రెండవసారి కలుపు తీయిచడం ద్వారా మినుము, పెసర కలుపు సమస్యను పూర్తిగా అధిగమించవచ్చు.

అంతర సేద్యం: అంతరసేద్యానికి అనువైన అరకలు, ఎద్దులు, అరకలతో సేద్యం చేసే నైపుణ్యంగల పనివారు అందుబాటులో ఉన్నపుడు విత్తిన 20 రోజులకు మొదటసారి, 30-35 రోజులకు రెండవసారి అంతరసేద్యం చేసి, ఆపైన పొలంలో మిగిలిన కలుపు మొక్కలకు కూలీలతో తీయించి. మినుము, పెసర కలుపు సమస్యను అధిగమించవచ్చు. ఈ మధ్యకాలంలో సేద్యానికి అనువైన డీజల్, పెట్రోలుతో నడిచే యంత్ర పరికరాలు కూడా అందుబాటులోకి వచ్చాయి. వాటిని కూడా ఉపయోగించి అంతరసేద్యం చేయవచ్చు. కూలీలు అందుబాటులో లేనప్పుడు అంతర సేద్యానికి వనరులు లేనప్పుడు కలుపు మందుల ద్వారా కలుపు నివారించుకోవచ్చు.

విత్తిన వెంటనే వాడే కలుపుముందులు: మినుము, పెసర విత్తిన వెంటనే లేక విత్తిన 1-2 రోజులలో పెండిమీథాలిన్ 30 శాతం (స్టాంపు, పెండిస్టర్ ) 1.0 లీటర్ లేక అల్లాక్లోర్ 50 శాతం 1.5 లీటర్లు 200 లీటర్లు నీటిలో కలిపి పిచికారి చేసినప్పుడు పంట మొక్కలను, పైరు తొలిదశలో మొలిచే కలుపు మొక్కలను చాలా వరకు నివారించవచ్చు. పెండి మిథాలిన్ కలుపు మందు వెడల్పుకు మరియు గడ్డిజాతికి చెందిన కలుపు మొక్కలను సమర్ధవంతంగా నివారిస్తుంది. ఈ కలుపు మందులు నేల పై పొరలో తగినంత తేమ ఉన్నప్పుడు మాత్రమే సమర్ధవంతంగా పనిచేస్తాయి.

# లక్షలు కురిపిస్తున్న అంజూరా సాగు.!



ఏళ్ల క్రితం మొదలైన పంట ప్రస్తుతం లక్షలు కురిపిస్తోంది. అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలం ధర్మాపురం గ్రామానికి చెందిన రమేశ్ నాయుడు తోటి రైతులకంటే వినూత్నంగా ఆలోచించి ఏడేళ్ల క్రితం అంజూరా సాగు మొదలుపెట్టారు. నాలుగు ఎకరాల్లో సాగు ప్రారంభించి.. తొమ్మిది ఎకరాలకు విస్తరించారు. పూర్తి వివరాలు రైతు మాటల్లోనే తెలుసుకుందాం.. 'ఎవ్వరి సలహాలు తీసుకోకుండా.. సొంతంగా మా ఆలోచనతోనే సాగు ప్రారంభించాం. ఇప్పటికీ స్థానికంగా అంజూరా పంటను కేవలం మేము మాత్రమే చేస్తున్నాం. అయితే ఇతర పండ్ల మొక్కలతో పోలిస్తే అంజూరా మొక్కను నాటుకున్న 8 నెలలకే కాపు మొదలవుతుంది. కాబట్టి, స్వల్ప వ్యవధిలోనే రైతు లాభాలు గడించే వీలుంటుంది. ప్రస్తుతం అంజూరాను పండ్లుగా మాత్రమే కాకుండా.. డ్రై ఫ్రూట్స్ మార్చి విక్రయిస్తున్నాం. కిలో డ్రై అంజూరా రూ.800 ధరకు అమ్ముతున్నాం. మార్కెటింగ్లో సైతం ఎలాంటి ఇబ్బందీ లేకుండా తోట వద్దే పండ్లను అమ్ముతున్నాం. అయితే పండ్ల కంటే డ్రై ఫ్రూట్స్లోనే రైతు అధిక లాభాలు గడించవచ్చు. ప్రస్తుతం వీటికే ఎక్కువ డిమాండ్ ఉంది. నేను సొంతంగా అంటు విధానంలో విత్తన మొక్కలను తయారుచేసి తోటి రైతులకు అందిస్తున్నాను.

డ్రై ఫ్రూట్ కే అధిక ధర: ఎకరా విస్తీర్ణంలో సాగు చేయడానికి పెట్టుబడి కూడా పెద్దగా అవసరం లేదు. మొక్కలకు రూ.16-20 వేలు ఖర్చవుతుంది. సబ్సిడీతో డ్రిప్ ఏర్పాటు చేసుకోవాలి. కాబట్టి, రైతుకు పెద్దగా భారం ఉండదు. ఇక కూలీలు, ఎరువులు ఇతర ఖర్చులన్నీ కలిపి మొత్తం పెట్టుబడి రూ. 40-50 వేల వరకు అవుతుంది. ఎకరా విస్తీర్ణంలో మొక్కల మధ్య 8 అడుగులు, సాళ్ల మధ్య 14 అడుగుల దూరంతో 520 మొక్కలు నాటుకోవాలి. ఒక్కో మొక్క ధర రూ.35-40 వరకు ఖర్చవుతుంది. అయితే మొక్క ఎదుగుదలలో వేగం కోసం సేంద్రియ ఎరువులు వాడటం ఉత్తమం.

ప్రస్తుతం ఎకరా విస్తీర్ణంలో డ్రై, పండ్లతో కలిపి 6-7 టన్నుల దిగుబడి వస్తోంది. కిలో పండ్లకు ధర రూ.100 పలుకుతోంది. డ్రై, పండ్లు కలిపి మొత్తం 4 ఎకరాల్లో రూ.14-16లక్షలు సంపాదిస్తున్నాను. అయితే ఎక్కువ ఉష్ణోగ్రత ఉంటే అధిక దిగుబడి పొందే అవకాశముంటుంది. ఈ పంటకు సీజన్ తో సంబంధం లేదు. మొక్కపై ఎప్పుడూ కాయలు ఉంటాయి. కాబట్టి, రైతు నిరంతరం దిగుబడి పొందవచ్చు. అయితే నవంబర్, డిసెంబర్ నెలల్లో కట్టింగ్ చేస్తే మార్చి నెల వరకు దిగుబడి అధికంగా పొందవచ్చు. కాబట్టి, రైతులు అంజూరా సాగు చేసి అధిక దిగుబడి పొందండి'.


# లక్షలు కురిపిస్తున్న అంజూరా సాగు.!

ఏళ్ల క్రితం మొదలైన పంట ప్రస్తుతం లక్షలు కురిపిస్తోంది. అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలం ధర్మాపురం గ్రామానికి చెందిన రమేశ్ నాయుడు తోటి రైతులకంటే వినూత్నంగా ఆలోచించి ఏడేళ్ల క్రితం అంజూరా సాగు మొదలుపెట్టారు. నాలుగు ఎకరాల్లో సాగు ప్రారంభించి.. తొమ్మిది ఎకరాలకు విస్తరించారు. పూర్తి వివరాలు రైతు మాటల్లోనే తెలుసుకుందాం.. 'ఎవ్వరి సలహాలు తీసుకోకుండా.. సొంతంగా మా ఆలోచనతోనే సాగు ప్రారంభించాం. ఇప్పటికీ స్థానికంగా అంజూరా పంటను కేవలం మేము మాత్రమే చేస్తున్నాం.అయితే ఇతర పండ్ల మొక్కలతో పోలిస్తే అంజూరా మొక్కను నాటుకున్న 8 నెలలకే కాపు మొదలవుతుంది. కాబట్టి, స్వల్ప వ్యవధిలోనే రైతు లాభాలు గడించే వీలుంటుంది. ప్రస్తుతం అంజూరాను పండ్లుగా మాత్రమే కాకుండా.. డ్రై ఫ్రూట్స్ మార్చి విక్రయిస్తున్నాం. కిలో డ్రై అంజూరా రూ.800 ధరకు అమ్ముతున్నాం. మార్కెటింగ్లో సైతం ఎలాంటి ఇబ్బందీ లేకుండా తోట వద్దే పండ్లను అమ్ముతున్నాం. అయితే పండ్ల కంటే డ్రై ఫ్రూట్స్లోనే రైతు అధిక లాభాలు గడించవచ్చు. ప్రస్తుతం వీటికే ఎక్కువ డిమాండ్ ఉంది. నేను సొంతంగా అంటు విధానంలో విత్తన మొక్కలను తయారుచేసి తోటి రైతులకు అందిస్తున్నాను. డ్రై ఫ్రూట్ కే అధిక ధర: ఎకరా విస్తీర్ణంలో సాగు చేయడానికి పెట్టుబడి కూడా పెద్దగా అవసరం లేదు. మొక్కలకు రూ.16-20 వేలు ఖర్చవుతుంది. సబ్సిడీతో డ్రిప్ ఏర్పాటు చేసుకోవాలి. కాబట్టి, రైతుకు పెద్దగా






భారం ఉండదు. ఇక కూలీలు, ఎరువులు ఇతర ఖర్చులన్నీ కలిపి మొత్తం పెట్టుబడి రూ. 40-50 వేల వరకు అవుతుంది. ఎకరా విస్తీర్ణంలో మొక్కల మధ్య 8 అడుగులు, సాళ్ల మధ్య 14 అడుగుల దూరంతో 520 మొక్కలు నాటుకోవాలి.

ఒక్కో మొక్క ధర రూ.35-40 వరకు ఖర్చవుతుంది. అయితే మొక్క ఎదుగుదలలో వేగం కోసం సేంద్రియ ఎరువులు వాడటం ఉత్తమం. ప్రస్తుతం ఎకరా విస్తీర్ణంలో డ్రై, పండ్లతో కలిపి 6-7 టన్నుల దిగుబడి వస్తోంది. కిలో పండ్లకు ధర రూ.100 పలుకుతోంది. డ్రై, పండ్లు కలిపి మొత్తం 4 ఎకరాల్లో రూ.14-16లక్షలు సంపాదిస్తున్నాను. అయితే ఎక్కువ ఉష్ణోగ్రత ఉంటే అధిక దిగుబడి పొందే అవకాశముంటుంది. ఈ పంటకు సీజన్ తో సంబంధం లేదు. మొక్కపై ఎప్పుడూ కాయలు ఉంటాయి. కాబట్టి, రైతు నిరంతరం దిగుబడి పొందవచ్చు. అయితే నవంబర్, డిసెంబర్ నెలల్లో కట్టింగ్ చేస్తే మార్చి నెల వరకు దిగుబడి అధికంగా పొందవచ్చు. కాబట్టి, రైతులు అంజూరా సాగు చేసి అధిక దిగుబడి పొందండి'.


# లెమన్ గ్రాస్ పెంచండి ఆదాయం పెంచుకోండి.!



లెమన్ గ్రాస్ అంటే నిమ్మగడ్డి. లెమన్ గ్రాస్ అనేది నిమ్మ చెట్లకి ఎలాంటి సంబంధం లేదు. అనేక ప్రయోజనాలు ఉన్న ఈ నిమ్మగడ్డి మంచి సువాసన, అందం, ఆరోగ్యాన్ని ఇస్తుంది. ఈ నిమ్మగడ్డి ఎలాంటి వాతావరణంలో అయిన పెరుగుతుంది. ఈ నిమ్మగడ్డి వంటలో కూడా వాడుతారు. ప్రకృతిసిద్ధగా పెరిగే పంటలో లెమన్ గ్రాస్ ఒకటి. నిమ్మగడ్డిని మొదటిలో భూటాన్‌లో పండించే వాళ్ళు, దీనిలో అనేక ఉపయోగాలు చూసి ఇపుడు మన దగ్గర కూడా పండిస్తున్నారు.లెమన్ గ్రాస్ సన్నగా, 3 నుంచి 4 అడుగుల ఎత్తు వరకు పెరుగుతుంది. ఫిబ్రవరి నుంచి జూలై నెలలో లెమన్ గ్రాస్ పంట వేస్తారు. ఈ పంట ఒక సంవత్సరంలో 2 నుంచి 3 కోతలు వరకు పండించుకోవచ్చు. పంట వేసిన నాలుగు నెలల తర్వాత పంట కోస్తారు. పంటకు వచ్చిందని తెలుసుకోనికి దానిని కట్ చేసి వాసన చూడాలి. వాసన మచిగా వస్తే పంట బాగా వస్తుంది. లెమన్ గ్రాస్ రుచి చాలా ఘాటుగా ఉంటుంది.లెమన్ గ్రాస్ పంటతో చాలా లాభాలు ఉంటాయి. ఒక మొక్క ధర రెండు రూపాయలు, ఒక ఎకరంలో 5వేల మొక్కలు నాటవచ్చు. ఒక ఎకరంకి 15 వేల ఖర్చు అవుతుంది. ఒకసారి నాటితే 6 నుంచి 7 సంవత్సరాల వరకు ఉంటాయి. ఒక సంవత్సరం పెట్టుబడి పెడితే మళ్ళి పెట్టుబడి పెట్టె అవసరం ఉండదు. ఒక ఎకరాకు ఏటా రూ.50వేల వరకు ఆదాయం వస్తుంది.లెమన్ గ్రాస్ నుంచి ఆయిల్, కాస్మొటిక్స్, సోప్స్, ఆయిల్స్, మెడిసిన్స్, పర్ఫ్యూమ్స్, రూమ్ ఫ్రెషనర్స్, డియోడరెంట్ తయారు చేస్తారు. లెమన్ గ్రాస్ ఆయిల్‌కు మార్కెట్‌లో చాల డిమాండ్ ఉంది కిలోకు రూ.1500 ఉంటుంది. లెమన్ గ్రాస్ లో సీ, డీ, ఈ విటమిన్లు ఉండటంతో రోగ నిరోధక శక్తి పెరగడంలో సహాయపడుతుంది.లెమన్ గ్రాస్ ఔషధాలు తయారీలో కూడా ఉపయోగిస్తారు. ఈ మొక్క నొప్పి, వాపు నుంచి ఉపశమనం కలిగిస్తుంది. దీనిలో అనేక యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఈ మొక్కలను ఆర్థరైటీస్ వ్యాధికి ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. ఒత్తిడి, ఆందోళనకు గురైనప్పుడు లెమన్ గ్రాస్ టీ తాగితే ఒత్తిడిని తగ్గిస్తుంది. దీని వాసన పీల్చడం వల్ల మనస్సుకు ప్రశాంతత అనిపిస్తుంది. నిమ్మ గడ్డి అజీర్ణం, మలబద్ధకం, జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది.